# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## పదకొండవ శాసనసభ

## (మొదటి సమావేశము : మొదటి రోజు)

---

## గురువారము, నవంబరు 11, 1999

---

*(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.)*

*(గౌ. తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)*

### సభా కార్యక్రమము

**Dr. M.V. Mysoora Reddy (Kamalapuram):-** Sir. I am on a point of order.

**మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :-** ఇంకా ప్రమాణస్వీకారము చేయాలి. సభ్యుల ప్రమాణ స్వీకారము కానివ్వండి.

**డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి :** అధ్యక్షా, ప్రమాణ స్వీకారము మీదనే పాయింట్ ఆఫ్ ఆర్డర్.

**శ్రీ వై. రామకృష్ణుడు :-** అధ్యక్షా, ప్రమాణ స్వీకారము అయిపోయింది. ప్రమాణ స్వీకారము అయిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమి ఉంటుంది ?

**మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :-** నిన్నటి సమావేశానికి హాజరు కాని సభ్యులు ప్రమాణ స్వీకారము మరియు సంతకము చేయవచ్చు.

**Sri D. Nagender (Asifnagar) :-** He is on a point of order. Let him complete. Sir.

**డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :-** సభా సంప్రదాయాల ప్రకారం నేను అడుగుతున్నాను. మనమందరము సభా సాంప్రదాయం పాటిస్తామని ప్రమాణము చేశాము.

మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :- ప్రమాణ స్వీకారము అయిన తరువాత తక్కిన చర్యలు అన్నీ చేయవచ్చు. అసలు అది కానిదే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎందుకు వస్తుంది ?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- ప్రమాణ స్వీకారము చేయకుండా అడుగకూడదు కాబట్టిప్పుడు అడుగుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- రూల్స్ ఏమైనా డీవియేట్ అయి ఉంటే, అది జరగబోయే ముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయవలసి ఉంటుంది. ప్రొసీజరల్ కాని, ప్రెడిషనల్ డీవియేషన్ కాని ఉన్నట్లయితే, ప్రమాణ స్వీకారము జరుగబోయేముందు రేయిజ్ చేయడం సబబు. గౌరవనీయ సభ్యులు చాలా మంది నిన్ననే ప్రమాణ స్వీకారము చేశారు. ఓత్ కార్యక్రమము అయిపోయింది. కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ డి.నాగేందర్ :- ప్రమాణ స్వీకారము ఇంకా పూర్తి కాలేదు.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నాను. మైకు ఇస్తే చెబుతాను. సభా సాంప్రదాయాలకు విరుద్ధముగా జరుగుతుంది కాబట్టి చెబుతాను. ఆర్టికల్ 99 ప్రకారము ఓత్ తీసుకుంటున్నాము. ఎజెండాలో ఫస్టు ప్రమాణ స్వీకారము ఉంది కాబట్టి , నేను మీకు చెబుతున్నాను. రూల్ కోట్ చేశాము. ఆర్టికల్ 99 మరియు రూల్స్ అండ్ ప్రొసిజర్‌లో 5వ రూల్ ప్రకారము ....

మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :- నిన్న ప్రమాణ స్వీకారము చాలామంది సభ్యులవి అయిపోయాయి.

శ్రీ డి. నాగేందర్ :- ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ కానివ్వండి.

డాక్టర్ ఎమ్.వి.మైసూరారెడ్డి :- స్పీకర్, సర్, ఆర్టికల్ 99 మీకు తెలిసినదే. "Every Member of either House of Parliament shall, before taking his seat, make and subscribe before the President or some person appointed in that behalf by him, an oath or affirmation according to the format set out for the

purpose in the Third Schedule". Sir, I will also quote from the Kaul and Shakdher according to which a member is not entitled to make any observation in the House before making and subscribing the oath or affirmation, signing the roll of members and taking his seat in the House.

అధ్యక్షా, సభ్యునిగా ప్రమాణ స్వీకారము అధ్యక్షునికి అభినందనలు తెలియజేసిన తరువాత, సంతకము చేసిన పిదప మరేదైనా ప్రమాణము చేయించవచ్చు కాని, మీరు రెండూ ఒకేసారి చేయించారు. ఆ విధమైన ప్రమాణ స్వీకారము చెల్లుతుందా ?

రూల్ 5 - ఎ క్రింద ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు అయిన నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, సాంప్రదాయాలను గౌరవిస్తానని చేసిన ప్రమాణము చెల్లుతుందా, లేదా? సంతకము చేయకముందు చేయించారు కాబట్టి చెల్లుతుందా, లేదా? మరల నన్ను ప్రమాణము చేయిస్తారా? రాజ్యాంగములోని ఆర్టికల్ 99 ప్రకారము ప్రమాణము చేయించారు. ప్రమాణము అనేది, శాసనసభ ప్రొసీజర్స్ అన్నీ రాజ్యాంగము క్రిందనే వస్తాయి. మరల ప్రమాణము చేయవలసిన అవసరం లేదు. ఇంకొక పాయింట్, షెడ్యూల్ - 3లో ఆర్టికల్ 99 క్రింద ప్రమాణ స్వీకారము విధంగా ఉండాలనే ఫార్మేట్ ఇచ్చారు. "I........ having been elected a member of the Council of States (or House of People) do swear in the name of God / solemnly affirm that I will bear true faith and allegiance to the Constitution of India as by law established, that I will uphold the sovereignty and integrity of India and that I will faithfully discharge the duty upon which I am about to enter." చాలా మంది సభ్యులతో మీరు ప్రమాణము ఫార్మేట్‌లో ఉన్నట్లుగా కాకుండా, తంద్రుల మీద, నియోజక వర్గ ప్రజల మీద, రాజకీయ నాయకుల మీద ప్రమాణము చేయించారు. కాబట్టి ఆ ప్రమాణము చెల్లుతుందా ? మరల వారితో ప్రమాణము చేయిస్తారా? దీనికి ఫైన్ వేస్తారు. కొంతమంది శాసనసభలో మాట్లాడడానికి వీలు లేదు కాబట్టి దీని గురించి రూలింగ్ ఇవ్వమంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా ఈ ఆర్టికల్ 99 లోక్‌సభకు, పార్లమెంటుకు సంబంధించినది. అది ఇక్కడ కోట్ చేశారు. కాని మన అసెంబ్లీకి సంబంధించినంత వరకు ఆర్టికల్ 188. అయితే సబ్‌స్టెన్స్ మాత్రము ఒకటే.

9.10 ఉ. ఇంకో విషయం. మైసూరారెడ్డిగారు గత శాసనసభలో లేరు. ఆర్టికల్ 208 క్రింద మనం అసెంబ్లీ రూల్స్‌ను తయారు చేసుకొంటాం. ఆర్టికల్ 208 అసెంబ్లీని ఎంపవర్ చేసింది. గత 10వ శాసన సభలో ఆర్టికల్ 208 ను ఇన్వోక్ చేసి కొన్ని రూల్స్‌ను తయారు చేసుకొన్నాం. మెంబర్స్‌కు ఎథిక్స్ వుండాలనే ఉద్దేశంతో గతంలో రూల్స్‌ను తయారుచేసుకొన్నాం. ఎథిక్స్ కమిటీ వుండాలి, కోడ్ ఆఫ్ కండక్ట్ వుండాలి, వాటిని అనుసరించాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 208 మనకు ఎంపవర్‌చేసిన ప్రకారం మనం కొన్ని రూల్స్‌ను తయారుచేసుకోవడం జరిగింది. అంతకు ముందు కూడా కొన్ని రూల్స్ తయారుచేసుకొన్నాం, కాని 10వ అసెంబ్లీలో కొన్ని సాంప్రదాయాలను నెలకొల్పడానికి కొన్ని సెట్ ఆఫ్ రూల్స్ తయారుచేసుకొన్నాం. వాటి గురించి కమిటీలో క్షుణ్ణంగా డిస్కస్ చేయడం జరిగింది. అసెంబ్లీలో ఆ రూల్స్‌ను పాస్ చేసాం. 10వ అసెంబ్లీలో రూల్స్‌ను ఫ్రేమ్ చేసి వాటిని ఎగ్జిస్టెన్స్‌లోకి తీసుకువచ్చాం. దాని క్రింద మనం సెకండ్ ఓత్ కూడా తీసుకురావడం జరిగింది. అందువల్ల ఇందులో రాజ్యాంగ వ్యతిరేకంగాని, రూల్స్‌కు వ్యతిరేకంగాని లేదా సాంప్రదాయానికి వ్యతిరేకంగాని లేదని అధ్యక్షులవారి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : అధ్యక్షా, రూల్ చూడండి. "A member is not entitled to make any observation in the House before making and subscribing an oath or affirmation." నేను ప్రమాణ స్వీకారం చేసి రోల్‌లో సంతకం చేసిన తరువాతే ప్రమాణం స్వీకారం కంప్లీట్ అయినట్టు అవుతుంది. కాని అది అబ్జర్వ్ చేయలేదు. మీరు ఎథిక్స్ కమిటీని నియమించి వుండవచ్చు. రూల్స్‌ను చేసి వుండవచ్చు. కాని ఓత్ పూర్తి కావాలి. అలా కాకుండా చేస్తే రాజ్యాంగం సుప్రీం అంటారా లేక అసెంబ్లీ సుప్రీం అంటారా ? దాని గురించి మీరు రూలింగ్ ఇవ్వండి. ఇకపోతే ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులలో కొందరు నియోజకవర్గ ప్రజల మీద, తండ్రుల మీద, రాజకీయ నాయకుల మీద ప్రమాణం చేసారు. అసలు షెడ్యూల్ 3 క్రింద ప్రమాణం చేసినప్పుడు దాని ఫార్మెట్ ఏమిటి? ఆ ప్రకారం ప్రమాణ స్వీకారం లేకుంటే అది చెల్లుతుందా లేదా ? అది చెల్లకపోతే మళ్లీ మీరు వారితో ప్రమాణ స్వీకారం చేయిస్తారా, లేదా ? లేకుంటే వారు ఈ శాసన సభలో సభ్యులు కాకుండా పోతారు. ఇది చాలా ప్రమాదకరమైన విషయం, రాజ్యాంగ విరుద్ధమైన విషయం.

**శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :** అధ్యక్షా, మైసూరారెడ్డిగారు రెండవ పాయింట్ చెప్పారు. రాజ్యాంగం ప్రకారం మనందరం పని చేస్తున్నా అందుకు ప్రిస్క్రయిబ్డ్ ఫారం వుంది. దైవ సాక్షిగానో లేక మనఃసాక్షిగానో ప్రమాణం చేయాలి. అలాకాకుండా వేరే విధంగా చేసిన వారి గురించి వారు పేర్లు ఏవైతే చెప్పారో వాటిగురించి మీరు ఆలోచించండి. ఆలోచించి మళ్ళీ కావాలంటే ఓత్ తీసుకొంటే బాగుంటుందని మా సజెషన్. ఎందుకంటే ఒక పవిత్రతను వుండాలి. ఆ పవిత్రను కాపాడవలసిన అవసరం వుంది. ఆ విధంగా రెండవ సారి ప్రమాణ స్వీకారాం చేయించి జరిగిన దానిని కరెక్ట్ చేస్తే బాగుంటుంది. అది ఆలోచించి మీరు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల):-** అధ్యక్షా, ప్రొటెం స్పీకరుగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 188 ప్రకారం ప్రమాణ స్వీకారం చేసారు. ఇక్కడ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఎథిక్స్ కమిటీ రూల్స్ ప్రకారం రెండవ ప్రతిజ్ఞ కూడా మాతో చేయించారు. అయితే నాకు గుర్తున్నంతవరకు మేము ఇక్కడ చేసిన రెండవ ప్రతిజ్ఞను మీరు గవర్నరు దగ్గర ప్రొటెమ్ స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేసినప్పుడు చేయలేదు. అందువల్ల ఎథిక్స్ కమిటీకి సంబంధించిన ప్రతిజ్ఞను మీరు ఎప్పుడు చేస్తారు ? ఎందుకంటే మా గౌరవంతోపాటు మీ గౌరవం వుండాలి కదా ?

**శ్రీ వై. రామకృష్ణుడు :-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. Protem Speaker is also a member of the House. He is also expected to take the second oath. వారు ప్రొటెం స్పీకర్‌గా వున్నారు కాబట్టి వారు రేపు సభ్యులుగా వచ్చి సెకండ్ ఓత్ తీసుకొనేందుకు ఏ విధమైన అభ్యంతరం ఉండదు.

***మిస్టర స్పీకర్ ప్రొటెమ్ :-*** నిన్న అత్యధిక సంఖ్యలో గౌరవ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు, మనం ఒప్పుకొన్నాం, కాబట్టి తక్కిన సభ్యులు ప్రమాణం స్వీకారం చేయడానికి అవకాశం కల్పించమని సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ పి. అశోక్ గజపతి రాజు :-** అధ్యక్షా , నిన్న కొందరు గౌరవ సభ్యులు కొందరు రాజకీయ నాయకులపైన, ప్రత్యేకంగా స్వర్గీయ రాజకీయ నాయకుపైన, వారి తండ్రులపైన ప్రమాణం చేసారు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే

ఒకే రాజకీయ పార్టీవారు అల్లా ప్రమాణస్వీకారం చేసారు. అయితే ఆ రాజకీయ పార్టీకి నేను విజ్ఞప్తి చేయదలచుకొన్నది ఏమిటంటే వారి సభ్యులకు ఎల్లా ప్రవర్తించాలో నేర్పిస్తే బాగుంటుందని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అన్ని రాజకీయ పార్టీలూ ఉన్నాయి ....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, మాకు మైక్ ఇవ్వండి. ప్రొసీజర్ ఎడాప్ట్ చేయండి. మైక్ ఇవ్వకుంటే ఎల్లా ? మీరు మైక్ ఇస్తే మాట్లాడతాను, లేకుంటే నిలబడే వుంటాను. సభ దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించేందుకు నిలబడే ఉంటాను.

( ఈ సందర్భంలో మైక్ కనక్షన్ ఇవ్వబడింది)

అధ్యక్షా, తమరు దయతో మైక్ కనక్షన్ ఇచ్చినందుకు చాలా సంతోషం. ఇందాక అశోక్ గజపతిరాజు గారు మాట్లాడుతూ కేవలం ఒక పార్టీవారు మాత్రమే ఆ రకమైన ప్రమణాస్వీకారాం చేసారని చెప్పారు. ఇది సభను తప్పుద్రోవ పట్టించే పద్ధతి. గతంలో కూడా వారు ప్రతిమారూ సభను తప్పుద్రోవ పట్టించారు. ఈ మారైనా సుహృద్భావ వాతావరణంలో, మంచి పద్ధతిలో సభ జరుగుతుందని, జరగాలని మేము ఆశిస్తున్నాం. ఆ రకంగా కాకుండా అందుకు భిన్నంగా వారు మాట్లాడడం సరైన పద్ధతి కాదు. వారిని కావాలంటే ప్రొసీడింగ్స్ చూడమనండి. అధికార పార్టీకి చెందిన సభ్యులు నల్లప్పరెడ్డి ప్రసన్నరెడ్డిగారు, అదే విధంగా శ్రీపతి రాజేశ్వరరావుగారు ఏ విధంగా ప్రమాణం చేసారో చూడండి. కేవలం ఒక పార్టీవారు మాత్రమే ఈ విధంగా చేయలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని మాత్రమే మైసూరారెడ్డిగారు చెప్పారు, అలా ప్రమాణ స్వీకారం చేసిన వారితో మళ్ళీ ప్రమాణ స్వీకారం చేయించాలని వారు అన్నారు. దానికి అశోక్ గజపతిరాజుగారు ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు. 10వ శాసనసభలో వారు ఈ రకంగానే మాట్లాడి వాతావరణాన్ని కలుషితం చేసారు. ఇప్పుడు కూడా అదే రకంగా చేయకుండా మంచి వాతావరణంలో సభ నడిచేటట్టు ప్రయత్నం చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

**శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-** అధ్యక్షా, ఇప్పటికి 20 నిమిషాలు అయింది. మిగతావారి / ప్రమాణ స్వీకారం చేయించి సభను హుందాగా నడుపుదాం.

**9.20 ఉ.** ప్రమాణస్వీకారం చేసినప్పుడు చెప్పి వుంటే రికార్డుల్లోకి వెళ్లేది కాదు. తొందరపాటు అయింది. సభ్యులు చేసింది తొందరపాటు అయిందని చెప్పారు. శ్రీ మైసురారెడ్డిగారు హౌసులో వుండి అప్పుడే చెప్పి వుంటే సమయం వృధా అయ్యేది కాదు. రెండవసారి సమయం ఎంతో తీసుకునే పరిస్థితి వచ్చేది కాదు. ఇప్పటికి అయినా మనం క్లోజ్ చేసి సభా కార్యక్రమం చేయడానికి నేను అప్పీలు చేస్తున్నాను. నా ఉద్దేశ్యం ఏమిటి అంటే, ఎవరు చేసినా మీరు అడుగలేదు. ఆ సైడ్ మొదట డీవియేట్ చేశారని చెప్పారు. అయినా ఫుల్ స్టాప్ పెడదాము. రెగ్యులర్ బిజినెస్ కు పోతే మంచిది. ఇంకా కాలయాపన చేయడం మంచిది కాదు .

**డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :-** అధ్యక్షా, శ్రీ అశోకగజపతిరాజు గారు ఏమో ఇది. Whatever, that has happend... అనే పద్ధతి కాకుండా తల్లో, తముడో, లేదా నియోజకవర్గ ప్రజల పేరుతో మా దైవము అయిన ఫలానా నాయకుల పేరుతో ప్రమాణ స్వీకారం చేశారో అది పద్ధతి కాదని శ్రీ ఎం. వి. మైసురారెడ్డి గారు అన్నారు. కేవలం ఒక పార్టీవారు యీ పని చేశారు, ఏ పార్టీ అని గమనించకుండానే కాంగ్రెసు వారు మాత్రం తప్పు చేశారని చెప్పడానికి ప్రయత్నం చేశారు. ఎప్పుడు అయితే మొదలు అయిందో అబ్జర్వేషన్, శ్రీ మైసురారెడ్డిగారు చెప్పలేకుండా వుండడానికి అప్పటికి శ్రీ మైసురారెడ్డి గారు ఓత్ తీసుకోలేదు.

**Sri Mysoora Reddy :-** Could have done it. Whatever it is ...అటువంటి పరిస్థితిలో ఆ విధంగా ప్రొసీజర్ ల్ డివియేషన్ జరిగి వుంటే, కరెక్టు చేయవలసిన బాధ్యత స్పీకరుగారిదే తప్ప - సభ్యులదిగాని, మైసురారెడ్డి గారిది కాని కాదు, తప్పు ఎక్కడ జరిగింది అంటే, స్పీకరుగారు ఛైర్‌లో ఎవరు వున్నాసరే ఫలానా సమయంలో ఫలానా విధంగా, తప్పు జరిగిందని అబ్జర్వు చేయకపోవడం వల్లనే జరిగింది. ఏదో అయిపోయింది. అది రెక్టిఫై చేయండి ? కాని, కేవలం ఒక పార్టీవారు చేశారని చెప్పడానికి శ్రీ అశోక్‌గజపతిరాజుగారు చేసిన ప్రయత్నం తప్పు. ఇది, ఇప్పటికైనా, ఎవరు ఎవరు చేశారో, ఎవరు ఎవరు అయితే పద్ధతి ప్రకారం చేయలేదో కొత్తగా చేయించండి? తప్పు ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :- నిన్న సమావేశానికి హాజరు కానివారు ప్రమాణ స్వీకారం చేసి సంతకం చేయవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి (మలక్‌పేట):- మేము సభ్యులము కూడా అదే అభిప్రాయంతో ఉన్నాము. మీరు రూలింగు ఇచ్చారా ?

మిస్టర్ ప్రోటెం స్పీకర్ : రూలింగు తరువాత వస్తుంది అండి.

## ప్రమాణము లేక ప్రతిజ్ఞ స్వీకారము

| వ.సం. | శాసన సభ్యుని పేరు | నియోజక వర్గము |
|---|---|---|
| 1. | శ్రీ జి.జనార్ధన్ | చెన్నూరు |
| 2. | శ్రీ జి. శ్యామ్ సుందర్ శివాజీ | సోంపేట |
| 3. | శ్రీ జి. శ్రీనివాసరెడ్డి | ఒంగోలు |

## సభాపతి ఎన్నిక

మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ :- ఆంధ్రప్రదేశ శాసనసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి సక్రమంగా నామ నిర్దేశము చేయబడిన సభ్యుల పేర్లను, ప్రతిపాదకుల పేర్లను సభకు నేను తెలియపరుస్తున్నాను.

| క్రమ సంఖ్య | అభ్యర్థి | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1. | శ్రీ మతి కె. ప్రతిభా భారతి | శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు |
| 2. | శ్రీమతి కె. ప్రతిభా భారతి | శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి |
| 3. | శ్రీమతి కె. ప్రతిభా భారతి | శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి |
| 4. | శ్రీమతి కె. ప్రతిభా భారతి | శ్రీ అసదుద్దీన్ ఓవైసీ |

సక్రమంగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి శ్రీమతి కె. ప్రతిభా భారతి గారు ఒక్కరే అయినందున, సభాపతి పదవికి శ్రీమతి కె. ప్రతిభా భారతి గారు సక్రమంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను. శ్రీమతి కె. ప్రతిభా భారతి గారికి నా హృదయ పూర్వక అభినందనలను అందజేయుచూ సభాపతి స్థానమును అలంకరించవలసిందిగా వారిని కోరుతున్నాను. శ్రీమతి కె. ప్రతిభా భారతి గారిని సభాపతి స్థానమునకు తీసుకురావలసిందిగా సభానాయకుని మరియు ఇతర పార్టీల నాయకులను కోరుతున్నాను.

(సభాపతిగా ఎన్నికైన శ్రీమతి కె. ప్రతిభా భారతి గారిని కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు మరియు యితర పార్టీల నాయకులు సగౌరవముగా తోడ్కొని వెళ్ళి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు).

9.30 ఉ. శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా శాసన సభకు ఒక మహిళ స్పీకర్‌గా కావడం అనేది ఇదే మొదటిసారి. ఇది హవుస్‌లో ఉండే మాకందరికి గర్వకారణం. అంతే కాకుండా ఈ రాష్ట్రంలో ఉండే మహిళలకు ఒక ఆదర్శం అని తెలియచేస్తున్నాను. ఆ విధంగా ఈ రోజు మహిళలు కూడా అన్ని రంగాలలో మగవారితో సమానంగా ముందుకు రావాలి. ఈ రోజు జనాభాలో 50 శాతంగా మహిళలు ఉన్నారు. 50 శాతంగా ఉండే మహిళలు అభివృద్ధి కార్యక్రమాలలో కానీ, వివిధ రంగాలలో కానీ, రాజకీయాలలో కానీ, సామాజిక కార్యక్రమాలలో కానీ ముందుకు రాకపోతే ఈ దేశం ప్రగతిపథం వైపుగా ముందుకు పోలేదని తెలియచేస్తున్నాను. 50 శాతం ఉండే మహిళలు యొక్క శక్తిని వినియోగించు కోకుండా, మిగతావారు ఎంత కష్టపడినా, మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. మనం ఆ విధంగా ఆలోచిస్తే అభివృద్ధి చెందిన అన్ని దేశాలలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు. ఆ రకంగా ఆ దేశాలు అనుకున్న విధంగా ప్రగతిని సాధిస్తున్నాయి. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం, ఇప్పుడే కాదు, మొదటి నుంచి కూడా మహిళలు అన్ని రంగాలలోను ముందుకు రావాలి అనేది ఉంది. మహిళలు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెంచాలని ఆలోచిస్తున్నాము. ఆ విధంగా ఆ రోజున మీ పేరును తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిందని, అందరూ కూడా యునానిమస్‌గా అంగీకరించారని, ఇది చాలా మంచి పరిణామమని, అందరం సంతోషించే విషయం అని తెలియచేస్తున్నాను, మొట్టమొదటి సారిగా ఈ దిశలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థలలో

రిజర్వేషన్ విధానం మహిళలకు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియచేస్తున్నాను. మన నాయకుడు ఎన్.టి. రామారావుగారు ఉండగా మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు ఆ విధంగా రిజర్వేషన్ తీసుకువచ్చారని కూడా నేను తెలియచేస్తున్నాను. అదే విధంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెప్పింది. మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగానే 33 మంది మహిళలను శాసన సభ్యులుగా నిలబడేందుకు ఎంపిక చేశాము. అందులో 21 మంది గెలిచారు. మనం ఇది కూడా ఆలోచిస్తే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అసెంబ్లీలో ఇంత పెద్దమెత్తం, ఇంత పెద్ద సంఖ్యలో మహిళా శాసన సభ్యులు రావడం ఇదే ప్రథమం. మహిళల నుండి అయిదుగురిని మంత్రులుగా ఎంపిక చేశాము. ఆ విధంగా మొదటిసారిగా అసెంబ్లీలో అయిదుగురు మహిళలు మంత్రులుగా ఉన్నారు. క్యాబినెట్ మంత్రులుగాను, ప్రముఖ పోర్ట్ ఫోలియోలతోను ఉన్నారు. నా ఉద్దేశం ప్రకారం, ఇది ఈ రోజున దేశానికే ఆదర్శం అవుతుందని తెలియచేస్తున్నాను. మీరు ఛైర్‌లో కూర్చుని ప్రతి రోజు కనిపిస్తుంటే, మన రాష్ట్రంలోని మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరిగే విధంగా ఉంటుంది. రాబోయే రోజులలో దీనిని ఆదర్శంగా తీసుకుని అన్ని రాష్ట్రాల శాసన సభలలోను మహిళలనే స్పీకర్‌గా ఎన్నుకునే అవకాశం వస్తుంది. దానికి ఇదే నాంది అవుతుందని తెలియచేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలు చాలా సార్లు చర్చించడం జరిగింది. కొన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించే పరిస్థితికి వచ్చాయి. నిన్ననే కేంద్రంలో క్యాబినెట్‌లో ఫైనలైజ్ చేశారు. రాబోయే సెషన్‌లో బిల్లు పెడతామని అన్నారు. ఇది మనకు సంతోషం కలిగించే విషయం. అక్కడ ఈ సెషన్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చి, రాబోయే కాలంలో ఇదే అసెంబ్లీలో 1/3 వ భాగం, అంటే వంద మంది, మహిళలు ఉంటారనే ఆశ నాకు ఉందని తెలియచేస్తున్నాను. తప్పకుండా ఇది జరుగుతుందనే ఆశాభావంతో నేను ఉన్నానని తెలియచేస్తున్నాను. మీరు వ్యక్తిగా ఒకసారి ఆలోచిస్తే, స్పీకర్‌గా ఆలోచిస్తే, మీకు ఎంతో అనుభవం ఉంది. మీరు ఎంతో చాకచక్యంతో, చక్కని పరిజ్ఞానం కానీ వాగ్ధాటి కానీ కలవారు. మంచి సాంప్రదాయంతో వచ్చిన వ్యక్తి. ఎం.కాం. చదువుకున్నారు. 1983 వ సంవత్సరంలో మీరు ఎం. ఎల్. ఏగా అయిన తరువాత నుండి కంటిన్యుయెస్‌గా ఇప్పటి వరకు ఎం. ఎల్. ఎ గానే ఉన్నారు. అధికార పక్షంలో ఉన్నారు, ప్రతిపక్షంలో ఉన్నారు. అధికార పక్షం సమస్యలు, ప్రతిపక్షం సమస్యలు, ఏ విధంగా సమస్యలు ఉంటాయి అనే అవగాహన కలిగిన వ్యక్తి మీరు. అదే విధంగాక ఒక మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చారు. సాంప్రదాయక కుటుంబం నుంచి వచ్చారు. మీ తండ్రి జస్టిస్

కె. పున్నయ్య గారు న్యాయమూర్తిగా ఉన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రగతికి కృషి చేసి, మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ విధంగా వారు పేద ప్రజలకు తమ విలువయిన సేవలను అందించారు. అదే విధంగా తల్లి లీలావతిగారు మంచి ఆదర్శం గల వ్యక్తి. ఆ దంపతుల మంచి గుణాలను, ఆదర్శాలను పుణికిపుచ్చుకున్నారు. అదే విధంగా మంచి గుణాలు కల మీరు ఈ రోజున స్పీకర్ కావడం మాకందరికి ఆదర్శం. మీకు అపారమైన అనుభవం ఉంది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. టూరిజం, హౌసింగ్, ఉన్నత విద్యా శాఖ, ఎస్.సి. బి.సి., హ్యాండిక్రాఫ్ట్ వంటి చాలా పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు. అపోజిషన్‌లో ఉండగా బి.సి. లెజిస్లేచర్ కమిటీలో, ఎస్యూరెన్సెస్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీలలో పని చేశారు. అపోజిషన్‌లో ఉండగా కూడా ఎంతో అనుభవం సంపాదించారు. అసెంబ్లీలో పేనల్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ రకంగా ఎన్నో పదవులను నిర్వహించి, అపారమైన అనుభవాన్ని సంపాదించారు. అసెంబ్లీలో ఏ విధంగా ఉండాలో మనం నోట్ తీసుకున్నాము. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నో విలువయిన మంచి సాంప్రదాయాలతో, హుందాగా నడవడానికి మేమందరం మీకు సహకరిస్తాము. అదే విధంగా భారతదేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఒక ఆదర్శమైన అసెంబ్లీగా నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, భగవంతుడు అన్ని విధాలుగా అండగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మీరు ఛైర్‌లో కూర్చున్నప్పుడు రాష్ట్రంలోని ప్రతి మహిళ కూడా ఆలోచించాలని, మీరు ఎంత సమర్థవంతంగా అసెంబ్లీని నడిపారు అనేది చూసి, అన్ని రంగాలలోను మహిళలు ముందుకు రావాలని మరొకసారి తెలియచేస్తున్నాను. ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో మహిళలు ముందుకు రావాలి, అటువంటి కార్యక్రమానికి మీరు ఆదర్శం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ, ఆ విధంగా మీరు ఒక స్ఫూర్తి కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

9.40 ఉ. డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మీరు ఆంధ్రప్రదేశ 11 వ శాసన సభకు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంలో మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నిజంగా ఈ 11 వ శాసన సభలో మేము అందరమూ సభ్యులు కావడం, ఈ సభకు అధ్యక్షురాలుగా ఒక మహిళ కావడం ఎంతయినా మేమందరమూ కూడ అదృష్టవంతులం అనుకుంటున్నాను.

అధ్యక్షా, నిజంగా మహిళలను రాజకీయాలలోకి తీసుకురావాలి. మహిళలు జాతీయ జీవన స్రవంతిలో పూర్తి గా సమైక్యం అయ్యే విధంగా ఆలోచన జరగాలి.

ఆ విధంగా మహిళా సభ్యులు అన్ని విధాలుగా ముందుకు వచ్చినప్పుడే దేశం అన్ని విధాలుగా ముందుకు పోతుందని సంపూర్ణంగా విశ్వాసం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. అందుకే ఈ దేశానికి మొట్టమొదటగా మహిళా ప్రధానిని ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీ అని మనవి చేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధీ మొట్టమొదటి మహిళా ప్రధాని. మహిళా లోకం గర్వించేట్లుగా కాదు, మొత్తం జాతి గర్వించేట్లుగానే కాదు, మొత్తం ప్రపంచం గర్వించే విధంగా ఆవిడ పాలనా వ్యవహార సరళి జరిగిపోయింది. అంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. అంతే కాదు ఈ దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఉత్తరప్రదేశ్‌కు మొట్టమొదటగా మహిళా ముఖ్యమంత్రిని ప్రసాదించింది సుచేత కృపలాని రూపంలో మా కాంగ్రెస్ పార్టీ. దీనికి ఒక దశాబ్దం క్రిందట నాగరత్నమ్మ గారిని కర్నాటకలో స్పీకర్‌గా ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీ. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కూడ మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలని రాజకీయాలలోకి వారు రావాలని సంపూర్ణ విశ్వాసం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈ దేశంలోనే స్థానిక సంస్థలలో తగు విధమైన మార్పులు తీసుకు వచ్చి రాజ్యాంగ సవరణలు ఏర్పాటు చేసి ప్రోది కల్పించి రాజీవ్‌గాంధీ గారు 33 శాతం రిజర్వేషన్ మహిళలకు ఏర్పాటు చేసారు. రాజీవ్ గాంధీ గారి నాయకత్వంలో నాంది పలికింది కాంగ్రెస్ పార్టీ, అని మనవి చేస్తున్నాను. పోయిన ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ 28 మందికి సీట్లు ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం వారు 31 మందికి సీట్లు ఇవ్వడం జరిగింది. మొత్తం మీద ఎక్కువ సీట్లు టి.డి.పి. గెలిచింది కాబట్టి ఎక్కువ మంది మహిళా సభ్యులు టిడిపి తరపున గెలిచారు. మా పార్టీ తరపున కూడ తక్కువ లేకుండా 5 మంది శాసన సభ్యులు ఉన్నారు. తక్కువ ఉన్నా కూడ అయిదు మందిని గెలిపించుకునే పరిస్థితి వచ్చింది. దీనికి కూడ మా నాయకురాలు సోనియా గాంధీ పూర్తి కారణం అని తెలియజేస్తున్నాను. ఇవ్వాళ సోనియా గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో మహిళా రిజర్వేషన్ల కోసం పోరాడుతుంది. పూర్తి సహకారం ఇస్తున్నారు. పోయిన సంవత్సరం కూడ నేను అక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎం.పి.గా ఉన్నప్పుడు కూడ మేము మా సంపూర్ణ సహకారం ఇచ్చాము. 33 శాతం రిజర్వేషన్ చట్టసభలలో, లోక్‌సభ, రాజ్యసభలో అన్ని అసెంబ్లీ, కౌన్సిల్ లో కూడ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. ఇందులో ఏ మాత్రం వెనుకాడదు అని సంపూర్ణమైన సహకారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా అక్కడ అధికారంలో ఉన్న బి.జె.పి. మేమిచ్చిన సహకారాన్ని పూర్తిగా సొమ్ము చేసుకోలేక ఆ చట్టాన్ని తీసుకురాలేకపోయింది. మా వరకు మా వంతు కృషి చేశామని, మేము ఎప్పుడు కృషి

చేస్తామని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇప్పుడు కూడ ఇక్కడి విషయానికి వస్తే నాకు తెలిసినంతవరకు తమరు అయిదు సార్లు శాసన సభ్యురాలిగా ఎన్నిక అయ్యారు. మంత్రిగా, ప్యానల్ స్పీకర్‌గా, చాలా అసెంబ్లీ కమిటీలలో పని చేశారు. 1983 నుంచి రాజకీయాలలో ఉన్నారు. గడచిన మీ రాజకీయ జీవితంలో ఒక్క చోట కూడ ఫలానా తప్పు చేసింది ప్రతిభా భారతి అని అనిపించుకోక్షుండా పని చేయగలిగారు. ఆ విధమైన రాజకీయ జీవితం మీరు గడుపుతూ వచ్చినందుకు ప్రత్యేకంగా మిమ్ములను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, కొన్ని ముఖ్యమైన సూచనలు మీ దృష్టికి తీసుకు రావలనుకుంటున్నాను. స్పీకర్ అంటే అన్ని విధాలుగా హౌస్‌ని చక్కగా నడిపించడంలో సభ్యులకు ఎంత బాధ్యత ఉంటుందో, మా అందరికి ఉన్నంత బాధ్యత కలసి కేవలం మీ ఒక్కరి చేతులలో అంత బాధ్యతా ఉంటుంది. మీరు ఎంత నిష్పక్షపాతంగా ఉంటే సభ అంత చక్కగా నడవడానికి అవకాశం ఉంటుంది. సభలో సభాపతి ఎవరున్నప్పటికీ కూడ మీ చూపు ఎక్కువగా మాపైనే ఉండాలి. తప్పదు. కారణం ఏమంటే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా సభ్యుల సంఖ్య మా కంటే ఎక్కువ ఉన్నప్పటికీ ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అంతే కాకుండా డెమాక్రసీలో ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను ఎత్తి చూపించే బాధ్యత ప్రధాన ప్రతిపక్షం పైన ఉంటుంది. మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి గ్రూపులతో సహకరించాలి. కారణం ఏమంటే వారి సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికి కూడా వారు ప్రభుత్వంలో జరిగే లొసుగులను కాని మరొకటి కాని ఎక్కువగా చెప్పడానికి అవకాశం ఉండదు. కారణం వారి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టీ, అది సహజం. మేము అటు ప్రక్కన ఉన్నప్పుడు కూడ అదే పరిస్థితి ఉండేది. మా పార్టీకి సంబంధించి స్పీకర్ చైర్‌లో ఉన్నప్పుడు ప్రతిపక్షపార్టీల వైపు ఎక్కువ చూస్తున్నారని మా అధికార పక్షానికి సంబంధించిన సభ్యులు చాలా మంది అనడం సభలో రివాజు. ఇది ఏ మాత్రం తప్పు కాదు. అదే విధమైన పద్ధతిలో మీరు కూడ తప్పనిసరిగా వ్యవహరించాలని కోరుతున్నాను.

ఈ సందర్భంలో మొట్టమొదట లోక్‌సభ స్పీకర్ మౌలంకర్ గారు చెప్పిన చిన్న విషయాన్ని మాటలు ఇక్కడ ఉదహరిస్తున్నాను.

" The essence of the matter is that a Speaker has to place himself in the position of a Judge. He has not to become a partisan so as to avoid

unconscious bias for or agaisnt a particular view and thus inspire confidence in all sections of the House about integrity and impartiality." మీ ఇంట్రిగ్రిటీ గురించి, ఇంపార్షియాలిటీ గురించి మాకు ఏ మాత్రం అనుమానం లేదు. కాని కనీస పద్ధతులు పాటించవలసిన అవసరం ఉంటుంది. నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు. స్పీకర్‌గా మీరు ఎన్నికైన మరుక్షణమే మీరు ఒక పార్టీకి సంబంధించిన వారు కాకుండా పోయారు. మీరు త్వరలోనే, వీలుంటే చైర్‌పై నుంచి కూడ ఇవ్వాళే, ఇక్కడే మీరు తెలుగు దేశం పార్టీ నుంచి రాజీనామా చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. అని సవినయంగా మనవి చేస్తున్నాను. ఒక సత్ సంప్రదాయాన్ని ఎస్టాబ్లిష్ చేయడం కోసం. అది చాలా మంచి సంప్రదాయం. అధ్యక్షా, మీరు స్పీకర్‌గా ఉన్నంత కాలం తెలుగు దేశం పార్టీకి రాజీనామా చేయండి. ఆ తరువాత స్పీకర్‌గా దిగిపోయిన తరువాత తప్పకుండా మీరు తెలుగుదేశం పార్టీలో చేరవచ్చు. దానిలో ఏమాత్రం సందేహం లేదు.

- -

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-** ప్రతిపక్ష నాయకునికి ఒక నా సలహా. హౌస్ లో అంతా ఉన్నారు. సంప్రదాయాలను గౌరవించవలసిన అవసరం ఉంది. ఇక్కడ అసెంబ్లీలో ఉందే మనం అందరమూ కూడ ఆల్ పొలిటికల్ పార్టీస్ ఈ రోజే నిర్ణయం తీసుకుని, రేపు రాబోయే ఎన్నికలలో మేము ఎవ్వరము కూడ మీకు పోటీ పెట్టము అని మీరు కనుక నిర్ణయము తీసుకుంటే ఇక్కడ మీరు న్యూట్రల్‌గా ఉంటే చాలా బాగుంటుంది. ఆ తరువాత మీరు కావాలనుకుంటే మీరు ఎం. ఎల్. ఏ. అయిన తరువాత మీరు ఏమి చేయాలనుకున్నా మీరు చేసుకోవచ్చు. ఆ విధంగా అన్ని పొలిటికల్ పార్టీలు ముందుకురండి మనస్ఫూర్తిగా ఈ సూచనకు ఆహ్వానిస్తున్నాను. ఆ విధంగా చేయవలసిందిగా కూడ నేను మిమ్ములను కోరుతున్నాను.

**డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :-** ముఖ్యమంత్రి గారు చాలా చక్కటి సూచన ఇచ్చారు. I whole-heartedly welcome it. On behalf of Congress Party, I assure that we will not field a candidate against you in the next general elections. if by that time you are the Speaker of the House. ఆ రోజు వరకు మీరు స్పీకర్‌గా ఆ చైర్‌లో ఉంటే తప్పనిసరిగా మీ పైన క్యాండిడేట్‌ని పెట్టకుండా ఉంటామని చెప్పి ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. ఎస్. మీకు ఇంకా ఏమైనా అనుమానం ఉందా ?

I want other parties also to react on that.'అంతే కాకుండా మాకు మీరన్నా, మీ కుటుంబం అన్నా ప్రత్యేకమైన అభిమానం ఉంది. మీ తండ్రి పున్నయ్య గారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి శాసన సభ్యులుగా ఉన్నారు. ఆయనను గూర్చి మా కాంగ్రెస్ పార్టీ పెద్దలు చాలా మంది చాలా గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. ఆయన దళిత జాతికి సంబంధించిన వ్యక్తి అయినా చాలా గొప్ప ప్రమాణాలతో బ్రతికిన వ్యక్తి అని పలు విధాలుగా పదిమందికి మార్గదర్శకుడు అని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీకి మకుటంగా నిలిచారని మా పెద్దలు ఎప్పుడూ కూడ చెబుతుంటే నేను చాలా సార్లు వినడం జరిగింది. నాకు

9.50 ఉ. ప్రత్యక్షంగా నేరుగా ఆయనతో పరిచయం లేకున్నా అన్ని విధాలుగా అందరికీ చాలా కావలసిన వారు. అందుకే ప్రధానంగా తమరిని అభినందిస్తున్నాను. నేను తమకు ఇచ్చిన ఎస్స్యూరెన్స్‌లో ఏమయినా యాంబిగ్యుయిటీ వుంటే అడగండి. 11వ శాసన సభ చివరి రోజు వరకు కూడా ఆమె పొజిషన్‌ను డీస్టెబిలైజ్ చేయడానికి మేము ఏ విధంగాను ప్రయత్నం చేయము. నూటికి నూరుపాళ్లు ఆమెను స్పీకర్‌గా కంటిన్యూ చేసే ఏర్పాటు చేస్తాము. అందులో ఎలాంటి తేడా లేదు.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-** ప్రతిపక్షనాయకుడికి సంతోషం ఏమిటంటే, వారు చెప్పిన దానిని మేము ఒప్పుకున్నాము. డీస్టెబిలైజేషన్ అనేది జరగదు. ఎందుకంటే క్లియర్‌కట్‌గా మెజారిటీ వున్నది కాబట్టి అందులో అనుమానమే లేదు. వారు అయిదు సంవత్సరాలు అసెంబ్లీ స్పీకర్‌గా వుంటున్నారు. దానిలో ఏ మాత్రం అనుమానం లేదు. రాబోయే ఎన్నికలలో వారికి పోటీ పెట్టము అని ఈ హౌస్‌లో వుండే అన్ని రాజకీయ పార్టీలు యునానిమస్‌గా తీర్మానాన్ని పాస్ చేయగలిగితే మనం ఆ రకంగా చేసుకోవచ్చు. అందుచేత వారు ఏ నిర్ణయం తీసుకుంటారో వారికే వదలివేద్దాము. వారు తప్పకుండా నిర్ణయం తీసుకుంటారు. ఇదే గాకుండా ప్రతిభా భారతిగారికే గాకుండా రాబోయే రోజులలో స్పీకర్‌గా ఎవరు ఎన్నిక అయినా వారికి ఎప్పుడు కూడా ఈ ఫెసిలిటీ వుండేటట్లుగా, ఎవరూ క్యాండిడేట్‌ను పెట్టకుండా యునిమస్‌గా ఎన్నుకునేటట్లు వుంటే చాలా నిర్మొహమాటంగా, చాలా హుందాగా వ్యవహరించే అవకాశం వస్తుంది. అది చేయగలిగితే ఇది మంచి నిర్ణయమే. ఇది భారతదేశానికి ఆదర్శంగా వుంటుంది కాబట్టి మనం అందరం చేయగలిగితే చాలా బాగుంటుంది. అన్ని పార్టీలు రియాక్ట్ అయి తీర్మానం పాస్ చేయాలని కోరుకుంటున్నాను.

**డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :-** అధ్యక్షా, కౌల్ అండ్ షక్దర్‌ను కోట్ చేస్తున్నాను. పేజ్ 76 లో. "The Conference of Presiding Officers held at Gwalior

in 1953, adopted a resolution to the effect that a convention should be established that the seat from which the Speaker stands for re-election should not be contested in the elections, and steps for making a beginning in that direction may be pressed upon the Government by the Chairman of the Conference. In pursurance of the said resolution, Chairman of the Conference (Sri G.V. Mavalankar) took up the matter with the then Congress President (Sri Jawaharlal Nehru). The Working Committee of the Congress considered the matter and sent a communication to Sri Mavalankar which was disclosed by him at the Conference of Presiding Officers held at Srinagar in 1954 in the following works :-

Obviously they the Congress Working Committee) accept the desirability of laying the wider convention that the Speaker's seat should not be contested but that will require the concurrence of other political parties which they felt was not possible to obtain. But the important point is that they have accepted that it is a right convention and further they have also accepted the position as setout in my letter that so far as possible they should not set aside a Speker while considering his nomination for genral election and then his election to the Speakership. So far as possible the practice should be to give him the party ticket so that his future candidature at the general election is assured. I think, so far as it goes, the decision is a good advance in the desired direction. All conventions grow bit by bit and have to be builtup step by step. In my view, we have laid the first brick very firmly and we have now to strive further." ఆ రోజు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ దీనికి ఒప్పుకున్నా, ఆ రోజు అన్ని ప్రతిపక్ష పార్టీలు ముందుకు రాకపోతే ఈ కార్యక్రమం జరగలేదు. ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మేము సిద్ధం అంటున్నాము. Let us establish this convention. దయచేసి తమరు రాజీనామా చేయండి. తమరు టోటల్‌గా ఇంపార్షియల్‌గా వ్యవహరించండి. You be a Judge.

తమరు ఎటువైపు నుంచి వచ్చిన ప్రెజర్స్ కానీ, మరొక దానికి కానీ తలొగ్గ వలసిన పని లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పిన కన్వెన్షన్స్, ఆఫర్స్‌ను పూర్తిగా మేము అంగీకరిస్తున్నాము. వాటిలో ఎలాంటి యాంబిగ్యుయిటీస్ లేకుండా కన్ఫర్మేషన్స్ యివ్వడానికి మా పార్టీ తరఫున సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. తప్పనిసరిగా ఇలాంటి కన్వెన్షన్స్‌ను ఎస్టాబ్లిష్ చేయమని కోరుతున్నాను. ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన మహిళ ఎన్నిక కావడం చాలా ముదావహమని చెబుతూ భారత దేశం నుంచి యు.ఎన్. ఓ. ఛైర్మన్ అయిన మొదటి మహిళ విజయలక్ష్మి పండిట్ అని ఈ సందర్భంగా పేర్కొంటున్నాను. మాకు ఇది ఏ మాత్రం క్రొత్త కాదు. మహిళలను బాగా ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వున్నాము. 33 శాతం రిజర్వేషన్ చట్ట సభల్లో తీసుకువచ్చే విషయంలో కూడా ప్రత్యేకంగా కృషి చేస్తాము. తమరు రాగద్వేషాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కూడా సమానంగా చూస్తామనే భావంతో ముందుకు వెళ్లండి. మా సంపూర్ణ సహకారాలు తమరికి వుంటాయి. మేము ఎప్పుడు కూడా తమతోపాటు ముందుకు రావడానికి సిద్ధంగా వుంటాము. తమరికే కాదు ప్రభుత్వానికి కూడా పూర్తిగా సహకరిస్తాము. ఒక మంచి ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నెలకొల్పే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా ముందుగా వుంటుందని మరొకసారి సవినయంగా మనవిచేస్తూ తమరు స్పీకర్‌గా ఎన్నిక అయినందులకు మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడు సజెస్ట్ చేసిన దానిని మేము మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. దీనికి లీగల్ శాంక్టిటీ వుంటే బాగుంటుందని నా అభిప్రాయము. అందుకని కాన్‌స్టిట్యూషన్‌ను పీపుల్ రిప్రజెంటేటివ్ యాక్ట్‌ను అమెండ్ చేస్తూ పార్లమెంటు నిర్ణయం తీసుకోవలసిందిగా ఈ హౌస్ ఒక తీర్మానం పాస్ చేస్తే, దాని వలన ఏమి అవుతుందంటే ప్రతిపక్ష నాయకుడు చెప్పినది భారత దేశానికి ఆదర్శం అవుతుంది. మనలను చూసి వేరే రాష్ట్రాలు కూడా ఫాలో అయ్యే పరిస్థితి వస్తుంది. ఆ సజెషన్‌ను ఆహ్వానిస్తూ ఈ తీర్మానాన్ని వారు ప్రతిపాదించినా సరే, లేకపోతే నేను ప్రతిపాదిస్తే సపోర్టు చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- మేడం స్పీకర్, 11వ అసెంబ్లీకి నూతనంగా స్పీకర్‌గా ఎన్నిక కాబడిన తమకు నా ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తున్నాను. ఒక దళిత మహిళగా మొట్టమొదటిగా స్పీకర్ స్థానానికి ఎన్నిక కావడం అనేది మన రాష్ట్రంలోనే

గాకుండా, మన తెలుగునాట గాకుండా [illegible] కూడా ఆ స్థాయి వరకు చారిత్రాత్మకమైన సంఘటనగా ఇటువంటి నాకు తెలిసినంతవరకు జరుగలేదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దాదాపు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా బలహీన వర్గాలను అనుకున్నంత మేరకు రాజకీయపరంగా సరైన స్థానం లేదనే దానికి స్వస్తి చెప్పాలనే ఆలోచన తోటి ఈనాడు దళితులకు సంబంధించిన మహిళ ఈ స్థానంలో వున్నట్లయితే బాగుంటుందనే ఆలోచన, ఆశయం తోటి తెలుగుదేశం ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన నిర్ణయం తీసుకున్నది. తమరికి ఆ స్థానాన్ని కల్పించడానికి ఈనాడు శాసన

10.00 ఉ. సభ అంతా ఏక గ్రీవంగా ఆమోదించడం చాలా సంతోషకరమైన విషయం. అధ్యక్షా, తమకు ఎంతో ఎక్స్‌పీరియెన్స్ వుంది. శాసనసభ్యురాలిగా తమరు దాదాపు 1983 నుండి వుండడమే కాకుండా మంత్రివర్యులుగా కూడా పనిచేశారు. అంతే కాకుండా అనేక కమిటీలలో అనేక విధాలుగా మీకు ఎక్స్‌పీరియెన్స్ వున్నందున ఆ ఎక్స్‌పీరియన్స్ కూడా మీరు ఈ స్థానాన్ని మరింత మెరుగుపర్చడానికి, పదకొండవ శాసనసభను చక్కగా నడపడానికి ఉపయోగపడుతుందని మేమంతా ఆశిస్తున్నాము. అధ్యక్షా, అంతేకాకుండా ఈ యొక్క అధ్యక్ష స్థానం చాలా ప్రత్యేకత కలది. చాలా ప్రధానమైన స్థానం. మేమంతా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినప్పటికీ తమ స్థానానికి ఒక ప్రత్యేకత వుంది. తమరు సభ్యుల యొక్క ప్రివిలేజెస్ కానివ్వండి, సభ్యులయొక్క సమస్యలను కానివ్వండి, ప్రజా సమస్యలను కానివ్వండి, రాష్ట్రం యొక్క సమస్యలను కానివ్వండి దృష్టిలో పెట్టుకొని శాసనసభా వ్యవహారాలను నడపవలసిన అవసరం వుందనేది తమకు తెలిసిన విషయమే. అందుచేత రాబోయే పదకొండవ శాసనసభ సమావేశాలను సమర్థవంతంగా నడపగలరని మేమంతా ఆశిస్తున్నాము. అంతే కాకుండా, ఈనాడు మనం చూసినట్లయితే స్పీకర్ అంటే ఏ ఒక్క పార్టీకో, ఏ ఒక్క వర్గానికో చెందినవారు కాదు. తాను ఎన్నిక కాబడిన పార్టీకి రాజీనామా చేసినప్పటికీ, చేయనప్పటికీ అధ్యక్షుడు అంటే శాసనసభ అంతటికీ సంబంధించిన వాడు. అంతే కాదు, అధ్యక్షుడు అంటే యిముమించు ఈ రాష్ట్రమంతటినీ రిప్రజెంట్ చేస్తున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇక్కడ వివిధ రకాల రాజకీయ పార్టీలు వుండవచ్చు. వివిధ రకాల వ్యక్తులు వుండవచ్చు. ఎవరి యింటరెస్టు వారు చూసుకోవచ్చు. కానీ స్పీకర్‌గా మీ యొక్క ధర్మం, మీయొక్క న్యాయం రాష్ట్రప్రజలకు వర్తించే విధంగా, రాష్ట్రానికి న్యాయం చేకూరే విధంగా, ఈ శాసనసభ సరియైన రీతిలో నడిచే విధంగా వుండాలి. శాసనసభ సరియైన

రీతిలో నడుస్తుందా లేదా, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడుతుందా లేదా అనేది ప్రధానంగా చూడవలసిన బాధ్యత తమపై వుంది. Now you are the Representative of the whole State. You are representing all the people of Andhra Pradesh. అందువల్ల ఆ విధంగా చేస్తేనే శాసనసభ వుద్దేశం నెరవేరుతుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. మన పదకొండవ శాసనసభ మిగతా శాసనసభలకు, చట్టసభలకు ఆదర్శవంతంగా వుండేవిధంగా తమ అధీనంలో నడవాలని మనస్ఫూర్తిగా నేను కోరుతున్నాను.

కొన్ని రిఫార్మ్స్ తీసుకురావడం జరిగింది. ఆ రిఫార్మ్స్‌ను పటిష్టంగా అమలు జరపడమే కాకుండా, తమ అధ్వర్యంలో యింకా చక్కటి రిఫార్మ్స్ తెచ్చి ఆంధ్రప్రదేశ్ శాసనసభ యొక్క ప్రత్యేకతను చాటిచెప్పవలసిన బాధ్యత మా అందరి పైన వున్నప్పటికీ, తమ అధ్యక్షతన ఈ శాసనసభకు ప్రత్యేకత రావాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ 'తమ చల్లని చూపు అందరి మీద వుండాలి' అని అన్నారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. తమ యొక్క చల్లని చూపు అందరి మీద వుండాలి. మీ వేడి చూపు ఎవరయితే గొడవ చేస్తారో, ఎవరయితే సమయాన్ని వృధా చేస్తారో వారిపైన వుండవలసిన అవసరం వుంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

అలా కానట్లయితే శాసనసభా సమావేశాలు సక్రమంగా జరగడానికి తావుండదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రిజర్వేషన్ సమస్య వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక విషయం చెప్పారు. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ '1950లో స్పీకర్ కాన్ఫరెన్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు ఒక రిజొల్యూషన్ పాస్ చేశారు.' అని చెప్పారు. ఆ రిజొల్యూషన్‌ను ఒప్పుకోవడం జరిగినట్లుగా కూడా వారు చెప్పారు.

(సభలో సెల్ ఫోన్ శబ్దం వినబడింది).

**మేడం స్పీకర్ :-** వన్ మినిట్. గౌరవసభ్యులను సెల్ ఫోన్స్‌ను బయట డిపాజిట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, స్పీకర్ కాన్ఫరెన్సులో ఎప్పుడూ దీన్ని రీటరేట్ చేస్తూనే వున్నారు. కానీ నాకు తెలిసినంతవరకు రాజకీయ పార్టీల నిర్ణయం ఒకటి మాత్రమే సరిపోదు. అది ఒక ఎల్త్ర ఎలక్షన్‌లో పోటీ చేసే సందర్భంలో వివిధ పార్టీల వారే కాకుండా యిండిపెండెంట్స్ కూడా పోటీ చేసే సందర్భాలు వుంటాయి కాబట్టి ఒక సత్సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టాలనుకున్నప్పుడు దానికి తగినట్లుగా కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ చేయవలసిన అవసరం వుంది. బ్రిటన్‌లో ఈ సాంప్రదాయం - స్పీకర్‌గా వున్న వ్యక్తి నిలబడ్డ స్థానానికి పోటీ నిలబెట్టకుండా వుండే విధానం వుంది. అటువంటి సాంప్రదాయాన్ని మనం కూడా నెలకొల్పాలనుకున్నప్పుడు రాజకీయ పార్టీలవారు మాత్రమే కాకుండా యితరులెవరూ కాంటెస్ట్ చేయడానికి స్కోప్ లేకుండా కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ తేవలసిన అవసరం ఎంతయినా వుంది. అంతేకాకుండా రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్‌లో - 51 సెక్షన్‌కు కూడా ఎమెండ్‌మెంట్ చేయవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు చేసిన సూచన చాలా చట్టబద్ధంగా వుంది. మనం ఒక రిజెల్యూషన్ పాస్ చేస్తూ రాజ్యాంగాన్ని, అదే విధంగా ఆర్.పో.పి. యాక్ట్‌ను కేంద్రప్రభుత్వం సవరించే విధంగా కోరదాము. మన శాసనసభకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని రాష్ట్ర శాసనసభల్లో అంతే కాకుండా పార్లమెంట్‌లో కూడా ఇది వర్తించే విధంగా చేస్తే బాగుంటుంది. ఇది చాలా మంచి ఆలోచన. ఈ అంశాన్ని రాజశేఖరరెడ్డిగారు లేవనెత్తినందుకు చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు స్పందించి రిజెల్యూషన్ పాస్ చేయాలనే సూచన చేసినందుకు వారికి నాయొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ అటువంటి మంచి సాంప్రదాయాలను పాటించడంలో ఏ విధమైన తప్పూ లేదు. అందుకు కావలసినటువంటి మౌలిక విధానాన్ని మనం అవలంబించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మహిళలకు ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలుచేస్తోంది. ఆనాడు యన్.టి.రామారావు గారి నాయకత్వంలో మొట్టమొదటి సారిగా ఈ రాష్ట్రంలో మహిళలకు లోకల్ బాడీస్‌లో తొమ్మిది శాతం రిజర్వేషన్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. తరువాత రాజ్యాంగంలో కూడా ఎమెండ్‌మెంట్ చేశారు. రాజ్యాంగంలో ఎమెండ్‌మెంట్ తీసుకురాకముందే లోకల్ బాడీస్‌లో మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ వుండాలని, సమాజంలో నూటికి 50 శాతంగా వున్న మహిళలు తగు ప్రాతినిధ్యం వహించాలని వారు ఆ విధంగా చేయడం జరిగింది. మహిళలలో కూడా అనేక

వర్గాల వారు వున్నారు. సమాజంలో నూటికి 50 శాతం వున్న మహిళలు వివిధ విషయాల్లో క్రింది స్థానంలోనే వున్నారు. అందువల్ల మహిళలకు తగు ప్రాతినిధ్యం యిస్తే బాగుంటుంది అనే వుద్దేశంతో, పై పదవుల్లో ప్రాతినిధ్యం యివ్వడం కాకుండా క్రింది స్థాయి నుండి మహిళల్లో లీడర్‌షిప్ డెవలప్ చేయాలనే వుద్దేశంతో, ఆ విధంగా వారు పై స్థాయి వరకు ఎదిగే అవకాశం యివ్వాలనే వుద్దేశంతో ఆనాడు యన్.టి. రామారావుగారు ఆలోచన చేసి లోకల్ బాడీస్ లో మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ చేయడం జరిగింది. అనేక విధాలుగా ఎకనమిక్ డెవలప్‌మెంట్ జరగాలనే వుద్దేశంతో కూడా ఆలోచన చేయడం జరిగింది. స్కీమ్స్, పాలసీస్ ఏదో వ్యక్తికి ఉపయోగపడే విధంగా చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి, మాకు లేదు. సమాజంలోని మహిళా విభాగానికంతటికీ వర్తించాలని, వారినుండి సరియగు నాయకత్వం వెలికి రావాలని, వారి మేధాశక్తిని ఉపయోగించుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుంది. అందువల్ల తమరిని స్పీకర్‌గా ఎన్నుకొని, భారతదేశానికి అంతటికీ ఆదర్శంగా నిలచిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తాము స్పీకర్‌గా ఎన్నిక కాబడడమే కాకుండా తమరు ఛార్జ్ తీసుకున్న సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :-** అధ్యక్షా, మన సభకు ఒక ప్రత్యేకత వుంది. పదకొండవ శాసనసభ, పదకొండవ నెల, పదకొండవ తేదీనాడు మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఒక హరిజన, దళిత మహిళను స్పీకర్‌గా ఎన్నుకోవడం ఎంతో సంతోషించదగిన విషయం.

**శ్రీ కడియం శ్రీహరి :-** అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు 'హరిజన' అనే పదం వాడారు.

**శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :-** అధ్యక్షా, నేను 'దళిత' అనే పదం వాడి నేను అన్నది సరిచేసుకున్నాను. తమకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారానికి వచ్చిన తరువాత మొదటిసారిగా పార్లమెంట్‌లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించేటటువంటి రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలనుకున్నారు. ఇక్కడ మాట్లాడిన పార్టీ వారే ఏదో ఒక

10.10 ఉ. రకంగా అధ్యంతరు చెప్పినప్పటికీ, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం యింతకు ముందే ప్రవేశపెట్టింది. మరొక్కసారి కొత్త పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెడుతున్నాం. త్వరలో ప్రవేశపెట్టాలని చెప్పి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయం.....

(ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు)

కేంద్రంలో ఈ సారి మహిళలకు ఎక్కువ మందికి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించిన ఘనత అటల్‌బిహారి వాజ్‌పేయిగారి ప్రభుత్వమే అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఖచ్చితంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడమే కాకుండా, మహిళలకు సంబంధించినటువంటి అనేక విషయాలు గురించి చర్చించి, ముందుకు తీసుకొని పోవడానికి కేంద్రంలో మా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. అదే రకంగా, ప్రతిభా భారతిగారు 1983 నుండి వారు, నేను ఒకేసారి ఈ అసెంబ్లీలో ప్రవేశించాం. అప్పటి నుండి వారు అనేక మంత్రి పదవులు చేపట్టి, అనేక డిపార్టుమెంట్లను డాకిల్ చేస్తూ, ఎక్కడా ఏ రకమైనటువంటి మచ్చ లేకుండా వస్తున్నటువంటి మీరు ఈ రోజు శాసన సభాపతిగా ఎన్నిక కావడం, రాబోయేటటువంటి రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క సంక్షేమం గురించి లేదా, ప్రజలకు వ్యతిరేకమైనటువంటి విషయాలు వచ్చినప్పుడు, వాటిపై మేము స్పందించినపుడు తప్పకుండా మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని, వాటి విషయాలను చర్చించడానికి ఇక్కడ సరైనటువంటి అవకాశం కల్పించి, తద్వారా ఆంధ్ర ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తారని చెప్పి ఆశిస్తున్నాను. మీరు ఎంతో సౌజన్యమూర్తి, ప్రశాంత స్వభావము కల్గినటువంటి వారు. మీరు మీ యొక్క పదవికే గౌరవం తీసుకొని వస్తారని చెప్పి ఆశిస్తున్నాను. మా భారతీయ జనతాపార్టీ కూడ శాసనసభలో ఏ విధంగా వ్యవహరించాలో చర్చించి, మాకు మేము నియమావళి ఏర్పరచుకున్నాం. మా పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ పోడియం దగ్గరకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నాం. మా యొక్క స్థానాల నుండే ప్రజా సమస్యల పట్ల స్పందించాలని అనుకొన్నాం. ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకత ఉన్నప్పటికీ, మా యొక్క సీట్లను వదలకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ పోడియం వైపుకు చూసుకొనిపోకూడదని మా పార్టీ నిర్ణయం తీసుకున్నది .....

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

ఆ రకంగా ఈ సభలో వ్యవహరించి, మీ [illegible] ఇక్కడ ప్రతిబింబింపచేయడానికి ప్రయత్నం [illegible] మీ [illegible] సహకారాలు కూడా కావాలని నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు ఈ అసెంబ్లీలో స్పీకర్‌గా పనిచేసిన వారు తరువాత దేశంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ నీలం సంజీవరెడ్డి తదితర స్పీకర్లు గతంలో ఏ రకంగా అయితే మంచి పేరు తెచ్చారో, దేశంలోనే మిగతా అసెంబ్లీలకు ఆదర్శంగా వ్యవహరించారో, మీరు కూడ ఒక మహిళా స్పీకరుగా వారి కంటె ఇంకా గొప్పగా ఎదగాలని చెప్పి, ఆ రకంగా భగవంతుడు మీకు మంచి మనస్సును, ఆ రకమైనటువంటి ఆరోగ్యాన్ని కలుగచేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను భగవంతున్ని ప్రార్థిస్తూ, మీరు శాసనసభకు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు హృదయపూర్వక శుభాభివందనాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పి. అశోక గజపతిరాజు :** మేడమ్ స్పీకర్, నాకు చాల ఆనందంగా ఉంది ఈ రోజు. తమరు స్పీకర్‌గా ఎన్నికకాబడటం, మన శాసనసభలోనే ఇంత లైవ్లీగా డిస్కషన్ జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. నేను ఆరవ శాసన సభ నుండి ఇప్పటి 11వ శాసనసభ వరకు సభ్యుడిగా ఉన్నాను. ఇంత లైవ్లీ డిస్కషన్ నేను ఎప్పుడూ చూడలేదు. Not only your election as the Hon'ble Speaker of this House but your personality has generated a debate, which I am sure will move to a logical end.

అధ్యక్షా, స్వాతంత్ర్యం కోసం మన పెద్దలు పోరాడుతున్నప్పుడు, దశాబ్దాల తరబడి పోరాడుతున్నా రావలసిన "ఇంపాక్ట్" మాత్రం ఇన్‌షియల్‌గా రాలేదు. జాతిపిత మహాత్మా గాంధీ - He took trouble and fought for Independence. It was the fore-gone conclusion that India will definitely become a independent country. అలాగే జరిగింది అధ్యక్షా, అందరి ఇంటెన్షన్స్ బాగా ఉన్నాయి. 10వ శాసనసభలో బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ఉన్నప్పుడు, వారు ఎప్పుడూ అంటుండేవారు - "అందరూ శ్రీవైష్ణవులే, కాని బుట్టలో రొయ్యలు మాయం" అని. Like that, intentions are being expressed from decades. 1953 is quoted. 1954 quoted. We are in 1999. We are entering into next millennium with equal opportunity to all. అని మనం అనుకొంటే, ప్రభుత్వం Probably w e are failing ourselves అనిపిస్తున్నది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 33 మంది మహిళలకు పార్టీ టికెట్స్ ఇస్తే 21 మంది మహిళలు ఎన్నికయ్యారు. అల్లాగే ముఖ్య ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ 21 మంది మహిళలకు టికెట్స్ ఇస్తే .....

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- 21 కాదు. 28 మందికి ఇచ్చాం.

**Sri P. Ashok Gajapathi Raju** :- O.K. I Stand corrected. వారు 28 మందికి టికెట్స్ ఇస్తే, 5 మంది గెలిచారు. మిగతా రాజకీయ పార్టీలు ఎంత మంది మహిళలకు ఇచ్చిందో ఈ శాసనసభ ప్రతిబింబిస్తున్నది - వాట్ ది సిట్యుయేషన్ ఈజ్. అధ్యక్షా, There are conventions in Parliamentary Practice అధ్యక్షా, ప్రతిపక్షం అనేది తప్పు ఎత్తి చూపాలే తప్ప, అభూత కల్పన కల్పించడం ప్రతిపక్షానికి తగదు. ఆ కేర్ మనమందరం తీసుకోవాలి. I am not jumping into any pre-conclusions. ఈ హౌస్‌లో జరిగే చర్యల పట్ల మన ప్రజలలో నమ్మకం పెరగాలి. కాబట్టి గౌ. సభ్యులందరూ తమరికి సహకరించాలి. You are the Repository of the powers and privileges of this August House. We are confident that all that is good in Parliamentary democracy will be upheld by you. We congratulate you and take pride that we have been able to achieve the aim of electing the first Lady Speaker in this August House.

10.20 ఉ. Today, we have been able to achieve our goal that we have made a dalit lady as the Speaker of this August House. I think that just now you have given a ruling, though it is in our records, some of us might have forgotten this ruling. We all have to help you and the prestige of this August House has to rise to the highest levels to make democracy vibrant. I once again congratulate you on this occasion.

**Sri Asaduddin Owaisi (Charminar)** :- Madam, Speaker, I warmly congratulate you on your elevation to the highest office of the Hon'ble Speaker. I am very happy that it is a historic occasion that you are the first lady Speaker of the State of Andhra Pradesh and also the first dalit to occupy this Chair. It is also a happy augury that your elevation to the high office has been unanimous and thus approved by all the political parties of this August House. I say so, because the Hon'ble Speaker, from the moment of her

election, belongs to the entire House and is above all the political parties and is also above all the differences.

Madam Speaker, the students of the constitutional history will say that whenever there is a historic event and whenever there is a conflict between the Monarch and Parliament, the Speaker should act as the Spokesperson for the citizenry. After the sovereign Parliament was established, the Speaker became a symbol of self-restraint and of self-repository, I say this, because, it is the basis for self-government. When we obey the Speaker, we obey our constitution. This living institution should mirror the evolving aspirations of the people at large and find solutions to the newly arising problems.

First time in the history of our State we have the largest Opposition Party (Indian National Congress). It is a good parliamentary practice, if it is followed, the post of Deputy Speaker should be given to the single largest Opposition Party. I am saying this because, when you have supported the Bharatiya Janata Party Government at the Centre, the post of Lok Sabha Speaker was offered to you then and now also and the post of Deputy Speaker was offered to the single largest Opposition Party. It is a healthy and good parliamentary practice in the history of our country. My learned friend, Sri P. Ashok Gajapathi Raju, who was the Minister for Legislative Affairs in the previous Government and now the Minister for Revenue. Relief and Rehabilitation in the present Government, will rise up and quote so many instances by referring to the Kaul and Shakdher and say the Ruling Party has never offered the post of Deputy Speaker to the Opposition Party. But, it will be a good practice and it will be a good convention, if the post of Deputy Speaker is offered to the Opposition Party. I want this August House to have a vibrant discussion on the problems of various nature being faced by the public at large. It is an endeavour of our party that the weakest and weakest sections of the society is risen up to the highest office in our country. In this connection, I would like to remind you, one and all, that when the M.I.M. ruled the Municipal Corporation of Hyderabad, atleast three times, we had made dalit corporation as the Mayor and Deputy Mayor. It is not new for us to make a dalit as the head of an institution. But, it is always our endeavour to make sure that the dalits in this country should rise to the occasion and that is what was dreamt by Dr. B.R. Ambedkar.

I would like to remind the Government that with regard to reservations to the women in the parliamentary institutions, the United Nations General Assembly has passed a resolution. In this connection, I would request the Government to see that the reservations should also be extended to the Muslim and Christian minorities and also to the weakest of the sections of the society i.e. O.B.C.s, so that they could develop socially and economically in this country and they could also rise to the highest occasions and offer very good judgements with their wisdom and vast experience.

Madam Speaker, we assure you of our fullest co-operation in running this August institution. On this happiest occasion, we offer you our heartiest greetings and good wishes. We know that your Chair is not full of roses, but it will be our endeavour to make sure that it should not become a Chair of thorns. I thank you very much for giving me this opportunity.

**శ్రీ పి. సాంబశివ రాజు (సత్తివాడ)** :- అధ్యక్షా, **1953**వ సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రం వచ్చింది. **1956** లో ఆంధ్రప్రదేశ్ వచ్చింది. గత **43** సంవత్సరాల నుంచి లేనిది, ఈ రోజు పెద్దలు ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డి గారు బలపరచిన వ్యక్తిగా, మొట్టమొదటి స్త్రీగా, అందులోనూ దళిత వర్గాల నుంచి వచ్చిన స్త్రీగా తమరు సభాపతిగా ఎన్నిక కాబడి ఆంధ్రరాష్ట్ర శాసనసభకు చాలా గర్వకారణమయ్యారు.

తమది చాలా ఆదర్శవంతమైన కుటుంబం. తమ తాత గారు కాంగ్రెసు శాసనసభ్యునిగా ఉన్నారు. తమ తండ్రి జస్టిస్ పున్నయ్యగారు కాంగ్రెస్ శాసనసభ్యునిగా ఉన్నారు. శాసన సభ్యునిగా ఉంటూనే జస్టిస్‌గా వెళ్లడం, సత్సంప్రదాయాలను పాటించి న్యాయవ్యవస్థలోను, న్యాయస్థానాలకు గౌరవం తెచ్చిన వ్యక్తిగా పేరు పొందిన జస్టిస్ పున్నయ్య గారి కుమార్తె తమరు. మీరు ఉన్నతమైన విద్య నభ్యసించారు. **1983**వ సంవత్సరం నుంచి మంత్రిగా అనేక పదవులను అలంకరించి, మచ్చ లేని నాయకులుగా పేరు పొందారు. అటువంటి వ్యక్తి ఈ రోజు శాసనసభాపతిగా ఎన్నిక కావడం చాలా ముదావహమైన విషయం. ఈ **5** సంవత్సరాల కాలం జయప్రదంగా జరగాలని కోరుకుంటూ అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎన్. నరసింహయ్య (నక్రేకల్)** :- అధ్యక్షా, ఈ 11వ శాసనసభకు అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారిగా, ప్రత్యేకంగా చట్టపరమైన, న్యాయపరమైన అన్ని విషయాలు తెలిసిన కుటుంబం నుంచి వచ్చిన తమరు సభాపతిగా ఎన్నిక కావడం పట్ల మా సి.పి.ఐ. (ఎం) పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాము. ప్రధానంగా, జస్టిస్ పున్నయ్యగారు కమిటీ ఛైర్మన్‌గా వుంటూ కుల వివక్షతకు వ్యతిరేకంగా జరుగుతున్న అనేక ఘటనలను తీసుకొని పని చేస్తున్న సందర్భంలో సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల నుంచి తమరు సభాపతిగా ఎన్నిక కావడం పట్ల మరొకసారి అభినందిస్తూ, మహిళల పైన జరుగుతున్న ఏ రకమైన హింసకూ వ్యతిరేకంగా మేము ప్రధానంగా పని చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

10.50 ఉ. మహిళలకు సమాన హక్కులు కావాలి. మహిళ వంటింటికే పరిమితం కావాలనే పరిస్థితి కాదు. మహిళ అన్ని విధాలుగా ముందుండాలనే విధానంతో కృషిచేస్తూ, ఉద్యమాలు నిర్వహిస్తున్న వారిలో మా పార్టీ ముందుందనే విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ప్రధానంగా ఈ సందర్భంలో తమ దృష్టికి ఒక అంశం తేవలసి ఉంది. గతంలో నీలం సంజీవరెడ్డిగారు అన్న మాటలు ఈనాటికీ నాకు గుర్తు వున్నాయి. ప్రధానంగా హౌస్‌లో చర్చించే విషయాలు అధికార పార్టీకి సంబంధించి అనేక విషయాలు వారు నెరవేర్చుకోవడానికి వీలుంటుంది. ప్రతి పక్షానికి అవకాశం ఇచ్చి వారు చెబుతున్న సమస్యలు విని, ప్రజా సమస్యలకు సంబంధించినంతవరకు పరిష్కారమార్గం వెదకడం కోసం ప్రయత్నించడం న్యాయం అని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో వున్నప్పుడు చెప్పడం జరిగింది. ఆ రకంగా సభ నిర్వహిస్తే ఉపయోగంగా వుంటుంది. ప్రతిపక్షంలోనూ, అధికార పక్షంలోనూ ఉన్న అనుభవం తమకు ఉంది. నాతోపాటు ప్రతిపక్షాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని. ప్రతిపక్షాలకు సమయం ఇవ్వడంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. ఈ రోజు ప్రధానంగా వృత్తి సంఘాలు, మహిళలు, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించేటప్పుడు అన్ని విషయాలు తెలిసినవారుగా మీరు విషయాన్ని పరిశీలించి తగు సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తున్నాము. సంఖ్యాపరంగా మేము ఎక్కువ మందిమి లేకపోయినా, ఈ రోజు వున్న పరిస్థితులలో భారతదేశ వ్యాప్తంగా, ఆంధ్ర దేశంలో గానీ వాస్తవంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్టసభలలో ప్రతిబింబించి వారి పరిష్కారం కోసం సూచనలు చేయడంలో మా వంతు బాధ్యత నిర్వహిస్తాము. అదే

విధంగా తమరికి మావైపు నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ, ఈ రోజు ఒక మంచి సంతోషదాయకమయిన రోజుగా నేను భావిస్తున్నాను. అట్టడుగు వర్గాలనుండి వచ్చిన మీరు ఈ అయిదు సంవత్సరాలలో ఒక ప్రత్యేకమయిన స్థానాన్ని ఆంధ్రదేశంలోనే కాక భారతదేశం వ్యాప్తంగా పొందుతారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ టి. దేవేందర్ గౌడ్** :- మేడం స్పీకర్, ఈ రోజు మాకు ఎంతో ఆనంద దాయకమయిన దినం. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాల ప్రధానమయిన భూమిక వహించిన మహిళలు మిమ్ములను అక్కడ చూచి ఆనందిస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక మహిళగా అతి వున్నతమయిన స్థానంలో మీరు అక్కడ వున్నారు. అదే విధంగా సమాజంలోని అట్టడుగు వర్గాలనుండి వచ్చిన వ్యక్తిగా వారి సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకొన్న వ్యక్తిగా అనేక సంవత్సరాలు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా చేసి అట్టడుగు వర్గాల సమస్యలను అవగాహన చేసుకొన్న వ్యక్తిగా మీరు అక్కడ వుండడం మాకు ఎంతో ఆనందం కలుగజేస్తున్నది. మీకు తెలియంది కాదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా ఈ నాటికే సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు అనేక రకాలుగా వివక్షకు గురికావడం ఈ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే కొనసాగుతోంది. ఇది చాలా భాధాకరమయిన విషయం. వారికి సంబంధించిన ఎలాంటి చర్చనయినా మీరు ఒక మంచి మార్గంలో నడిపి తద్వారా వారికి న్యాయం చేకూరేట్లు దోహదపడతారని ఆశిస్తున్నాను. శాసనసభలో ఇక్కడ జరుగుతున్న పరిణామాలు ఇక్కడికే పరిమితం కాకుండా ఇక్కడి ప్రతి సంఘటన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రభావం చూపిస్తున్నది. మనం ఇక్కడ టెలివిజన్స్ ఏర్పాటు చేసిన కారణంగా ఏ చిన్న సంఘటన జరిగినా కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ చూడడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్క శాసనసభ్యుడు, అటు ప్రభుత్వంలో గానీ, ఇటు ప్రతిపక్షంలో గానీ ఉన్న వారంతా చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన విషయాన్ని మీరు గ్రహిస్తారని ఆశిస్తున్నాను. స్థానిక సంస్థలలో గానీ, లోకల్ బాడీస్, మునిసిపాలిటీలు, జడ్. పి. పి. లు, మండలాలు, గ్రామ పంచాయతీలలో గానీ ప్రజా ప్రతినిధులు కూర్చొని చర్చించుకొంటున్నారు. ఇక్కడ మనం ఏ విధంగా ప్రవర్తిస్తామో తప్పనిసరిగా ఆ ప్రభావం వారి మీద ఉంటుంది. ఆ విషయాలను దృష్టిలోపెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. కొంతమంది సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేయాలనో, లేక అందరి దృష్టిని ఆకర్షించాలనో కొన్ని

సంఘటనలు చేస్తుండడం గత శాసనసభలో మనం చూశాము. మైకులు విరగ్గొట్టడం, అల్లరి చేయడం ఏ విధమయిన కారణం లేకున్నా అనేక రకాల సంఘటనలు చోటు చేసుకొన్నాయి. ఇవన్నీ అందరూ చూస్తుంటారు. దీనిని ఉదాహరణంగా తీసుకొంటూ, స్థానిక సంస్థలలో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. నేను జడ్.పి.పి.ఛైర్మన్గా ఉన్నప్పుడు ఇటువంటి సంఘటనే జరిగింది. అక్కడవున్న వ్యక్తి మైక్ విరగ్గొడితే, ఈ విధంగా చేస్తే ఎల్లా అన్నప్పుడు శాసనసభ్యులు విరగ్గొడితే అడిగేవారు లేరుగానీ మీరు ఏమిటి అన్నారు. నేను వదిలి పెట్టలేదు. అతని తోటే డబ్బు ఖర్చు చేయించి ఆ మైక్ను రిపేరు చేయించాము. ఇది పబ్లిక్ మనీ వారు తమ భావం వ్యక్తం చేయవచ్చు కానీ ఉన్న ప్రాపర్టీస్ వారు డ్యామేజ్ చేస్తే తమరు మాత్ర పరంగా వుండారని ఆశిస్తున్నాను. మీకు ఉన్న అనుభవంతో ప్రతిపక్షంలో చేశారు. ప్రభుత్వంలో వున్నారు. మా సమస్యలన్నీ తమకు తెలుసు కనుక మీరు మంచి స్పీకర్గా రాణిస్తారని ఆశిస్తున్నాను. మీరు వ్యక్తిగతంగా లెజిస్లేచర్ పార్టీ ట్రెజరర్ గా వున్నప్పుడు మాకు ఎప్పుడు ఆకలివేసినా ఇమీడియట్గా వేడివేడిగా తెప్పించి మాకు పెట్టేవారు. ఇప్పుడు రోజంతా కంటిన్యూగా చర్చలో వుంటాము కనుక మా ఆకలిని అర్థం చేసుకొని అందరు సభ్యులతో ఉదారంగా సమకరిస్తారని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ప్రతి సంఘటన ప్రపంచదృష్టిని ఆకర్షిస్తున్నది. ఇక్కడ జరుగుతున్న ప్రతి కార్యక్రమం యావత్ ప్రపంచం చూస్తున్నది. ప్రభుత్వం వినూత్నమయిన పద్ధతిలో ఏ విధంగా ముందుకు పోతున్నదో మీకు తెలియంది కాదు. ప్రతి సంఘటన ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్న ఈ సమయంలో మీరు స్పీకర్గా వుండడం చాలా ఆనందకరమయిన విషయం. మా నాయకులు లోకసభకు ఒక దళితుని ప్రపోజ్ చేశారు. శాసనసభకు దళిత మహిళలను స్పీకర్గా చేశామని మేము సగర్వంగా చెప్పుకొనే విధంగా మాటలలో కాకుండా చేతలలో చేయించి అందరికీ ఆదర్శప్రాయమయిన మంచి నిర్ణయం తీసుకొన్నందుకు సభా నాయకుని మేము అభినందిస్తున్నాము.

10.40 ఉ. మేము ఏ నమ్మకంతో అందరమూ మిమ్మల్ని ఎన్నుకున్నామో మా నమ్మకాన్ని వమ్ము చేయరని, మా యొక్క హక్కులను సరియైన విధంగా రక్షిస్తారని మేము భావిస్తున్నాము. ఎందుకంటే హోంమంత్రికి అనేక సమస్యలు వస్తూనే వుంటాయి. ప్రత్యేకంగా స్పీకర్గా మీరు అక్కడ వున్నారు కనుక చర్చ అనేది పాజిటివ్గా, కన్స్ట్రక్టివ్గా

జరగాలని కోరుకుంటున్నాము. చర్చ అనేది only for the sake of discussion అనేది కాకుండా, కన్‌స్ట్రక్టివ్ డిబేట్‌గా వుండేలా సహకరిస్తారని, ఆ విధంగా కొనసాగించాలని కోరుకుంటూ, మరొక్కసారి మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవుతీసుకుంటున్నాను.

**డా. కోడెల శివప్రసాదరావు (నరసరావుపేట):-** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ 11వ శాసన సభకు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించవలసిన విషయం ఇది. ఎందుకంటే ఈ శాసనసభలో మహిళల ప్రాధాన్యం అధిక సంఖ్యలో వున్న సందర్భం, క్యాబినెట్‌లో కూడా మహిళా మంత్రులు అధికసంఖ్యలో వున్న సందర్భం, ఈ శాసన సభలో అత్యధిక సంఖ్యలో విద్యాధికులు వున్న సందర్భంగా అంతేకాకుండా ప్రతిపక్ష కాంగ్రెస సభ్యులు కూడా అప్పటికన్నా ఎక్కువ సంఖ్యలో వున్న సందర్భం. అందుకని మీ బాధ్యతలు చూసినట్లయితే It is not a bed of roses. It is a bed of roses mixed with full of thorns అయితే నాకు ప్రగాఢ విశ్వాసం వుంది. మీకు సుదీర్ఘ అనుభవం వుంది. గత 17 సంవత్సరాలుగా మనం అధికారంలో వున్నప్పుడు, ప్రతిపక్షంలో వున్నప్పుడు, అధికారంలో వున్నప్పుడు మంత్రిగా వున్న మీ అనుభవం, మీ సౌజన్యం, దక్షత, ఈ రాష్ట్రానికి ఉపయోగపడ్డాయి. అందుచేత ఈనాడు కీలకమైన బాధ్యతలను నిర్వహించి ఈ పదవికి వన్నె తెస్తారని నా ప్రగాఢ విశ్వాసం.

ఈ రోజున జనాభాలో సగం వున్న మహిళల ఉన్నతి కోసం, వారి సానుభూతి కోసం అనేక ఆశలు, తాయిలాలు చూపిస్తున్న పరిస్థితులలో ఆ విధంగా కాకుండా చెప్పింది చేసి చూపిస్తాము అనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అభినందనీయులు. అంతే కాకుండా ప్రతిపక్ష నాయకులు చెప్పారు. మేము కూడా మహిళలకు అనేకమందికి సీట్లు ఇచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా నేను ఒకటి చెప్పదలచుకున్నాను. ఈనాడు తెలుగుదేశం పార్టీ అధిక సంఖ్యలో మహిళలకు సీట్లను ఇవ్వడమే కాకుండా, అనేక రాజకీయపార్టీలు కూడా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలనుకున్న పరిస్థితిని కల్పించింది.

అధ్యక్షా, శాసన సభ కాలం విలువ మనకు అందరికీ తెలుసు. ఒక్క నిమిషానికి సుమారుగా రూ. 5,000/ - పైన ఖర్చయ్యే పరిస్థితులలో శాసన సభ విలువైన కాలాన్ని

విలువైన చర్చల కోసం, అర్థవంతమైన చర్చల కోసం వుపయోగపడేలా చూడాలి. అదే విధంగా ఉన్నత విద్యాధికులైన మీరు గుంటూరు జిల్లాలో కూడా విద్యాభ్యాసం చేయడం మాకందరికీ తెలుసు. అది కూడా మాకు అనుబంధాన్ని కలిగించిన విషయం. ఎతిక్స్ కమిటీ ద్వారా మనం అనేక నిబంధనలను రూపొందించుకున్నాము. వాటిని అమలు చేసి ఈ శాసనసభ, రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల కోసం ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను.

ఇందాక మీరు రాజీనామా చేయాలా లేకపోతే చేయకూడదా అనేది చర్చకు వచ్చింది. వ్యక్తిగతంగా మీరు 5 సార్లు ఎచ్చెర్ల నియోజక వర్గం నుంచి గెలుపొందారు. అక్కడి ప్రజలు మీ మీద విశ్వాసం వుంచారు. మీరు నిష్పక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా శాసనసభను నిర్వహించడమే కాకుండా మీ పైన నమ్మకం వుంచిన ప్రజల అభివృద్ధి, సంక్షేమం చూడవలసిన బాధ్యత కూడా మీ పైన వుంది కాబట్టి రాజీనామా చేయకుండానే పదవికి న్యాయం చేకూర్చగలరని నేను మనవి చేస్తున్నాను.

ఇందాక దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లు మీరు మా సహచరులుగా, సోదరిగా వున్నప్పుడు సభ కొనసాగే సమయంలో, సమయం మించి కొనసాగే సమయంలో ఉపాహారాలు అవి ఇచ్చే మీరు ఇప్పుడు అందరికీ దూరం అయ్యారని అనిపించినా, అటువంటి సౌకర్యాలను ఇప్పుడు కూడా కొనసాగిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట)**:- అధ్యక్షా, 11వ శాసన సభకు తమరు స్పీకర్‌గా ఎన్నిక కావడం నాకు, శ్రీకాకుళం జిల్లా వాసులందరికీ కూడా చాలా సంతోషకరమైన విషయం. శాసనసభ ఏర్పాటైన తరువాత గతంలో జిల్లా నుంచి ఇద్దరు సభ్యులు స్పీకర్‌గా ఎన్నిక కావడం, మీరు 11వ శాసనసభకు శ్రీకాకుళం నుంచి 3వ స్పీకర్‌గా ఇక్కడకు వచ్చిన తరువాత ఎన్నిక కావడం అనేది చాలా సంతోషకరమైన విషయమని మేము భావిస్తున్నాం. రాజకీయాలలో చాలా అనుభవం వున్న చరిత్ర వున్న కుటుంబం మీది. తాతలు, తండ్రులు, ఇప్పుడు మీరు కూడా సుదీర్ఘకాలం ఈ శాసనసభలో సభ్యురాలిగా వున్నారు. అందుచేతనే మా నాయకులు రాజశేఖరరెడ్డి గారు కూడా అధికార పక్షం నుంచి వచ్చిన ప్రతిపాదనను ఎటువంటి ఆలోచన లేకుండా అంగీకరించారు.

ఏకగ్రీవంగా మీరు ఎన్నిక కావడానికి ఒక విశాల భావంతో, మీకు వున్న బ్యాక్‌గ్రౌండ్‌ను దృష్టిలో పెట్టుకొని అంగీకరించారని నేను అనుకుంటున్నాను.

ఇప్పుడు వచ్చిన అనేక ప్రతిపాదనలు, మా నాయకులు చేసిన ప్రతిపాదన కాని, ప్రతిస్పందనగా గౌరవ ముఖ్యమంత్రిగారి నుంచి వచ్చిన ప్రతిపాదన కాని ఫలవంతం అయితే, మీరు ఇండిపెండెంట్‌గా వుండవలసిన పరిస్థితి వస్తే, గౌరవ మిత్రులు శివప్రసాద్‌గారు చెప్పిన పరిస్థితి రాదు. మీ నియోజకవర్గంలో వుండే సమస్యలను మీరు ఛెయిర్‌లో వుండి చూడలేని పరిస్థితి వస్తే మేము తప్పకుండా ఇక్కడ మీరు చేసిన సూచనల ప్రకారం ప్రభుత్వ అటెన్షన్ డ్రా చేయడానికి ప్రయత్నిస్తాము అని నేను వ్యక్తిగతంగా తెలియజేసుకుంటున్నాను.

ఒక మహిళా స్పీకర్‌ను ఎన్నుకున్నాము అనే గౌరవం ఈ సభకు లభిస్తే, ఈ 5 సంవత్సరాల కాలంలో మీరు ఈ సభను నిర్వహించడంలో ఒక ప్రత్యేకతను సంపాదించుకోవాలని నేను ముఖ్యంగా మీ శ్రేయోభిలాషిగా, మీ జిల్లాకు చెందిన వ్యక్తిగా కోరుకుంటున్నాను. ఈనాడు సభలో వున్న ప్రతిపక్షం బలమైందిగా వున్న విషయం మీకు తెలియంది కాదు. ఒక సభ విజయవంతంగా నిర్వహించబడింది అనే దానికి నిదర్శనం - ప్రతిపక్షానికి వచ్చే అవకాశాలు, ప్రతిపక్షం ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన విషయాలు, ప్రభుత్వపరంగా జరుగుతున్న అనేక అవినీతి, అక్రమ కార్యక్రమాలను వెలుగులోకి తీసుకురావడానికి ఇది ఒక పెద్ద వేదిక కనుక మీరు ప్రతిపక్షానికి ఇక్కడ ఇస్తున్న అవకాశాన్ని బట్టి మరొకసారి మీరు మీ సమర్థతను రుజువు చేసుకునే అవకాశం కలుగుతుంది.

గతంలో శాసన సభ్యురాలిగా, మంత్రిగా, కొంత కాలం ప్రతిపక్ష శాసన సభ్యురాలిగా కూడా పనిచేసిన అనుభవం మీకు వుంది. ఈనాడు అధికార పక్షంలో వున్నవారి యొక్క పరిపాలనా తీరు కూడా మీరు చూసారు. ప్రతిపక్ష సభ్యుల యొక్క హక్కులను పరిరక్షించవలసిన అవసరం మీకు అనుభవపూర్వంగా తెలిసిందే. అటువంటి అనుభవాలు వున్న మీరు మా అభిప్రాయాలు, మా యొక్క హక్కులను రక్షించడంలో, మా ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన విషయాలను తెలియజేయించడంలో సమర్థవంతంగా శాసనసభను నిర్వహించగలరనే పూర్తి విశ్వాసం మాకు వుందని తెలియజేస్తున్నాను. ఎక్కువ మంది శాసన సభ్యులు మాట్లాడే అవకాశం మీరు

కల్పిస్తున్నారు. మీరు గతంలో నిర్వహించిన పదవులలో ఏనాడూ ఎటువంటి అపవాదులూ ప్రజలనుంచి పొందని తీరును, మీకు వున్న అన్ని రకాల ట్రాక్ రికార్డ్ చూస్తే, అదే ఈనాడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడడానికి దోహదం చేసిందని, ఆ ఏకగ్రీవంగా ఎన్నుకోబడడంలోనే మీ యొక్క సమర్థత అందరికీ స్పష్టమైందని తెలియజేసుకుంటూ ఇటువంటి సందర్భంలో జిల్లా వాసుల తరఫున మా పార్టీ తరఫున ప్రత్యేకంగా మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ అవకాశాన్నిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

10.50 ఉ. శ్రీమతి బి. శోభానాగిరెడ్డి ( ఆళ్ళగడ్డ ) :- అధ్యక్షా, పదకొండవ శాసన సభలో 6వ అధ్యక్షురాలిగా ఎన్నిక కాబడిన మీకు దన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒక మహిళా శాసనసభ్యురాల్ని శాసనసభాధ్యక్ష పదవికి ప్రతిపాదించిన ఘనత మన ముఖ్యమంత్రి గార్కి దక్కిందని తెలియజేస్తున్నాను. మహిళా శాసనసభ్యులందరి తరఫున నేను వార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అంతేకాదు శాసనసభ్యురాలిగా ఒక మహిళా ఏకగ్రీవముగా ఎన్నికగుటకు సహకరించిన ప్రతిపక్ష పార్టీకి, మిత్రపక్షాలకు అందరికి మహిళా శాసనసభ్యురాళ్ల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ప్రతిభా భారతి గారి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె గురించి ఈ శాసనసభలో ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. గత 17 సంవత్సరాలలో ఓటమి లేని రాజకీయానుభవం కల ఆమె మాలాంటి మహిళా శాసనసభ్యురాళ్లకి ఎంతో ఆదర్శవంతమని తెలియజేస్తున్నాను. ఒక మంచి విద్యావేత్తగా, మంచి కుటుంబంలో నుండి వచ్చిన వ్యక్తిగా ఒక ప్రత్యేకత నిలుపుకొన్న ఈమె అధ్యక్షురాలిగా విధులు నిర్వహిస్తే శాసనసభలో మంచి వాతావరణం నెలకొంటుందని తెలియజేస్తున్నాను. మీరు అంచలంచలుగా ఏ విధంగా రాజకీయాలలో పైకి వచ్చారో, రాజకీయాలలోని రావాలనుకొంటున్న మహిళలకు, మాకు, ఆదర్శవంతముగా నిలుస్తారని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పడమే కాకుండా అధ్యక్షురాలిగా మిమ్మల్ని ప్రతిపాదించినందుకు మహిళాలోకం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు పై పెట్టుకొన్న నమ్మకాన్ని ఆయన నిలుపుకొన్నారని తెలియజేస్తున్నాను. తమరు వచ్చే 5 సంవత్సరాలు ఎటువంటి అడ్డంకులు

లేకుండా పదవీ కాలం పూర్తి చేయాలని భగవంతుని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ. ఎ. మాధవరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు తమరు శాసనసభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సభాధ్యక్షురాలిగా ఒక మహిళని ప్రతిపాదించిన ముఖ్యమంత్రి గార్కి, దీనిని బలపరచిన ప్రతిపక్షపార్టీలకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే నేడు సువర్ణాక్షరాలతో లిఖించతగ్గరోజు. మాకు చాలా సంతోషముగా ఉంది. గత 15,16 సంవత్సరాలుగా శాసన సభ్యులు అధికారంలో అయితేనేమీ, ప్రతిపక్షంలో అయితేనేమీ మనమంతా కలిసి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాము. అలాగే మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాసమస్యలన్నింటిని అప్పుడున్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో కష్టసుఖాలను పాలుపంచుకొని పనిచేశాము. మాతో గత 15, 16 సంవత్సరాలుగా పనిచేసి నేడు గౌరవ శాసనసభాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా మీరు ఎన్నికైనందుకు నాకు సంతోషముగా ఉంది. మీకు ప్రజా సమస్యల గురించి బాగా తెలుసు. వీటి పరిష్కార నిమిత్తం ఏ విధంగా కృషి చేయాలో, ఎటువంటి సలహాలు ఉపయోగ పడతాయో మీకు తెలుసు. సీనియర్ సభ్యురాలైన మీరు అధ్యక్షురాలిగా కావడం వల్ల సలహాలు ఉపయోగపడతాయనీ అనుకొంటున్నాను. ఈ రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు నాయకత్వంలో నూతన విధానాలతో రాష్ట్రం ముందుకు వెళుతోంది. ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగానే జనాభాలో సగం శాతం కంటే ఎక్కువగా ఉన్న మహిళల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కల్పించడం కోసం నేడు శాసన సభాధ్యక్షురాలిగా మిమ్మల్ని ఎన్నుకోవడం జరిగింది. మీకు ఒక ప్రత్యేకత ఉంది. ఒక మహిళని శాసనసభాధ్యక్షురాలిగా ఎన్నుకోవడం మొట్టమొదటిసారని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో చూస్తే 5 పర్యాయాలు వరుసగా ఎన్నికైన మహిళ మీరేనని, ఆ ఘనత మీకే దక్కిందని అనుకొంటున్నాను. వచ్చే 5 సంవత్సరాల కాలంలో ఈ శాసనసభని హుందాగా నడిపించడంలో ప్రతిపక్షాల, అధికార పక్షాల సహకారాలు గైకొని శాసనసభకి ఆదర్శవంతమైన పేరు తీసుకురావాలని, దేశంలోనే మన శాసనసభకి ఎంతో గౌరవం ఉండే విధంగా పేరు రావలని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా మీకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. జైహింద్.

**శ్రీ టి. సీతారాం** :- అధ్యక్షా, ఈనాడు తమరు సభాధ్యక్షురాలిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది. ప్రధానంగా శ్రీకాకుళం జిల్లా నుండి తమరు శాసనసభ్యురాలిగా ఎన్నికై ఒక మహిళా శాసనసభాపతిగా అత్యున్నత స్థానంలో కూర్చొన్నందుకు మాకు గర్వంగా ఉంది. ముఖ్యంగా మీ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన గౌరవ ముఖ్యమంత్రిగార్కి, బలపరిచిన ప్రతిపక్ష పార్టీలకు, మిత్రపక్షాలకు నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన జిల్లా రాజకీయ ఒరవడిని పరిశీలిస్తే తమరు మూడవ సభాపతిగా ఈనాడు ఈ స్థానాన్ని అలంకరించారు. కర్నూలు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనసాగినప్పుడు రొక్కం లక్ష్మీనారాయణ దొరగారు, తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగినప్పుడు రొక్కం లక్ష్మీనారాయణగారు, తెలుగుదేశం ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చినప్పుడు తంగి సత్యనారాయణగారు, నేడు 16వ శాసనసభాధ్యక్షురాలిగా మీరు ఈ స్థానాన్ని అలంకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకి దేశంలో మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయి. ఆ పేరు ప్రతిష్ఠలు ఇనుమడింప జేయడంలో మీరు పూర్తిగా శాయశక్తులా కృషి చేస్తారని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మీరు ఉన్నత విలువలు కల్గిన కుటుంబం నుంచి వచ్చారు. మీ కుటుంబంలో మీరు మూడవ తరం శాసనసభ్యులు. మొదటి తరం మీ తాతగారైన కావలి నారాయణ రావుగారు, తండ్రి కొత్తపల్లి పున్నయ్య గారు, పినతండ్రిగారైన కొత్తపల్లి నర్సయ్యగారు. మీరు నాలుగవ వ్యక్తిగా ఆ కుటుంబం నుంచి శాసనసభకి ఎచ్చెర్ల నియోజక వర్గం నుండి ఎన్నికైనారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తమరు తొలి మహిళా మంత్రిగా పనిచేసి, ఈనాడు ఆంధ్రప్రదేశ్ శాసనసభకి తొలి మహిళా సభాపతిగా ఉన్నతమైన స్థానం అలంకరించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని
11.00 ఉ. మనవి చేస్తున్నాను. ఈ అసెంబ్లీ మీద బయట ఒక అభిప్రాయం వుంది. చిన్న పిల్లలు గొడవ చేస్తుంటే తల్లి అంటుంది. దాని గూర్చి ఈ మధ్య కార్టూన్లు మనం చూస్తున్నాము. పిల్లలు గొడవ చేస్తుంటే తల్లి అంటుంది. ''ఏరా నువ్వు మరీ అసెంబ్లీలో శాసన సభ్యుల మాదిరి అల్లరి చేస్తున్నావ్'' అని. అప్పుడు పిల్లవాడు అంటాడు ''అమ్మా దయచేసి ఆ పోలిక మాత్రం పోల్చకని'' ఇలాంటి కార్టూన్లను మనం చూస్తున్నాము. అయితే అత్యున్నత విలువలు కలిగిన ఈ సభను మనం అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లిన సందర్భాలు కూడా వున్నాయి. గ్రాడ్యుయల్‌గా మన శాసనసభ సాంక్టిటీ మీద చర్చలు ప్రారంభించారు. శాసన సభపైన వున్న విశ్వాసం మీద, శాసన సభ్యులపై వున్న నమ్మకం మీద ఈనాడు బయట చర్చలు జరుగుతున్నాయి. మనం ఏదైతే అనుకున్నామో, అది పూర్తిగా అవునని కాని, కాదని కానీ నేను అనను. కాని

బయట చర్చలు జరుగుతుండటం మాత్రం వాస్తవం. కాబట్టి 11వ శాసనసభ అయినా సరే ఒక ఉన్నతమైన సంప్రదాయాన్ని, విలువలను తమ ద్వారా పునః ప్రతిష్ఠింప బడేలా చూడాలని కోరుతున్నాను. అందుకు మీరు దోహదపడతారని, అందులో నాకు ఎలాంటి సందేహంలేదని మనవి చేసు కుంటున్నాను. అలాగే ఈనాడు ఎందరో ఎన్నో మాటలు చెప్తున్నారు. రాజకీయాలను కేవలం రాజకీయాలకే పరిమితం చేసుకున్నాము. కానీ వాస్తవిక దృక్పథంతో ప్రజలు కోరుకుంటున్న సమస్యలు ఏమిటి? వాటిని తీర్చడానికి అనుగుణంగా, ప్రజా శ్రేణులను, ప్రజా ప్రతినిధులను నడిపించడంలో మనం వైఫల్యం చెందామని చెప్పడంలో నేను వెనుకాడను. కనుక ఎక్కడయితే వైఫల్యం చెందామో అక్కడ, దానినే కేంద్ర బిందువుగా చేసుకొని పునః పరిశీలన చేసి మరల ఆ విలువలను కాపాడేలా పనిచేసి, ముందుకు వెళ్లేలా ఈ శాసన సభ తమ ఆధ్వర్యంలో దోహదపడాలని, దోహదపడుతుందని ఆశిస్తున్నాను. అలాగే ఈ వేళ మీరు మీ పేరుకు తగిన ప్రతిభను పొందారని నేను తెలియజేసుకుంటున్నాను. మీ తల్లితండ్రులు ఏమి ఆలోచించి మీకు పేరు పెట్టారోగానీ, మీరు మంచి ప్రతిభని చూపుతున్నారు. అనేక సందర్భాలలో మీ ప్రతిభను మచ్చలేకుండా నిరూపించుకున్నారు, నిలుపుకున్నారు. ఈ వేళ కూడా మీరు మీ 5 ఏళ్ళ పదవీకాలంలో మచ్చలేని ప్రతిభను చాటుకుంటారనడంలో మాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకు అంటే గడచిన 16, 17 సంవత్సరాలుగా మీరు రాజకీయంగా నిర్వహించిన పాత్ర అందుకు అద్దంలా నిలచి వుంది.

మీరు ఈ వేళ మహిళా సభాపతిగా ఎప్పుడయితే కూర్చున్నారో, అప్పుడు ఇక్కడ ఒక మంచి ఆరోగ్యకరమైన చర్చ జరిగింది. మీరు రాజీనామా చేయాలని స్వతంత్ర వ్యక్తిగా వ్యవహరించాలని అందరూ కోరుకుంటున్నారు. ఆ విధంగా మంచి ఆరోగ్యకరమైన పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి, ఒక అడుగు ముందుకు వేసి వచ్చిన దానికి లీగల్ సాంక్టిటీ, కాన్స్టిట్యూషనల్ కమిట్‌మెంట్ యిచ్చారు. దీనికి రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఒక మంచి ఒరవడిని మీచే సృష్టించబడాలనే, వారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు తప్పనిసరిగా నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. అలాగే మంచి ప్రతిపాదన తెచ్చిన ప్రతిపక్ష పార్టీలను ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను. అంతేగాక ఏదైతే తెలుగుదేశం పార్టీ, ఎన్నికలలో మాట యిచ్చిందో, ఆ మాటను మహిళలు అన్ని రంగాలలో, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్నింటిలోనూ

ముందుకు వచ్చి, వాళ్ళు సర్వస్వతంత్రులుగా అన్ని విషయాల లోనూ భాగస్వామ్యాన్ని పొందాలని, మహిళలంతా ఆ దిశగా పనిచేస్తేనే మనం నిజమైన భారతదేశాన్ని నిర్మించుకోగలమని, ఆనాడు మహాత్ములు కలలు కన్నారు. ఆ కలలు ఈనాడు రూపుదిద్దుకుంటూ, మీరు తొలిగా మహిళా స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగిందని మనవి చేస్తున్నాను. కాబట్టి లీగల్ సాంక్టిటీ ఏదైతే వుందో అందుకు గాను ఒక తీర్మానాన్ని ఈ సభలో మనం ప్రవేశపెట్టాలని, కేంద్రానికి దానిని పంపించాలని, అప్పుడు యావత్ జాతి అభినందిస్తుందని మనవి చేస్తున్నాను. ఈనాడు మీరు స్పీకరుగా ఎన్నిక కావడం ఒక మంచి సంప్రదాయానికి పునాదని నేను తెలియజేసుకుంటున్నాను. మీ విధి నిర్వహణలో భగవంతుడు మీకు సర్వశక్తులు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. అంతే కాకుండా శ్రీకాకుళం జిల్లానుంచి స్పీకరుగా ఎంపికై, ఎన్నికయిన మీకు ఈ సందర్భంగా ప్రజల తరఫున, ప్రతినిధుల తరపున ఆ జిల్లా మంత్రిగా మా హృదయపూర్వక, హార్థిక శుభాకాంక్షలను తెలియ జేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

**శ్రీ డి. నాగేందర్ :-** అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర ప్రజలు గర్వపడే విధంగా ఒక మహిళను, దళిత మహిళను ఆంధ్రప్రదేశ్‌లో అతి ఉన్నతమైన స్పీకరుగా ఎన్నుకోవడం జరిగింది. అదీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందుకుగాను ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరుపున, ప్రత్యేకంగా మా హైదరాబాదుసిటీ, జంటనగరాల ప్రజల తరపున నా హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మిమ్ములను అధ్యక్షపదవికి ఎన్నుకోవడంలో వివిధ పార్టీలు ఏకీభవించారు. అది భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటడమే.

మీరు ఎన్నికయి వచ్చినప్పుడు మొన్న మంత్రుల ప్రమాణ స్వీకార ఉత్సవంలో అందరూ కూడా మీరు సీనియర్ సభ్యులు కనుక, మహిళగానూ, సీనియర్ సభ్యురాలిగానూ, మీరు ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీ, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ ఎనీ కమ్యూనిటీ పనిచేస్తారని, అందువల్ల మీకు తప్పనిసరిగా రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం వుంటుందని అనుకోవడం జరిగింది. అయితే రెండవ రోజు పేపర్లో చూస్తే క్వశ్చన్ మార్క్ రావడం జరిగింది. మీకు స్పీకరు పదవి యిస్తున్నారు అన్నారు. నేను ఎందుకు చెపుతున్నానంటే మీరు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా వున్నప్పుడు, మీరు

పార్టీలకు అతీతంగా మా నియోజక వర్గంలో సుమారు నాలుగు కమ్యూనిటీ హాల్స్‌ను ఓపెన్ చేశారు. ఈనాడు మీరు స్పీకరుగా ఎన్నిక కావడాన్ని అందరూ హర్షిస్తున్నారు. ఒక దళిత కుటుంబానికి చెందిన దళిత మహిళ స్పీకరు హోదాను పొందితే మాకు ఎంతో ఆనందంగా వుందని వారంతా అంటున్నారు. అలాంటి పేరు సంపాదించిన మీకు ఉన్నతమైన స్థానం లభించడం మాకు ఆనందంగా వుంది. 1962 లో మీ తండ్రిగారు పున్నయ్యగారు శాసనసభ్యులుగా కాంగ్రెసు పార్టీ తరపున వున్నప్పుడు, ఆ తరువాత సంజీవరెడ్డిగారి హయాములో జిల్లా జడ్జిగా వచ్చినప్పుడు, వారు ఆ పదవికి రాజీనామా చేసి, వారు జస్టిస్‌గా ఎంతో పేరు తెచ్చుకున్నారు. అటువంటి కుటుంబంలో నుంచి వచ్చిన మీకు ఈ పదవి లభించడం చాలా సంతోషం. గతంలో కూడా మనం శాసన సభలో కలసి పనిచేశాము. గతంలో నేను తమతో కలసి ఎన్నో కమిటీలలో సభ్యుడిగా వున్నాను. మీరు మాతో కలసి వున్నప్పుడు ఒక సోదరునిగా, తమ్ముడిగా, సభ్యులందరినీ కలుపుకుని వుండేవారు. మా పార్టీ నాయకుడు శ్రీ రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లు మీ యొక్క కన్సిడర్ కాన్‌ష్యర్స్ రూలింగ్ పార్టీ మెజారిటీని పెంచడానికి కాకుండా, డెసిషన్ వైపు వుండాలని తెలియజేస్తున్నాను. అదివరకు మీరు ప్యానల్ స్పీకరుగా వున్నప్పుడు ప్రజా సమస్యల పట్ల మేము స్పందించి మాట్లాడుతూ వుంటే, సమస్యలను మీ దృష్టికి తెచ్చినప్పుడు మాకు అవకాశం యివ్వడమే కాకుండా, మంత్రులను కూడా స్పందించేలా రూలింగ్ యిచ్చేవారు. ఇప్పుడు ఆ లోతుపాతులలోకి నేను పోను. ఈ రోజు మీరు ఈ ఉన్నత స్థానాన్ని అధిష్ఠించారు. అందుకుగాను నేను నా తరఫున, నా నియోజక వర్గం ప్రజల తరఫున శుభాభినందనలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇక్కడ మనం అంతా కూడా యునానిమస్‌గా ఒక డెసిషన్‌కు రావాలి. రేపు రాబోయే ఎన్నికలలో ఎలాంటి అభ్యంతరాలు వుండకూడదు. అందువల్ల మా నాయకులు రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా తప్పకుండా ఏకీభవిస్తాము. నేను ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. ఇదే సభలో ఒక తీర్మానం చేయాలని, దానిని పాస్ చేసి యునానిమస్‌గా అందరూ ఏకీభవించి, దానిని కేంద్రానికి పంపించాలని కోరుతున్నాను. 10వ శాసనసభలో కూడా బలహీన వర్గానికి చెందిన యనమల రామకృష్ణుడుగారిని స్పీకరుగా చేశారు. మళ్లీ ఇప్పుడు 11వ శాసన సభలో దళిత కుటుంబానికి చెందిన మీరు స్పీకరుగా రావడం చాల సంతోషంగా వుంది.

11.10 ఉ. ఎంతో మంది శాసనసభ్యులు మాట్లాడేవారు ఉన్నారు కాబట్టి ఎక్కువ సమయం తీసుకోను. నేను మిమ్ములను రెండు విషయాలపై కంగ్రాట్యులేషన్సు తెలియ చేస్తున్నాను. ఒకటి రాబోయే రోజుల్లో ఎన్నికల్లో మీకు పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోనేందుకు, రెండవది మీరు పదకొండవ శాసనసభకు స్పీకరుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రొద్దుట నుంచి సాయంత్రం వరకు సభ నడుస్తున్నప్పుడు మాకు ఫలహారాలు పెట్టేవారని హోం మంత్రి గారు ఇక్కడ ఒక మాట చెప్పడం జరిగింది. ఇక్కడ ఫలహారాలు తిని బయట అమాయకులైన ప్రజలను పోలీసులచేత కొట్టించవద్దని హోంమంత్రిగారికి మనవిచేస్తున్నాను. 10 మంది నేరస్థులు తప్పించుకోవచ్చు కాని ఒక అమాయకుడిని శిక్షించే అధికారం ఎవరికీలేదని రాజ్యాంగంలో ఉన్నది. శ్రీ మాధవరెడ్డిగారు హోం మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంఘటనలు జరిగాయి. ఈ రోజు ఆ సమస్యల వలయం నుంచి మాధవరెడ్డిగారు తప్పించుకొన్నారు. ఆ సమస్యల వలయంలో శ్రీ దేవేందర్ గౌడ్ గారు చిక్కుకొన్నారు. కాబట్టి ఈ సమస్యల వలయం నుంచి వారు ఎట్లా బయటకు వస్తారో నాకు తెలియదు. రాష్ట్రంలో ఉన్నటువంటి అమాయకులైన పేద ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని చెప్పి మనవి చేస్తున్నాను. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల వారితో మీరు సహకరించి ప్రజల యొక్క సమస్యలను తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి సహకరించి మాయొక్క రెస్క్యూకు తప్పనిసరిగా రావాలని మీతో మనవిచేస్తున్నాను. మీరు ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను. మీకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మీరు పది కాలాల పాటు వుండి ఇంకా ఉన్నతమైన స్థానాల్లోకి రావాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి :-** మేడమ్ స్పీకర్ మున్ముందుగా పదకొండవ శాసన సభకు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికైనందుకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు మీకు తెలియచేస్తున్నాను. ఈ నాడు ఈ సభకు మీరు స్పీకర్‌గా ఎన్నిక కావడం మహిళాలోకానికే గర్వకారణం. రాష్ట్రం, దేశవ్యాప్తంగా ఉన్న దళితజాతుల వారికి, బలహీనవర్గాల వారికి షెడ్యూల్డు కులాల వారి అందరికీ కూడా గర్వకారణమైన విషయం అని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రధానంగా నేను సభా నాయకులు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. షెడ్యూల్డు కులాల

వారు బలహీనవర్గాల వారు. సామాజికంగా, ఆర్థికంగా, మాత్రమే బలహీనులు, ప్రతిభపరంగా సామర్థ్యపరంగా వాళ్ళు బలహీనులు కారు. అవకాశాలు కల్పించినట్లయితే ఎంతటి ఉన్నత పదవినైనా సద్వినియోగం చేసుకోగల్గుతారని ముఖ్యమంత్రిగారు భావించి మీ పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించారు. అంతేకాకుండా లోకసభలో బలహీనవర్గాలకు చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. ఈ రెండు స్థానాలు కూడా రిజర్వుడ్ స్థానాలు కావు. షెడ్యూల్డు కులాల వారు రిజర్వు స్థానాల్లో వస్తే దాని గురించి పెద్దగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ప్రతిభను గుర్తించి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా నేను ఒకవైపు అభినందిస్తూ కృతజ్ఞతలు కూడా తెలియచేస్తున్నాను. మీ తల్లిదండ్రులు చాలా గొప్ప వారు. మీ పేరు ప్రతిభా భారతి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రతిభతో కూడిన భారతదేశాన్ని నిర్మాణం చేయాలని ఆలోచన చేస్తున్నారు. అత్యంత ప్రతిభావంతులైన మీరు ఈ సభకు సభాపతి కావడం, తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టులో ఒక నాలెడ్జి సొసైటీ ఏర్పాటు చేసుకోవాలి. నాలెడ్జి సొసైటీ ద్వారానే స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆలోచిస్తున్న తరుణంలో, పాలసీలు రూపొందిస్తున్న తరుణంలో మీరు సభాపతిగా రావడం ఈ సభ ఆ దిశగా, ఈ చర్చలు ఆ దిశగా వెళ్లే విధంగా మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. మీకు అపారమైన పరిపాలనా అనుభవం వుంది. శాసన సభ వ్యవహారాల పట్ల చక్కటి అవగాహన వుంది. ఈ సభ యొక్క హుందాతనం పెరిగే విధంగా సభ్యుల యొక్క గౌరవం పెరిగే విధంగా సభలో జరుగుతున్న చర్చల సరళి ప్రతి ఒక్కరు ఫలవంతంగా చక్కటి చర్చలు చేస్తున్నారని శాసన సభపైన, శాసన సభ్యులపైన ఖర్చు పెట్టే ప్రతిపైసా సద్వినియోగం అవుతుందని భావించే విధంగా మీరు సభను నడిపించాలని నేను ప్రత్యేకంగా కోరుకొంటున్నాను. ఈ రోజు కొత్త శాసన సభలో వచ్చిన మహిళల్లో చాలా మంది కొత్త వారే ఉన్నారు. వాళ్లు అందరు కూడా చర్చల్లో ఉత్సాహకంగా పాల్గొనే విధంగా మీరు ప్రోత్సాహం కల్పించాలని నేను వారి తరఫున ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నాను. ఈ సభను అత్యంత విలువలతోకూడిన ఒక మంచిసభగా మార్చడానికి సభా విలువలను కాపాడడానికి మీరు మంచి పద్ధతులు ఈ సభలో ప్రవేశపెట్టాలని కోరుకొంటున్నాను. ఒక మహిళను సభాపతిగా పెట్టడం తెలుగుదేశం పార్టీ చేసిన ప్రయోగం, జాతియావత్తు గర్వించే విధంగా మీరు సభను నిర్వహించాలని అందరి సహాయసహకారాలు మీకు లభిస్తాయని తెలియచేస్తున్నాను. ఆ విధంగా

మీరు ప్రయత్నం చేయాలని మరొకసారి మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపు కొంటున్నాను.

**శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం-2)** :- మేడమ్ స్పీకర్, మీరు పదకొండవ శాసన సభకు స్పీకర్‌గా ఎన్నికైనారు అంటే ఇక్కడ మా మహిళా శాసన సభ్యులకే కాకుండా మొత్తం మహిళలందరికీ కూడా గర్వకారణం. ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో 27 మంది మహిళలు ఎన్నికై సంచలనం సృష్టించారు. ఆ ఎలక్షన్నుకి ఏకైవాక్యంగా స్పీకరుగా ఎన్నుకోబడ్డారు. మొట్టమొదటగా తొలి మహిళా స్పీకర్‌గా ఎన్నికై మీరు చరిత్ర సృష్టించారు. మీకు నా హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ చాలా ఆదర్శవంతమైనది. 5గురు మహిళా మంత్రులు, ఒక మహిళా స్పీకరుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, దేశంలోనే చాలా ఆదర్శవంతమైనది. ఇక మీదట అన్ని రాష్ట్రాలలో కంటే ఒక ఆదర్శవంతమైన అసెంబ్లీగా నిలుస్తుందని, ఈ సభను మీరు ఎంతో హుందాగా కండక్టు చేస్తారని మీ ప్రతిభ భారతదేశంలో అంతటా కూడా ప్రాకాలని కోరుకొంటూ మరొకసారి శుభాకాంక్షలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీమతి జి. కుతుహలమ్మ (వేపంజేరి)** :- మహిళా అధ్యక్షా, మహిళలు అందరి తరఫున మీకు శుభాభినందనలు తెలుపుకొంటున్నాను. ఈ రోజు పదకొండవ శాసనసభ, పదకొండవ నెలలో పదకొండవ తేదీన జరగడంతోబాటు ఇంకా అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు మహిళల గురించి రెండు, మూడు ప్రత్యేకతలు చెప్పారు. మహిళా శాసన సభ్యులు ఎక్కువ ఉన్నారు. మహిళా మంత్రులు ఎక్కువ ఉన్నారు. వాటిని అంగీకరిస్తున్నాను. వాటితో పాటు ఈ పదకొండవ సంఖ్య ఏ విధంగా బలంగా వుందో ఆ విధంగా ఇంకా ప్రత్యేకతలు ఉన్నాయి. ఒకటి పుత్రుడు జన్మించినప్పుడు తండ్రికి సంతోషం రాదు. పుత్రుడు మంచి కీర్తి తెచ్చుకొన్నప్పుడు సంతోషం వస్తుందని పాత ఆర్యోక్తి. కాని ఇప్పుడు పుత్రిక పుట్టినప్పుడు తల్లిదండ్రులకు మా ఇంట లక్ష్మి పుట్టిందని సంతోషం. ఈరోజు రాష్ట్రంలోనే అత్యున్నతస్థానమైన ఈ స్పీకర్ స్థానానికి మహిళ అయిన మీరు రావడం మీ తల్లిదండ్రులకు, ఈ రాష్ట్ర శాసన సభకు కూడా చాలా ఆనందంగా వున్నది.

11.20 ఉ. మీ పేరులోనే ప్రతిభ ఉంది కాబట్టి ఆ ప్రతిభతోటే ఈ సభను నిర్వహించి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్రం గురించి చెప్పాలంటే ఎవరైనా సాధారణంగా చిత్తూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లావరకు అని చెబుతారు. చిత్తూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళను స్పీకర్ పదవి ఇవ్వడం ఈ సభ ప్రత్యేకత. అదే విధంగా ముఖ్యమంత్రి మరియు ప్రతిపక్ష నాయకులు ఇద్దరూ రాయలసీమనుండే రావటం ఈ సభయొక్క మరో ప్రత్యేకత.11వ శాసనసభకు ఎన్నికైన వారిలో అత్యధికులు విద్యావంతులు, డాక్టర్లు, యాక్టర్లు, లెక్చరర్లు, లాయర్లు మరియు అనేక రంగాలలో ఉన్నతమైనవారు కావటం మనకు గర్వకారణం. సి.బి.ఐ. అఫీసర్‌గా ఉండి పదవీ విరమణ చేసిన వ్యక్తి తరువాత రాజకీయములలోకి ప్రవేశించి ఎన్నిక కావటమే కాకుండా మంత్రిపదవి కూడా పొందటం ఈ సభయొక్క ప్రత్యేకత. ఇంతవరకు ఏ రాష్ట్ర శాసనసభలో ఆ విధంగా జరగలేదు, నాకు తెలిసినంతవరకు జరగలేదు.యాక్టరుగా ఉన్నవారు ముగ్గురు ఈ శాసనసభకు ఎన్నికకావటమే కాకుండా ఈ రంగంలో ఉన్న మా చిత్తూరు జిల్లా దళిత వర్గాలకు చెందిన ఒక సోదర శాసనసభ్యుడు మంత్రిగా ఉండటం కూడా ఈ సభ ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఒక దళిత మహిళ ఇండిపెండెంట్‌గా ఎన్నిక కావటం ఈ 11వ శాసనసభ ప్రత్యేకత. అంతేకాకుండా స్పీకరుగా ఉన్నవారు ఎప్పుడూ కూడా మరలా వెంటనే శాసన సభ్యులుగా ఈ సభలో అడుగుపెట్టలేదు. అయితే గత శాసనసభకు స్పీకర్‌గా ఉండి మరలా ఈ 11వ శాసనసభకు ఎన్నికకావటమే కాకుండా శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి పదవిని గత శాసనసభ స్పీకర్ పొందటం ఈ సభ ప్రత్యేకత. ఈ శాసనసభ ప్రారంభించిన నాటినుండి ఇంతవరకు కాంగ్రెస్ కోశాధికారి పదవిని మహిళకు ఇవ్వలేదు. ఈ సారి మా కాంగ్రెస్ తరపున కోశాధికారి పదవిని ఒక మహిళకు కేటాయించడం ఈ 11వ శాసనసభ ప్రత్యేకత. సభ్యుల ఆస్తులు ప్రకటించాలనటం కూడా ఈ శాసనసభ యొక్క ప్రత్యేకత అని చెప్పవచ్చు. మా పార్టీ నాయకులు మరియు ప్రతిపక్ష నాయకులైన డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ మీ చల్లని చూపు మాపై ప్రసరింపచేయాలని కోరారు. దానికి ప్రతిగా మంత్రిగారు అప్పుడప్పుడూ మీరు కళ్ళెర్ర చేసి మీ వేడి చూపులు కూడా చూపించాలని అన్నారు. నేనైతే మహిళగా మీరు మీ లేడి చూపులు మాపై చూపుతారని ఆశిస్తున్నాను. ఆ లేడి చూపులు తల్లి చూపులుగానే ఉండాలని, జాలి చూపులుగా ఉండకూడదని మహిళందరి తరపున కోరుతున్నాను. మంత్రి

శ్రీహరి గారు చెప్పినట్లు శాసనసభలో మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని కోరుకుంటున్నాము. మన రాజ్యాంగ రచనాసారథి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగంలో నిర్దేశించిన సూత్రాలను పాటిస్తూ ప్రతిపార్టీవారూ మహిళలకు అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను గుర్తించి మహిళలు అంచలంచలుగా విద్యావంతులు అవుతున్నారు. మహిళలు అన్ని రంగాలలో ప్రవేశిస్తున్నారు. మహిళలను ప్రోత్సహించి, వారి ప్రతిభకు పట్టంకడితే వారేదైనా సాధించగలరు. ఇప్పుడు వచ్చిన పార్టీలన్నీ ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాయి. అయితే దీనికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీనే అనే విషయం మరచిపోకూడదు. ఈ సభకున్న మరొక ప్రత్యేకత ఏమంటే సి.పి.ఐ. సభ్యులెవరూ కూడా ఈ సారి శాసనసభకు ఎన్నిక కాలేదు. అన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ శాసనసభకు ఒక మహిళ ఈ రోజు స్పీకరుగా రావటం అనేది నిజంగా మహిళలకే కాదు యావత్ జాతికే గర్వకారణం. ఒక మహిళను, అది దళిత మహిళను, అదీ శ్రీకాకుళం నుండి వచ్చిన మహిళను స్పీకర్‌గా చేయటం అనేది చాలా గర్వకారణం. ఈ సందర్భంగా అధ్యక్షా నేను మీ తల్లితండ్రులను కూడా అభినందిస్తున్నాను. మీరు భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, మీకు నా శుభాభినందనలు తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

**డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)** :- అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది. ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు మొట్టమొదటిసారిగా ఒక మహిళ, అందులో ఒక దళిత కుటుంబానికి సంబంధించిన మహిళ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికకావటం, ఆ ఖ్యాతి మీకు దక్కినందుకు నిజంగా నేను హృదయపూర్వకంగా మిమ్ములను అభినందిస్తున్నాను. మొన్న జరిగిన ఎన్నికలు ద్వారా ఒక చారిత్రాత్మకమైన తీర్పును ఈ రాష్ట్రప్రజలు ఇవ్వటం జరిగింది. తద్వారా రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో భారతీయ జనతాపార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఇందులో మహిళలు ఒక ప్రధానమైన పాత్రను నిర్వహించటం
11.30 | జరిగిందని చెప్పేందుకు నిజంగా ఈ సభ ఎంతో గర్విస్తోంది. ఇంతకు
ఉ. | ముందు పేర్కొన్నట్లుగా ఈ శాసనసభలో ప్రత్యేకంగా 117 మంది సభ్యులు మొట్టమొదటి సారిగా ఎన్నిక్కయ్యారు. అందులో ఎంతోమంది మేధావులున్నారు. వివిధ రంగాలలో అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు.

ప్రజలయొక్క ఎక్స్‌పెక్టేషన్స్ ఎన్నో ఉన్నాయి. ప్రజలంతా తాము ఎన్నుకున్న నాయకులు ఏమి చేయబోతున్నారని ఎదురుచూస్తున్నారు. కొత్తగా ఎన్నికైన 117 మంది సభ్యుల్లో చాలామంది విద్యావంతులు, మేధావులు, వివిధ అంశాల్లోనిష్ణాతులు కాబట్టి మీరు వారికి సముచితమైన ప్రాధాన్యతనివ్వాలని, అదే విధంగా 11వ శాసనసభ యొక్క ఔన్నత్యాన్ని ప్రత్యేకంగా కాపాడలని, ఈ విషయంలో భారతీయ జనతా పార్టీ తన వంతు సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేస్తూ, ఈ రోజు ఈ శాసనసభకు ఒక దళిత మహిళ స్పీకర్‌గా ఎన్నిక కావడంలో భారతీయ జనతాపార్టీ పాత్ర ఎంతో ఉంది. దేశంలో ప్రధానమైన స్థానాల్లో దళితులను బి.జె.పి. నియమిస్తోంది. లోక్‌సభ స్పీకర్‌గా, మన రాష్ట్రానికి చెందిన ఒక దళితున్ని బి.జె.పి. నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, అనేక విషయాలపై చర్చలకు ప్రాధాన్యం యిస్తూ విలువైన సభా కాలాన్ని పరిరక్షిస్తూ, ప్రజలంతా సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారు కాబట్టి మీరు మీ ప్రతిభాపాటవాలతో సభయొక్క హుందాని కాపాడడంలో చురుకైన పాత్ర వహించాలని ఆశిస్తున్నాను.

రేపు జరగబోయే సమావేశాల్లో వివిధ అంశాలపై జరిగే చర్చల్లో అందరు సభ్యులు పాల్గొనడానికి అవకాశం యివ్వాలని కోరుతూ, సభా నిర్వాహణకు సంబంధించి మా పార్టీ తరపున పూర్తి సహాయసహకారాలు మీకు ఉంటాయని స్పష్టం చేస్తూ, శాసనసభ గౌరవాన్ని కాపాడతామని, సభ నియమనిబంధనలకు బద్ధులమై ఉంటామని చెబుతూ, శాసనసభ స్పీకర్‌గా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తూ, నా శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కరణం రామచంద్రరావు :-** అధ్యక్షా, శాసనసభలో అత్యున్నతమైన స్పీకర్ పదవికి మీరు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీతో, మీ కుటుంబ సభ్యులతో ఎంతో సన్నిహితంగా మెలిగే అవకాశం గత 15 ఏళ్ళుగా నాకు కలిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మంత్రిగా మీతో కలసి పనిచేసే అవకాశం నాకు కలిగింది. మన యిళ్ళు ప్రక్క ప్రక్కన ఉండటమే గాకుండా, మన క్వార్టర్స్ కూడా ప్రక్క ప్రకన్నే ఉండే అవకాశం కలిగింది. మీ తల్లిదండ్రులతో, మీ కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మెలగిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. మీరు అత్యున్నతమైన పదవికి ఏకగ్రీవంగా ఎన్నికవడం

ప్రత్యేకంగా నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీరు ఏ పదవిలో ఉన్నప్పటికీ, ఆ పదవికి న్యాయం చేకూరుస్తూ, లక్ష్య సాధనవైపు పయనించిన సందర్భాలు కోకొల్లలు.

శాసనసభ నిర్వహణ కూడా చాలా ప్రధానమైనది. మనం 21వ శతాబ్దంలోకి అడుగు పెట్టబోతున్నాం, సామాజికంగా, రాజకీయంగా ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అదే విధంగా శాసనసభ్యుల వ్యవహార శైలిలో కూడా ఎన్నో మార్పులు వస్తున్నాయి, యిటువంటి సందర్భంలో మీరు అత్యంత కీలకమైన ఈ శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఈ పదవీ బాధ్యతల నిర్వహణలో మీరు చతురతతో, మీకున్న ధీయుక్తితో సభా కార్యక్రమాలను నడపాలని, సభయొక్క హుందాతనాన్ని కాపాడాలని కోరుతున్నాను. దానికి నిదర్శనంగా యిప్పుడే మీరు హౌస్‌లో సెల్ ఫోన్లు ఉపయోగించరాదని సూచన చేశారు. సభ్యులను క్రమ శిక్షణలో నడిపించడంలో, సభ యొక్క హుందాన్ని, గౌరవాన్ని అదే విధంగా సభ్యుల హక్కులను కాపాడంలో మీకున్న అపారమైన అనుభవంతో చురుకైన పాత్ర వహించాలని కోరుతూ, దానికి కావలసిన శక్తియుక్తులు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుతున్నానను.

ముఖ్యంగా ఒక దళిత మహిళకు యింతటి అత్యున్నతమైన స్థానాన్ని అందించిన ముఖ్యమంత్రిగార్కి అభినందనలు తెలియజేస్తూ, మీరు ఆ పదవిలో రాణించాలని కోరుకుంటూ, మీకున్న అపారమైన అనుభవంతో సభా గౌరవాన్ని, హుందాన్ని కాపాడతారని ఆశిస్తూ, ఈ శాసన సభలో సంబంధిత అంశాలపై సముచితమైన నిర్ణయాలు తీసుకుంటూ, భారతదేశ చరిత్రలోనే మన శాసనసభను ఒక ఆదర్శ శాసనసభగా తీర్చిదిద్దుతారని ఆశిస్తూ, దానికి కావలసిన ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం మీకు భగవంతుడు కలిగించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీమతి కె. పుష్పలీల :-** మేడమ్ స్పీకర్‌గార్కి 11వ శాసనసభ సభాపతిగా ఎన్నికైన సందర్భంగా మా మహిళలందరి తరపున శుభాభివందనాలు తెలియ జేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు సముచితమైన స్థానం

యివ్వడం, అందులో స్పీకర్‌గా మీకు అవకాశం లభించడం మాకు చాలా సంతోషకరమైన విషయంగా చెప్పకుంటున్నాం. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళందరికీ కూడా పండగ రోజని చెప్పవచ్చు. మహిళలు రాజకీయాలకు అర్హులు కారు, వారు రాజకీయాల్లో రాణించలేరనే అపవాదు ఒకప్పుడు ఉండేది, కాని దాన్ని చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం తుడిచేసింది, మహిళలకు అవకాశం యిస్తే ఎటువంటి పదవినైనా సునాయసంగా నిర్వహించగలరని రుజువు చేశారు. దానికి మీరే ఉదాహరణ. ఆ విషయాన్ని మేము సగర్వంగా చెప్పుకుంటున్నాం. అదేవిధంగా దళితులందరి తరఫున మీకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను. రాష్ట్రంలో నేడు మహిళలపై ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. ప్రతిరోజు పేపర్లలో స్త్రీలపై జరుగుతున్న అమానుష సంఘటనల గురించి వార్తలు వస్తున్నాయి. మహిళల తరఫున మేము ఈ రోజు అసెంబ్లీలో అడుగుపెట్టాం కాబట్టి రాష్ట్ర ప్రజలు, మహిళలు మాకు ఏమి చేస్తారని వారంతా అడుగుతున్నారు. మేము అసెంబ్లీకి కొత్త వారం కాబట్టి సభలో మహిళా సమస్యలపై జరిగే చర్చల్లో ప్రత్యేకంగా మాకు అవకాశం యిచ్చినట్లయితే, మహిళా సమస్యలపై తగు రీతిలో స్పందించడానికి మీ సహాయ సహకారాలు తీసుకొంటూ మా వాదని వినిపించగలమని మనవి చేస్తున్నాను.

ఈ రోజు మీలో ఉన్న ప్రతిభాపాటవాలను గుర్తించి మీకు అత్యున్నతమైన స్పీకర్ పదవిని యిచ్చారు. మహిళందరిలో ప్రతిభాపాటవాలు మెరుగువ్వాలంటే మీలాంటి వారు మాకు ఆదర్శం కావాలి. ఒక్కప్పుడు స్త్రీలు స్టేజి మీదకు వచ్చి మాట్లాడలేని పరిస్థితి ఉండేది, కాని ఈ రోజు మహిళలు తమకు ఎటువంటి సమస్యలు వచ్చినా భయపడకుండా స్టేజీ మీదకు వచ్చి పరిష్కారం చేసుకుంటున్నారు. అలాంటి సందర్భంలో మేము ఈ శాసనసభకు వచ్చాం, మహిళా సమస్యలపై చర్చలు జరుగుతున్నప్పుడు మాకు సముచితమైన అవకాశాన్నిచ్చి మీ సహాయసహకారాలు, మీతో సంప్రదింపులు జరిపే అవకాశం యివ్వాలని కోరుకుంటూ, ఆంధ్రరాష్ట్ర మహిళలే కాకుండా యావత్ భారతదేశంలోని మహిళలు గర్వించే విధంగా మీరు అత్యున్నత పదవికి ఎన్నికైనందుకు మహిళల తరఫున మీకు శుభాభివందనాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను, ధన్యవాదాలు.

**శ్రీ కె. జానారెడ్డి (చల్వకుర్తి) :-** అధ్యక్షా, యిది చాలా సంతోషకరమైన విషయం, ఒకనాటి శాసనసభ్యురాలు ఈ అత్యున్నతమైన పీఠంపై అధిష్టించడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సందర్భంగా ఆమెకు నా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సభను హుందాగా నిష్పక్షపాతంగా, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన వేదికగా నడిపించడంలో మీ ప్రత్యేకతను చూపించాలని కోరుతున్నాను. నేను యితర విషయాల్లోకి వెళ్లడం లేదు, యింతకు ముందు ఎంతోమంది సభ్యులు మాట్లాడుతూ, చరిత్రను, రాజ్యాంగాన్ని, మీ వ్యక్తిత్వాన్ని, మీ ప్రతిభను, అసెంబ్లీ యొక్క ప్రత్యేకతను, ఆంధ్రదేశ ప్రత్యేకతను గుర్తు చేస్తూ, ఆయా వివరాలు మీకు చెప్పారు, కావున ఆ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని, వాటిని కాపాడడంలో మీ ప్రత్యేకతను చూపించాలని కోరుతున్నాను.

11.40 ఉ. అవన్నీ దృష్టిలో ఉంచుకొని వాటన్నిటికీ తార్కాణముగా అయిదు సంవత్సరాల తరువాత మీ ప్రత్యేకత అది అని చూపించడానికి వీలుగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. సభలో ప్రతిపక్షం కాని, అధికార పక్షం కాని వ్యవహరించే టటువంటి తీరు మీకు తెలియనిది కాదు లేదా సభకు తెలియనది కాదు. నేనైతే మొట్టమొదటిసారిగా ప్రతిపక్షంలో కూర్చున్నాను. అధికార పక్షంలో ఉన్నవారు రెచ్చగొట్టే విధానము కాని, నిర్లక్ష్య ధోరణి కాని అవలంబించకుండా అధికార దర్పముతో కాకుండా, ఏదో దాటవేసే పద్ధతిలో కాకుండా, ప్రజా సమస్యలపై ప్రతిస్పందిస్తున్నట్లుగా ప్రవర్తించాలి. ఆ విధముగా సభను నడిపించాలనే భావన ఆ ఛైర్‌కు ఉండాలని కోరుకుంటున్నాను. అదే విధముగా ప్రతిపక్షం నుంచి వచ్చేటటు వంటి సమస్యలను, ప్రజా సమస్యలను పరిష్కరించమని మేము ఆవేదనతో చెప్పే మాటల అవసరాన్ని, ఆలోచనను అర్థం చేసుకొని దాని పైన అధికారపక్షం స్పందించాలని కోరుకుంటున్నాను. సమస్య మీద కోపం, ప్రజల యొక్క బాధ మీద, మాట్లాడే విషయం మీద ఆవేదన ఉండాలి. ఆ ఆవేదనను బాధతో చెప్పేటువంటి స్ట్రెస్ తప్ప, వ్యతిరేక ఉద్దేశ్యముతో లేక నిర్లక్ష్య భావనతో కాదు, తమరు అధికార దర్పముతో కాని, అటు ఇటు వ్యవహరించకుండా ఉండే విధానాన్ని సభలో ఆమోదింప చేయడానికి పూర్తి ప్రతిభ కనపరచాలని నేను కోరుకుంటున్నాను. అందుకని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రత్యేకత కలిగించాలంటే, ఆ సభ

హుందాతనాన్ని సమర్థవంతంగా నడిపించే తీరులో అందరు సభ్యుల హక్కులను కాపాడుతూ, అందరని సమానముగా గౌరవిస్తూ, వారి వారి గౌరవాన్ని కాపాడే విధంగా మీరు ప్రత్యేక ప్రతిభ కనపరచాలి. అప్పుడే ప్రతిభా భారతి గారి గురించి కాని, ఆ ఫైర్ గురించి కాని చెప్పిన విషయాలన్నిటికి పరిష్కారము ఉంటుందని నేను భావిస్తున్నాను. అందుకు అవసరమైన విధంగా మీరు వ్యవహరిస్తారని ఆశిస్తూ, అందుకు మా పార్టీ తరపున సహకారం ఉంటుందని తెలియచేస్తూ, మరొకసారి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری سید سجاد: ۔ میڈم اسپیکر صاحبہ آپ ایک دلت خاتون ہیں جسے اسپیکر بنایا گیا ہے ہیں اور ہماری پارٹی آپ کو دلی مبارکباد دیتے ہیں۔ آندھرا پردیش کی تاریخ میں سب سے پہلے آج ایک دلت خاتون کو اسپیکر بنایا گیا ہے۔ تمام سیاسی پارٹیوں نے ملکر آپ کی تائید کی ہے۔ ہم آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتے ہیں کہ یہاں پر اقلیتیں بھی رہتی ہیں۔ اقلیتوں کے تعلیمی اور معاشی مسائل ہیں۔ اس پر بحث کرنے کیلئے آپ ہمیں زیادہ سے زیادہ وقت دینگی۔ اسپیکر صاحبہ آپ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ یہاں پر اردو جاننے والوں کی تعداد بالکل ختم ہوتی جا رہی ہے۔ کل ہمیں جو حلف نامہ دیا گیا اس میں کئی غلطیاں تھیں۔ کل پہلا دن تھا اسلئے توجہ نہیں دلا سکے۔ آج آپکو توجہ دلانا چاہتا ہوں کہ آپ حکومت کے علم میں یہ باتیں لائیں۔ حکومت نے اردو کو دوسری سرکاری زبان تو بنادی لیکن اس اسمبلی آفیس میں ایک اردو ٹائپ رائٹر ہے جو ۴۰ تا ۵۰ سال پرانا ہے۔ اگر ہم اردو میں کچھ ٹائپ کروانا چاہتے ہیں تو یہ کہا جاتا ہے کہ ٹائپ رائٹر ٹھیک نہیں ہے۔ چیف منسٹر صاحب تو ہائی ٹیک کی بات کرتے ہیں لیکن یہاں پر اردو کو نظر انداز کیا جا رہا ہے۔ اسمبلی میں ایک اردو کمپیوٹر خریدنے کی ضرورت ہے اور یہاں پر پورے سوالات بعد ایجنڈے اردو میں سپلائی کرنا چاہئیے۔ اسمبلی میں کوئی بھی اردو ٹرانسلیٹر نہیں ہے۔ ہمیں سمجھانے کیلئے کوئی اردو داں آفیسر بھی نہیں ہیں۔ ہمیں کوئی رہنمائی کرنیوالا نہیں ہے۔ ہم لوگ آپکو یقین دلانا چاہتے ہیں کہ ہم لوگ ضرور آپکے ساتھ ہیں۔ ہماری پارٹی کیجانب سے آپکو مکمل تعاون حاصل رہیگا۔ آپ ایک دلت خاتون اسپیکر

ہیں یہاں پر جو عورتوں پر ظلم و زیادتی ہو رہی ہے انھیں جلایا جا رہا ہے اور انھیں قتل کیا جا رہا ہے۔ ان لوگوں کے خلاف سخت سے سخت سزا دینے کی ضرورت ہے۔ حیدرآباد میں کئی مسائل ہیں۔ ان مسائل کو ہم اسمبلی میں پیش کرینگے۔ آپ ہمیں بات کرنے کیلئے زیادہ سے زیادہ وقت دینگی۔ ہم لوگ اقلیتی طبقہ سے تعلق رکھتے ہیں۔ آپ بھی اقلیتی ایک دلت طبقہ سے تعلق رکھتی ہیں۔ آپ ضرور ہمیں وقت دینگی۔ میڈم اسپیکر صاحبہ ہم آپ کو یہ بتانا چاہتے ہیں کہ برطانیہ میں ہاؤز آف کامن میں ایک لیڈی اسپیکر تھی اس نے وہاں پر ایک تاریخ بنائی تھی اسی لحاظ سے آپ بھی یہاں پر ایک تاریخ بنائیں۔ گزشتہ دنوں اسمبلی میں ایوان صرف کانگریس اور تلگودیشم پارٹیوں کا بنکر رہ گیا تھا۔ اسبار ایسا نہیں ہونا چاہئیے۔ ان پارٹیوں کے علاوہ اور دوسری اپوزیشن پارٹیاں بھی ہیں اور اسمیں آزاد پارٹیاں بھی شامل ہیں انھیں بھی وقت دینا چاہئیے تاکہ وہ بھی اپنے اپنے حلقوں کے مسائل پیش کرسکیں۔ ہندوستان میں ذات پات ایک سازش کے طور پر ہمیں الگ رکھنا چاہتی ہے۔ آپکو اور ہمکو ملکر اقلیتی طبقہ اور دلت طبقہ کو اونچا اٹھانے کی ضرورت ہے ہمیں چاہئیے کہ ملکر کام کریں۔ آپکو ہماری پارٹی کا پورا پورا تعاون حاصل رہیگا۔ مجلس اتحاد المسلمین پارٹی کا شہر حیدرآباد کے میونسپل کارپوریشن پر اقتدار تھا اسوقت ہمارے لیڈر مسٹر سلطان صلاح الدین اویسی نے مسٹر پرکاش راؤ جو دلت طبقہ سے تعلق رکھتے تھے انھیں میئر بنایا تھا۔ ہماری پارٹی ایک سیکولر پارٹی ہے پچھڑے طبقات کے لوگوں کے ساتھ مل جلکر کام کرنا چاہتی ہے۔ اگر ہم جمہوریت پر ایقان رکھتے ہیں اور ہندوستان میں جمہوریت کو باقی رکھنا چاہتے ہیں تو اقلیتی لوگوں کے ساتھ صحیح انصاف ہونا چاہئیے۔ دلتوں کے ساتھ انصاف ہونا چاہئیے۔ جس سے ہندوستان میں جمہوریت باقی رہ سکتی ہے۔ اسمبلی کے اندر اسپیکر اور منسٹرس کے چیمبرس پر اردو میں بورڈ ہونا چاہئیے۔ بدقسمتی سے کہیں بھی اردو بورڈ نظر نہیں آتے۔ اردو کو دوسری سرکاری زبان بنادی گئی لیکن اسمبلی میں ہی اردو نظر نہیں آتی۔ یہاں پر اردو اسٹاف نہیں ہے یہاں پر کوئی اردو جاننے والا نہیں ہے۔ میں آپکے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ اردو کیلئے کوئی کام کریں۔ آپکو اس باوقار اتنی بڑی سیٹ پر بٹھایا گیا ہے ہمارا آپکو پورا پورا تعاون حاصل رہیگا۔ آپ بھی ہمارا پورا پورا تعاون کریں۔ اسمبلی اور گورنمنٹ آفس میں مسلمانوں کا تناسب گرتا جا رہا ہے۔ اس تناسب میں اضافہ کی ضرورت ہے معاشی اور تعلیمی میدان میں ہم لوگ بہت پیچھے ہیں۔ اقلیتی لوگوں کو ہر شعبہ میں آگے بڑھانے کی ضرورت ہے۔ میں اور ہماری پارٹی پھر ایکبار آپکا تہہ دل سے شکریہ ادا کرتی ہے۔ آپ نے مجھے بات کرنے کا جو موقع دیا اسکا بھی شکریہ ادا کرتا ہوں۔

11.50 ఉ. శ్రీ వల్లె శోభనాద్రీశ్వరరావు:- మేడం స్పీకర్, 11వ శాసన సభకు ఏకగ్రీవంగా మీరు శాసనసభా సభాపతిగా ఎన్నిక కావడం మన ఆంధ్రప్రదేశ్ శాసన సభ చరిత్రలో ఒక నూతనాధ్యాయానికి నాంది పలికినట్లుగా అయిందని నేను ముందుగా మనవిచేస్తున్నాను. ముందుగా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో ముందు నడవాలి, అప్పుడే మన రాష్ట్ర ప్రగతి, దేశ ప్రగతి కూడా సాధ్యపడుతుందనే ఖచ్చితమైన ఆలోచనా విధానంతో ఈ రోజు అనేక రకాలైన కార్యక్రమాలను తీసుకొన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు మీరు శాసన సభాపతిగా వుండాలనే నిర్ణయం తీసుకోవడం చాలా సముచితమైన నిర్ణయం. అందుకు వారిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇప్పుడు మన రాష్ట్రంలో జరుగుతున్న అనేక కార్యక్రమాలు మన దేశంలో ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శప్రాయమైనవి. ఈ రోజున చాలా ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంది. ప్రతిపక్ష నాయకుడు ఒక మంచి సూచన చేసారు. దానికి సభా నాయకులు వెంటనే స్పందించి ఒక మంచి నిర్ణయానికి ఆమోదం తెలపడం, దానికి కేవలం మాటలతో ఆమోదం తెలపడమే కాకుండా రాజ్యాంగబద్ధంగా పీపుల్స్ రిప్రజెంటేషన్ ఆక్టులో మార్పు తేవలసిన అవసరం వుందన్నారు. దేశంలో, ఇతర రాష్ట్రాలలో కూడా ఇప్పటివరకు ఇలాంటి ఆలోచన జరగలేదు. మన శాసనసభలో ఈనాడు మనం తీసుకొన్న నిర్ణయం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు, పార్లమెంటుకు కూడా ఆదర్శప్రాయమౌతుందని నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు మిమ్ములను అత్యున్నతమైన స్థానంలో చూస్తే మన రాష్ట్రంలోని గ్రామగ్రామాన మహిళలు చాలా చైతన్యవంతంగా ముందుకు వచ్చిన పరిస్థితి ఇప్పటికే ఉంది. అక్కడ మిమ్మల్ని చూస్తూ వారంతా ఆత్మవిశ్వాసంతో, మనోధైర్యంతో, అన్ని విధాలుగా మనం అడుగు ముందుకు వేయాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లగలరని, ఆ విధంగా మన రాష్ట్రంలో మహిళా అభ్యున్నతి రాబోయే కాలంలో శరవేగంగా ముందుకు సాగుతుందని కూడా నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా మీరు గత 17 సంవత్సరాలుగా శాసనసభ్యులుగా వున్నా మీకు సుదీర్ఘమైన రాజకీయ సంబంధాలు ఉన్నాయి. మీ నాన్నగారు కొత్తపల్లి పున్నయ్యగారు ఆచార్య రంగా గారి నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తి. వారు శాసనసభ్యులుగా కూడా ఉన్నారు. అయితే న్యాయ వ్యవస్థ పట్ల, న్యాయవాద వృత్తి పట్ల, అలాగే న్యాయం పట్ల మక్కువతో స్వచ్ఛందంగా రాజకీయాలనుంచి న్యాయ వ్యవస్థలోకి వెళ్లి వారు జస్టిస్‌గా చక్కటి పేరు గాంచారు, వారు చక్కని జడ్జిమెంట్లు

కూడా ఇచ్చిన ఘనత ఉంది. అల్లాగే మీ బాబాయిగారైన నరసయ్యగారితో పాటు మేము 6వ శాసనసభలో సభ్యులుగా ఉండడం జరిగింది. శాసన సభ్యురాలిగా, మంత్రిగా, అదేవిధంగా ప్యానల్ చైర్‌పర్సన్‌గా మీకు వున్న విశేషమైన అనుభవంతో, మీకు వున్న చక్కటి అవగాహనతో ఈ సభను చాలా హుందాగా నిర్వహించగలరని ఆశిస్తున్నాం. ఈనాడు శాసన సభలో చాలా విలువైన సమయం వృథాగా పోతున్న పరిస్థితులను చూస్తున్నాం. అందుకు ప్రజలంతా చాలా బాధపడుతున్న పరిస్థితి తలపడుతున్నది. అల్లాగే శాసన సభ్యులుగా ఎన్నికైన వారు కూడా బాధపడే పరిస్థితులు జరుగుతున్నాయి. అందువల్ల ఈనాడు ప్రధానమైన విషయం ఏమిటంటే రాబోయే కాలంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి, సమయాన్ని వృథా చేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలికమైన సమస్యలను గురించి చర్చించడానికి ఉపయోగించాలి. అదేవిధంగా కాలంచెల్లిన అనేక చట్టాలు ఉన్నాయి. వాటికి తగిన సవరణలు చేసి ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం అనేక విధాలుగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను మొట్టమొదటి స్థానంలో నిలబెట్టాలి, స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోనేందుకు చట్టపరమైన మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పరిపాలనాపరమైన మార్పులకు కూడా చట్ట సవరణ తేవలసిన అవసరం ఉంది. అట్లాంటి చారిత్రాత్మకమైన చట్ట సవరణలు, నూతన చట్టాలు మీ ఆధ్వర్యంలో, నాయకత్వంలో రావాలని నేను కోరుకుంటూ, అందుకు భగవంతుడు అన్ని విధాలుగా మీకు శక్తియుక్తులను ప్రసాదించాలని కోరుతున్నాను. మీరు ఈ సభ హుందాతనాన్ని మరింత ఇనుమడింపజేసి, ఆ స్థానానికి మీరు మరింత వన్నె తీసుకురాగలరని, అందుకు భగవంతుడు మిమ్మల్ని అన్ని విధాలుగా ఆశీర్వదించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**Smt. R. Shobha:-** Madam Speaker, on the eve of you being elected as Speaker and being the first lady Speaker in the hisotry of Andhra Pradesh, I convey my hearty congratulations and greetings on behalf of women-folk of this assembly. You are the right choice to this Honourable post made by all the parties since you have profound experience in the political field.

Hats off to our Hon'ble Chief Minister who have proposed your name in the first instance. He is giving utmost importance to the upliftment of women.

Lastly, I pray the Almighty to shower His blessings in the discharge of your duties in the forthcoming sessions of the 11th Assembly as well as in your life. Thank you for giving me this opportunity.

**డా. రాగినేని ఉమ (తెనాలి) :-** మేడం స్పీకర్, ఈ రోజు ఒక శుభ దినం. ఈ 11వ శాసనసభకు మీరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం మహిళలందరికీ గర్వకారణం. అందుకు కొత్తగా వచ్చిన మహిళా శాసన సభ్యులం కూడా ఎంతో గర్విస్తున్నాం. ఈ రోజున ప్రజలంతా మనను ఎంతో నమ్మకంతో ఎన్నుకొని ఇక్కడికి పంపించారు. వారి సమస్యలను ఇక్కడ చర్చించి ఒక మంచి మార్గాన్ని చూపిస్తామన్న ఉద్దేశంతో వారు మనల్ని ఇక్కడికి పంపించారు. మేము కొత్తగా వచ్చిన శాసన సభ్యులం. ఇకపోతే ఈనాడు మీడియాద్వారా ప్రజలు ఇక్కడ జరిగే కార్యక్రమాలను చూస్తున్నారు. ఈ రోజున సభలోని సభ్యులు ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొన్నారు. అట్లాగే ఇక ముందు కూడా చారిత్రాత్మకంగా వుండే విధంగా సమావేశాలలో ఎలాంటి అలజడి జరగకుండా, మనందరం సమయాన్ని వృధా చేయకుండా ప్రజల సమస్యల్ని గురించి చర్చించుకొంటామని ఆశిస్తున్నాను. ఈనాడు ఇలాంటి పీఠం మీద ఒక మహిళ వుండడం కొత్తగా శాసనసభ్యురాళ్లమైన మా అందరికీ ఎంతో గర్వకారణంగా ఉంది. ఇది మాకు ఎంతో మనోధైర్యాన్ని ఇస్తుంది, ఇది రాష్ట్ర మహిళందరూ గర్వించే విషయం. ఈ సందర్భంలో మీకు నా శుభాభినందనలు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు, శుభాశిస్సులు తెలియజేస్తున్నాను.

11.50 ఉ. **శ్రీమతి కె. సురేఖ (గాయంపేట):-** అధ్యక్షా, 11వ శాసన సభ ఈరోజు మిమ్మల్ని స్పీకర్‌గా ఎన్నుకొన్నందుకు ఒక శాసనసభ్యురాలిగా మొదట నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇక మన భారతదేశానికి ఒక ప్రత్యేకత ఉంది. అది ఏమిటంటే ప్రపంచంలోని ఏ దేశాలైనా భారత దేశ మహిళను ఒక ఆదర్శ మహిళగా ఉదహరించుకొని మాట్లాడే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఈ భారతదేశంలో ఒక మహిళగా జన్మించడం నిజంగా మన అదృష్టం.

ఆదర్శ భారతదేశ మహిళను చూడగానే రెండు చేతులు జోడించి దండాలు పెట్టాలనే ఆలోచన ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. అలాంటి నిండుదనం మీలో ఉందని నేను ఘంటాపథంగా చెప్పగలను. మీ శక్తియుక్తుల గురించి, మీ కుటుంబం గురించి ఇప్పటివరకు మాట్లాడిన పెద్దలంతా సవివరంగా చెప్పడం జరిగింది. ఆ శక్తితో మీరు 11వ శాసనసభను ఆదర్శవంతమైన సభగా తీర్చిదిద్దుతారన్న నమ్మకం నాకు ఉంది. ప్రజల సమస్యల విషయానికి వచ్చినప్పుడు అధికార పార్టీ కంటే కూడా ఎక్కువగా స్పందించవలసిన బాధ్యత మాపై ఉంది. ప్రజల సమస్యలను మీ దృష్టికి తీసుకు రావడంలో వారధులం మేమైతే ఆ సమస్యలను పరిష్కరించడానికి అధికార పార్టీకి వారధిగా నిలువవలసిన వారు మీరు. అధికార పార్టీవారు ఏ నిర్ణయాలు తీసుకొన్నా దానివల్ల ప్రజలు ఏ మేరకు నష్టపోతారన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చే ప్రధాన బాధ్యత మా మీద ఉంది.

12.00 మ. బీదలకు ప్రతికూలంగా నడుస్తున్న రోజులు పోయి, యీ రోజు వారికి అనుగుణంగా జీవోలు వస్తున్నాయి. అటువంటి వాటి వల్ల ప్రజలు ఎంతో నష్టపోయే అవకాశం వుంది. అటువంటి వాటికి అడ్డు పడవలసిన బాధ్యత వుంది. మీరు తప్పనిసరిగా 11వ శాసనసభను ఒక సమర్థవంతమైన శాసనసభగా తీర్చిదిద్దుతారని, ప్రజల సమస్యలను, వారి హక్కులకు గాని, జీవనానికి గాని భంగం కలుగవిధంగా మేము పోరాడినప్పుడు పార్టీలకు అతీతంగా మీరు సహకరిస్తారని, సహకరించే శక్తిని భగవంతుడు మీకు ఇవ్వాలని, మీ యొక్క సహకారాన్ని కూడా మీరు అందించాలని, అందిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):-** అధ్యక్షా, 11వ శాసనసభకు మీరు శాసనసభాపతిగా ఎన్నికకావడం చాలా సంతోషమైన విషయం. ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించినటువంటి మా నాయకులు డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిగారికి వారు కృతజ్ఞతలు తెలియచేయాలి. గతంలో శాసనసభ్యురాలుగా, మంత్రిణిగా, ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా కూడా వున్నఅనుభవం మీకు వుంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షపార్టీ లలో వుండేవారికి ఎక్కువగా అవకాశం కల్పించ వలసిన బాధ్యత ఆ స్థానంలో వున్న మీకు వుంది అని భావిస్తున్నాను. నిష్పక్షపాతంగా ఒకింత ముఖ్యంగా, ప్రతిపక్షం వైపు చూడవలసిన అవసరం వుంది. అధికార పార్టీకి

సంబంధించినటువంటి శాసనసభ్యులు ప్రభుత్వానికి సంబంధించి తప్పుడు నిర్ణయాలు అవకతవకల మీద మాట్లాడేటువంటి అవకాశం కల్పించినా వారు మాట్లాడరు. పార్టీ తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజాసమస్యల మీద వారు ఇక్కడ ప్రతిస్పందించలేరు. మీకు తెలుసు. ప్రజాసమస్యలు, ప్రజా వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటే వాటిపై అంతా మాట్లాడలేరు. ఆర్టీసి బస్సు ఛార్జీలు పెంచడం జరిగింది - దానిపై సభలో వుండే అధికార పక్ష సభ్యులు ప్రతిస్పందించలేరు. ప్రజలమీద పడే భారం, ప్రయాణీకుల మీద పడే భారంపై స్పందించవలసిన అవసరం వుంది. మీరు స్పందించలేరు. చెప్పలేరు. అదే ప్రతిపక్షం, మేము అయితే ప్రతిస్పందించగలము. అదే విధంగా షైన్స్ టెండర్సు కుంభకోణంలో అవకతవకలు జరిగాయి. స్పందించేందుకు మాకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరుచున్నాను. ఇదే కాదు మా హక్కులు రక్షించవలసిన బాధ్యత వుంది. ప్రతిపక్షం బాధ్యత ప్రజాస్వామ్యంలో ఎక్కువగా వుంటుంది. అందుకు మాకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరుచున్నాను. మా హక్కులు భంగం కాకుండా సూచనలు యిచ్చి రక్షించాలి అని మీకు నేను మనవి చేస్తున్నాను. అందుకు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఎక్కువ అవకాశం యివ్వవలసిన అవసరం వుంది. శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారు సూచించిన విధంగా స్పీకరుగారు ఎన్నికైన తరువాత పార్టీలకు రాజీనామా చేసి నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి రాజీనామా చేయాలని మీకు మనవి చేస్తున్నాను. ఆ సూచనను అందరు కూడా ఒప్పుకున్నారు. అందరు కూడా సహకరించారు. దానికి అనుగుణంగా వ్యవహరిస్తారని భావిస్తున్నాను. అందుకు ముఖ్యమంత్రిగారు సూచించిన దాని మీద ఒప్పుకోవడం జరిగింది. పోటీ పెట్టమని మా పార్టీ చెప్పింది. కాబట్టి మీరు యికముందు నిష్పక్షపాతంగా ఒకింత మా వైపు మొగ్గు చూపించాలి. గతంలో నిర్వహించిన శాసనసభాపతులకంటె మీరు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ మీ నుంచి సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

**Sri K.R. Suresh Reddy (Balakonda):-** Madam Speaker, on behalf of myself and also on behalf of our Party I congratulate you for being elected unanimously as Speaker of this august House. Soon after you occupied the Chair, a fundamental issue was raised by our Leader and the same was also approved by the Leader of the House. If it turns out to be true it will definitely go a long way and strengthen the fabric of democracy

You come from a very illustrious family. Your father is a highly accomplished person. Your experience in this House is very wide and keeping this in view when the Hon'ble Minister for Legislative Affairs came to Congress Party Office and suggested your name, our Leader immediately agreed because he was confident of your competence. We are very sure that we will see lot of changes under your leadership in the coming days. We have seen reforms initiated in earlier Assembly. We hope that the initiated reforms shall continue because you are well aware that we have been seeing over the years that the accountability of the Government to the House is declining. If we look at the reports of the various Committees and the assurances given in the House earlier, they are still pending. I am sure under your leadership, proper action would be taken.

As regards the questioin of Members' coming to the podium.No Member shall normally come to the podium. It is only when the Government was rigid on the problems raised that a Member comes to the podium to highlight the issue and attract the attention of the Government. I am sure, in the coming days a system would be evolved whereby the assurances given in this House would be fulfilled so that the Members would not come to the podium.

Madam you know that in the recent past let of changes have taken place and in the coming days we expect still further changes in this august House. You being a Member from backward area. I am sure, will encourage discussions on the development of backward areas and ensure that the backward areas are not deprived of their due share.

Finally, I once again congratulate you and also hope that you will prove to be Andhra Pradesh Millennium Lady.

12.10 మ. **శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి):-** అధ్యక్షా, ఈ 11వ శాసన సభకు అన్ని పార్టీల వారు మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మీ పేరును ప్రతిపాదించడం, అందుకు మా పార్టీ నాయకులు రాజశేఖర రెడ్డిగారు, మా సభ్యులు అందరూ కూడా కో ఆపరేట్ చేసి, స్వీకరుంగా మిమ్మల్ని ఎన్నుకోవడం చాలా సంతోషకరమైన విషయం.

మీకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియచేస్తున్నాను. ఒకటి నాకు చాలా సంతోషకరమైన విషయం. అది ఏమిటంటే, మీ కుటుంబానికి, మా కుటుంబానికి, మీ తండ్రిగారికి, మా తండ్రిగారికి చాలా అవినాభవ సంబంధం ఉంది. మీ తండ్రి పున్నయ్యగారు కాంగ్రెస్ వాది. వారు, మా తండ్రిగారు, ఇద్దరూ కూడా గర్వించదగిన విషయం ఆచార్య రంగా గారికి ప్రియ శిష్యులు. మీ పేరుకు, మాకు కూడా అవినాభావ సంబంధం ఉంది. మీరు పుట్టినప్పుడు మీ నాన్నగారు మా తండ్రిగారిని పేరు పెట్టమని సూచించారట. అప్పుడు రంగా గారి భార్య భారతీదేవి రంగారు అంటే మీ తండ్రిగారికి చాలా గౌరవం. వారి పేరు వచ్చేటట్లుగా మీకు ప్రతిభా భారతి అని పేరు పెట్టడం జరిగింది. ఈ విషయం మా తండ్రిగారు చెబితే విన్నాను. ఆ పేరును మీరు సార్థకం చేసుకొని ఈనాడు అంచెలంచెలుగా ఎదిగి, మీరు స్పీకర్ స్థానానికి రావడం చాలా సంతోషకరం. **1989** నుంచి **1994** వరకూ మీరు, మేము అందరం కలిసి మహిళా సమస్యల విషయంలో పార్టీలకు అతీతంగా స్పీకర్ వద్దకు వెళ్ళి 'మాకు సమయం ఇవ్వాలి' అని అడిగి తీసుకొని మహిళా సమస్యలను చర్చించేవారము. అప్పుడు మీరు ప్రతిపక్షంలో ఉన్నారు, మేము అధికార పక్షంలో ఉన్నాము. మీరు స్పీకర్ కావడం మాకు సంతోషకరం. ఆ విషయాన్ని గుర్తు చేసుకుని ఇక మీదట మహిళా సమస్యల గురించి ప్రత్యేకంగా మహిళలకు ఒక గంట సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ రోజు మహిళలకు ఇస్తున్న ప్రాముఖ్యత గురించి చాలా చక్కగా చెప్పారు. మాకు చాలా సంతోషం. కానీ మహిళలు అంటే తెలుగుదేశం పార్టీలోనే కాదు, కాంగ్రెస్ పార్టీలోను ఉన్నారు. అందరూ కూడా రాజకీయంగా ఎదగవలసిన వారే. మీ ద్వారా కోరేదేమంటే ఏ పార్టీ నుంచి మహిళలు పోటీ చేసినా, ఎన్నికలు జరిగేటప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, మీకు శుభాభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

**శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)**:- అధ్యక్షా, ఈ 11 వ శాసన సభలో అత్యున్నత స్థానానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మిమ్మల్ని ప్రతిపాదించడం, అన్ని పార్టీల నాయకులు అందుకు ఏకగ్రీవంగా ఆమోదించడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉంది. అంతకంటే ఆ జిల్లా వారం

కనుక మాకు ఇంకా ఎక్కువ ఆనందంగా ఉంది. ఆంధ్ర రాష్ట్రం అక్షర క్రమంలోనే కాకుండా, అన్ని రంగాలలోను ముందడుగు వేస్తుందని అనే దానికి ఇది నాంది ప్రస్తావన అని తెలియచేస్తున్నాను. అదే సందర్భంలో సరైన సమయంలో, సరైన చర్య అని తెలియచేస్తున్నాను. ఈ భారత దేశంలో చట్టసభలలో స్త్రీలకు ప్రాతినిధ్యం ఉండాలని, రిజర్వేషన్ ఉండాలనే అభిప్రాయం చాలా గట్టిగా వినిపిస్తున్నది. ఈ సందర్భంలో మహిళలు ఆందోళన చేసి, లోకల్ బాడీస్‌లోనే కాకుండా చట్టసభలలో కూడా తగుతు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఉద్దేశించిన తరువాత లోక్‌సభలో ఈ బిల్లును ప్రతిపాదిస్తున్న సందర్భంలో, మీరు స్పీకర్ కావడం ఆడవారికి ఆత్మవిశ్వాసంగా ఉంటుంది, తాము అనుకున్న రిజర్వేషన్ విధానాన్ని సాధిస్తామనే దానికి నాంది ప్రస్తావనగా ఉంటుందని తెలియచేస్తున్నాను. నేను చదువుకునే రోజులలో మా ప్రొఫెసర్ ఒక విషయం చెప్పేవారు. Opportunities will be given by God. Only competent persons can prove good.

అది ఈనాడు పూర్తి స్థాయిలో నిజమయిందని తెలియచేస్తున్నాను. మేము అప్పటికే శ్రీకాకుళం జిల్లాలో రాజకీయాలలో ఉంటేవారము. మీరు యూనివర్సిటీలో చదువుకునేవారు. మంచి ఉన్నత కుటుంబంలో ఉండి, చదువుకున్న మీకు తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్. టి. రామారావుగారు ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు టికెట్ ఇస్తే, మేము అనుకున్నాము - ఒక ఉన్నత కుటుంబం నుండి, బాగా చదువుకున్న కుటుంబం నుంచి వచ్చిన స్త్రీ రాజకీయాలలో నిలదొక్కుకోగలదా, లేదా అనేది ఆనాడు చర్చనీయాంశమైనది. అత్యధిక మెజారిటీతో మీరు గెలిచారు. వెంటనే మంత్రిపదవి ఇచ్చినప్పుడు కూడా శ్రీకాకుళం జిల్లాలో చర్చనీయాంశమైనది. అయినప్పటికీ, ఉన్నత సాంప్రదాయలు గల కుటుంబంలో పుట్టడం వల్ల, ఆ విలువలకు నష్టం వాటిల్లకుండా, మీరు విద్యావంతులు కనుక రేషనాలిజంతో పని చేశారు. అయిదు సార్లు గెలవడమే కాకుండా, స్త్రీ జాతికే ఒక నమ్మకం కలిగించే విధంగా ఈనాడు ఈ స్థానాన్ని మీరు పొందడం చాలా ఆనందకరమైన విషయం. ఈ సారి ఎన్నికలలో చాలా మంది స్త్రీలకు టికెట్స్ ఇచ్చారు. వారిలో చాలా మంది గెలిచారు. అయిదుగురు స్త్రీలు మంత్రులు అయ్యారు. అయినప్పుడు మేము అనుకున్నాము - వారిలో కూడా మునుముందు ఆత్మవిశ్వాసం పెరిగి, ప్రతిభా భారతి గారు చక్కగా చదువుకుని రాజకీయాలకు వచ్చారు. మంత్రి అయ్యారు. స్పీకర్ అయ్యారు. మేము కూడా ఆ రకంగా ఎదగాలి. వారు సక్సెస్ అయినట్లు మేము ఎందుకు కాలేము. అనుకునే ఒక విధానానికి నాంది ప్రస్తావన కావడం.

వారిలో ఆత్మవిశ్వాసం కలగడానికి ఇది ఉదాహరణగా నిలిచింది. నేను ఇక్కడకు వచ్చి 15 సంవత్సరాలయింది. ఈ రోజున చాలా లైవ్లీగా డిస్కషన్ జరిగింది. నాకు చాలా సంతోషంగా ఉంది. రాజశేఖరరెడ్డిగారు ఒక ప్రతిపాదన చేశారు. మీరు పార్టీకి రాజీనామా చేస్తే మంచిదని అన్నారు. మేము చదువుకునేటప్పుడు మాకు తెలిసిన విషయం ఏమంటే పార్టీకి రిజిగ్నేషన్ ఇచ్చి, ఇండిపెండెంట్‌గా వ్యవహరిస్తే, క్వాజీ జ్యుడిషియల్గా యాక్ట్ చేయాల్సి ఉంటుంది కనుక సరైన నమ్మకం కలిగించే అవసరం ఉంటుంది కనుక, ఆ విధంగా చేస్తే మంచిదని అంటే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తనకు రిఫార్మ్స్ అంటే ఊపిరి అనీ, రిఫార్మ్స్ విషయంలో ఎటువంటి సూచనలు చేసినా, తప్పకుండా పాటిస్తాము అనే నిర్వచనానికి నిలబడి ఉంటామని, అయితే ఎన్నికలు లేకుండా చేద్దాము అనే ఉద్దేశం చెప్పారు. ఆ రకంగా బ్రిటిష్ సాంప్రదాయాన్ని ఇంప్లిమెంట్ చేయడం చాలా సంతోషించే విషయం. ఐడియలిజం ఉండవచ్చు. కానీ అది రియాలిటీ కావాలంటే చట్టబద్ధత ఉండాలి. రాజ్యాంగంలో ఐడియలిస్టిక్ ఒపీనియన్స్ ఉన్నాయి. మనకు డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఉన్నాయి. ఫండమెంటల్ రైట్స్ ఉన్నాయి. Fundamental rights are enforceable whereas Directive Principles are not enforceable in a court of law. ఇది తెలియనిది కాదు, డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో ఐడియలిస్టిక్ ప్రిన్సిపుల్స్ పెట్టుకుని, అందరికీ ఉద్యోగావకాశాలు, ఆడ, మగ అనే వివక్షత లేకుండా ఉండాలనేది ఉంది. అందరికీ సమానావకాశాలు ఉండాలి అనేది ఉంది. ఐడియలిజం డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో పెట్టకోడానికి కారణం కోర్టులు ఎన్‌ఫోర్స్ చెయ్యలేకపోవచ్చు. కానీ గవర్నమెంట్ చెయ్యవచ్చు. మనం అంత అభివృద్ధి కాలేదు కనుక క్రమక్రమంగా, ఇది బాధ్యతగా పెట్టి, ఇంప్లిమెంట్ చెయ్యాలి అనే ఉద్దేశ్యంతో చేసిన విధానం. రాజశేఖర రెడ్డిగారు నవ్వుతున్నారు. కాన్స్టిట్యూషన్‌లో, పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్ట్‌లో ఖచ్చితంగా మార్పు తేవాలి. బి.జె.పి. సోదరులు ఉన్నారు. వారు కూడా తప్పకుండా సహకరిస్తారని నా అభిప్రాయం. రిఫార్మ్స్‌కు పోవలసిన రోజులు, రిఫార్మ్స్‌కు పోకుండా, వెనుకబడినతనంతో ఉంటే, ప్రజలు హర్షించరు. రిఫార్మ్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ అక్షరక్రమములోనే కాకుండా, అన్ని రంగాలలో కూడా ముందుకు పోయిందనేది కనిపించడానికి ఇప్పుడు ఈ శాసన సభలోనే రెజల్యూషన్ ఎట్లా పెడితే బాగుంటుందనేది చూసి, ఈ విషయంలో ముందుకు పోవాలి. కాంపిటీటివ్‌పర్సన్‌గా ప్రూఫ్ కావాలి అనేది నా అభిప్రాయం. స్త్రీలను కోరుతున్నాను. ఖచ్చితంగా రిజర్వేషన్ తీసుకోండి. అవసరమైతే పురుషులం అన్ని త్యాగాలు చెయ్యడానికి సిద్ధం. ప్రతిభా భారతిగారిని స్ఫూర్తిగా తీసుకోవాలి. కాంపిటీటివ్ స్ఫూర్తితో ఉండాలని కోరుతున్నాను. స్వర్ణాంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేద్దాము. దీనికి హ్యూమన్ రిసోర్సెస్

మొబిలైజేషన్ అవసరమని ఇంటర్నేషనల్‌గా ఒప్పుకున్నదే. 50 శాతంగా గల స్త్రీలకు హ్యూమన్ రిసోర్సెస్ రిజర్వేషన్ ఉపయోగించే అవసరం ఉంది. తప్పనిసరిగా అందరం మంచి మనసుతో ముందు ముందు స్త్రీల కోసం ఏ త్యాగమయినా చెయ్యడానికి సిద్ధమని మనవి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

12.20 మ. **డి. శివరామరాజు :-** అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఆలోచనపరంగా కొత్త వరవడితో కొత్త పుంతలు తొక్కుతున్న సందర్భంగా ఈ సభకు ఒక మహిళ స్పీకర్‌గా ఉండాలనే ఆలోచన వల్లే తమరు ఈనాడు అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు. 'పువ్వు పుట్టగానే పరిమళం వెదజల్లుతుంది' అనే సామెత నిక్కచ్చిగా మీకు దక్కుతుంది. కారణం ఏమంటే స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు వారు వారి మొదటి ప్రభుత్వంలో మిమ్ములను మంత్రిగా నియమించుకున్న సందర్భం ఉంది. మీరు ఆ మంత్రి హోదాలో కౌన్సిల్‌కు వచ్చేవారు. ఆనాటి కౌన్సిల్‌లో మీరు అవలంభిస్తున్న తీరు, కంచుకంఠంతో సమాధానాలు చెప్పేవారు. మేము ఆనాడు ప్రతిపక్ష సభ్యులుగా ఉండేవారం. ఈ అమ్మాయికి మైకు అక్కర్లేదు. సమాధానాలు అనుకున్నట్లుగా తప్పో, ఒప్పో కఠినంగా చెబుతుంది. అని మేము భావించాము. ఆనాడు ఛైర్మన్‌గా ముకసిర్‌షా గారు ఉండేవారు. వన్ ఆఫ్ ది బెస్ట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఇన్ ఇండియా. వారి అధ్యక్షతలో మీరు మంత్రిగా వ్యవహరించిన తీరు చూసి మా ప్రతిపక్ష సభ్యులంతా ఈ అమ్మాయికి సహకరించాలని అనుకొని ఆనాడు మీకు తోడ్పాటు ఇచ్చాము. మీ వ్యక్తిత్వం, మీ నడవడిక, మీకు ఉన్న ఈ అభివృద్ధి ఆలోచనల వలన మిమ్ములను ఇవ్వాళ తెలుగు దేశం పార్టీ ఈ స్థానానికి నిర్ణయించింది. ఏ రైట్ పర్సన్ ఇన్ ది రైట్ చైర్. మేము చాలా సంతోషిస్తున్నాము. మహిళలకు 33 స్థానాలు ఇవ్వాలని మేము అంటే మేము అని పరుగులెత్తుతున్న సమయంలో ఒక మహిళ స్పీకర్‌గా రావడం జరిగింది. అన్ని పక్షాల వారు, మేమంతా కూడ సహకరించినప్పుడే ఈ సభా గౌరవం పెరుగుతుంది. ప్రజలు హర్షించేట్లుగా నడపగలరు. అదే పద్ధతిలో సభా నాయకుడు, ప్రతిపక్ష నాయకులు మిమ్ములను రాజీనామా ఇవ్వాలని అన్నప్పుడు అది మంచి సంప్రదాయం అవుతుందని వారికి వచ్చిన ఆలోచనకు, రేపు ఏ పార్టీ వారు పోడియం వద్దకు వెళ్లకూడదని బి.జె.పి వారు చెప్పినప్పుడు దీనికి కూడ ఒక రిజల్యూషన్ పాస్ చేయాలనే ఆలోచన ఉంటే తప్పకుండా ఈ సభ బ్రహ్మాండంగా వుంటుంది.

రాజశేఖర రెడ్డి గారి కన్నా ముందు పి. జనార్ధన్ రెడ్డి గారు ఉండేవారు. ఇవ్వాళ సభ చాలా బాగుందని ఇందాక అశోకగజపతి రాజు గారు సర్టిఫై చేశారు. తప్పొప్పులు

చెప్పడం ప్రతిపక్షం వారి యొక్క ధర్మం. కాని పోడియం వద్దకు వెళ్లి సీన్ క్రియేట్ చేయడం వల్ల పేరు రాదు. మైకుల దగ్గర ఉండే మీ వాదనను ప్రభుత్వానికి వినిపించి అటాక్ చేయండి. అప్పుడు ప్రజలు హర్షిస్తారు. సభకు, మనకు గౌరవం వచ్చే విధంగా ఉంటుంది. దానిని కూడా ఒకసారి ఆలోచన చేయువలసిందిగా మనవి చేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి)** :- అధ్యక్షా, ఈ 11వ శాసన సభలో ఒక మహిళా స్పీకర్‌గా మీ ఎన్నిక మా నాయకులు చంద్రబాబు నాయుడు గారిచే ప్రతిపాదించబడి, అన్ని ప్రతిపక్ష పార్టీలు హుందాగా, ఏకగ్రీవంగా ఆమోదించబడి ఎన్నిక కావడం చరిత్రాత్మకమైన నిర్ణయం. నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు సంప్రదాయమైన, ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చారు. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మీ తాతగారు కావలి నారాయణగారు శాసన సభ్యులుగా ఆ తరువాత పెద్ద నాన్నగారు కొత్తపల్లి నర్సయ్య గారు శాసనసభ్యులుగా చాలా సార్లు ఉన్నారు. ఆ తరువాత మీ తండ్రి పున్నయ్య గారు చీపురుపల్లి నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా ఉండి, జడ్జిగా నియమించబడి న్యాయ వ్యవస్థకే గర్వకారణమైన సంప్రదాయాన్ని సృష్టించిన వ్యక్తి. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన మీరు మీ రాజకీయ ప్రవేశం ఒక విచిత్రంగా, ఒక ధైర్యంగా జరిగింది. 1982 లో ఇప్పుడు మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎచ్చెర్ల నియోజక వర్గం విషయం అందరికి తెలిసినదే. ఆ రోజు చెప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆ నియోజక వర్గం నుంచి పోటీ పెడుతుందా అని. ఆ నియోజక వర్గంలో ఒక సంప్రదాయం ఉండేది. ఒక పరిపాలన ఉండేది. మీ అందరికీ తెలుసు. ఆ రావణాసురుడి పరిపాలనలో వోటు వేయడానికి అవకాశం ఉండేది కాదు. ఏజెంట్లను పెట్టడానికి ఆస్కారం ఉండేది కాదు. అలాంటి టైంలో మీకు తెలుసు - తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు ఎవరిని పోటీ పెట్టాలి, ఎవరు ముందుకు వస్తారు అని ఎదురు చూసిన పరిస్థితిలో మీరు ధైర్యంగా ముందుకు రావడం జరిగింది. ఆ రోజున నేను కూడా ఉన్నాను. ఆయన మిమ్ములను ఇంటర్‌వ్యూ చేసినప్పుడు ఒక మాట అడగడం జరిగింది. ఆయన మీరు చాలా చిన్నపిల్లలు. ఆ నియోజక వర్గం పరిస్థితి మీకు తెలుసు. మీకు టికెట్ ఇస్తే మీ కుటుంబం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరయినా పోటీ చేయవచ్చు. అప్పుడు మీరు ఏమిటి అని అడిగితే మీరు ఒక్కటే చెప్పారు. నాకు పెళ్లి అయిన తరువాత, నేను నా కుటుంబం కూడ ఎప్పుడు ఎవరి పార్టీలో ఉంటే ఆ పార్టీకే విశ్వాసంగా ఉంటున్నారు. మీరు ఆశీర్వదిస్తే మీ నాయకత్వంలో మీ పార్టీకే విశ్వాసంగా ఉంటాను.

లేదా మా కుటుంబం నుంచి ఎవరు నిలబడినా నేను ధైర్యంగా నిలబడి పోటీ చేస్తాను. మీకు విశ్వాసంగా ఉంటాను అని చెప్పారు. ఆ ఒక్క మాటలతో మీకు బి ఫారమ్ ఇచ్చి పంపించడం జరిగింది. ఒక చరిత్రాత్మకమైన విజయం. ఆ రోజు మొట్టమొదటి సారిగా సుమారు **25** వేల పైన వోట్ల మెజారిటీతో ఎచ్చెర్ల నియోజక వర్గం నుంచి గెలవడం జరిగింది. ఆ రోజు నుంచి ఈ రోజుకు అయిదు సార్లు వరుసగా గెలిచారు. అక్కడ ఉన్న ప్రజలకు ఎంతో ఆత్మీయులుగా అయ్యారు. ఎందుకంటే నా నియోజక వర్గంలోని నాలుగు మండలాలు మీ నియోజక వర్గానికి సరిహద్దులో ఉన్నాయి. ప్రతి వారు ఆప్యాయంగా అక్కా అని పిలిపించుకునే స్థాయికి ఎదిగారనే దానిలో ఏ రకమైన సందేహం లేదని మనవి చేస్తున్నాను.

అలాగే తల్లిదండ్రులకు పిల్లలు కీర్తి సంపాదిస్తే ఎప్పుడు సంతోషంగా ఉంటుందంటే - నిన్నటి వరకు మీరు కొత్తపల్లి పున్నయ్య గారి కుమార్తె ప్రతిభా భారతిగా ఉండి ఇవ్వాళ ప్రతిభా భారతి తండ్రి పున్నయ్య గారు అనే స్థాయికి ఎదిగి ఆ తల్లిదండ్రులకు ఆనందం

12.30 మ. చేకూర్చానడంలో ఏ రకమైన సందేహం లేదని మీకు మనవి చేసుకుంటున్నాను. అలాగే తమరు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు అయినందులకు ప్రత్యేకంగా మాకు ఎంతో సంతోషంగా వున్నది. ఈ సభ తాలూకు గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడంలోను, పెంచుతారని అనడంలోను ఏలాంటి సందేహం లేదు. ఎందుకంటే అధికార పక్షంలో వున్న సాధకబాధకాలు కానీ, అనుభవాలు కానీ, అలాగే ప్రతిపక్షంలో వున్న సాధకబాధకాలు కానీ, అనుభవాలు కానీ తమరు చవిచూడడం జరిగింది. ఈ పరిస్థితులలో స్పీకర్ స్థానానికి అత్యున్నతమైన గౌరవాన్ని తీసుకువస్తారని మనవి చేసుకుంటూ తమ ప్రతిభను భారతదేశంలో ఇనుమడింప చేయాలని ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ప్రత్యేకంగా మరొకసారి తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎం. నరసింహులు (ఆలేర్) :-** అధ్యక్షా, ప్రతిభా భారతిగారు స్పీకరు అవుతున్నారనే విషయం తెలిసినప్పటి నుంచీ ఆనందంతో ఉప్పొంగి పోయాను. అయిదుసార్లు ఈ శాసన సభకు ఎన్నిక అయిన దళిత శాసన సభ్యులుగా తమరు, నేను వున్నాము. **1983** వ సంవత్సరం నుంచీ ఇద్దరం కూడా మంత్రులుగానే వున్నాము. అంతే కాదు గదా ప్రత్యేకంగా రాజకీయాలలో ఏ సమస్యలు వచ్చినా ఎన్నోసార్లు చర్చించుకున్న ఒక సోదరుడిగా ప్రత్యేకంగా తమరిని అభినందిస్తున్నాను. ఒక మహిళా శాసన

సభ్యురాలిగానే కాదు, ఒక దళిత శాసన సభ్యురాలిగా తమరు శాసన సభ స్పీకర్ కావడం ముఖ్యంగా దళిత జాతి అంతా ఇవాళ ఎంతో సంతోషంగా వున్నదని నేను భావిస్తూ వారి తరఫున కూడా తమరికి మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఏదయినా పదవిలో మనం వ్యవహరించిన తీరునుబట్టి ఖచ్చితంగా మనకు అవకాశాలు వస్తాయి. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత కూడా ముఖ్యంగా దళిత వర్గాలకు, పేద వర్గాలకు సంబంధించిన శాసన సభ్యులముగా ముఖ్యంగా అత్యున్నత స్థాయితో వున్న తమరి మీద అధిక బాధ్యత వున్నదని నేను భావిస్తున్నాను. ఇకపోతే ఏకగ్రీవంగా తమరు ఎన్నిక అయ్యారు. ముఖ్యమంత్రిగారు తమరి పేరు ప్రతిపాదించడం, మా నాయకుడు రాజశేఖరరెడ్డిగారు దానిని ఆమోదించడం తద్వారా తమరి కీర్తి ప్రతిష్ఠలు ఇంకా పెరగడానికి అవకాశం ఏర్పడ్డది అని కూడా ఈ సందర్భంగా నేను తెలియ జేస్తున్నాను. ఏది ఏమయినా తమరు స్పీకర్‌గా నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన అవసరం వున్నది. నిష్పక్షపాతంగా వుండే స్పీకర్‌గా పేరు తెచ్చుకోవాలని నేను కోరుకుంటున్నాను. దానికి ఉదాహరణకు ఒక ఓటు తేడాతో వాజ్‌పేయ్ గవర్నమెంట్ వుంటుందా, పోతుందా అనే పరిస్థితులలో లోక్‌సభలో బాలయోగిగారు తీసుకున్న నిర్ణయం, ఆనాడు ఒరిస్సా ముఖ్యమంత్రిగారిని ఓటు వేయడానికి అనుమతించిన తీరు వారి వ్యక్తిత్వానికి నిదర్శనం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారి ఔన్నత్యానికి, వారి గుణగణాలకు నిదర్శనం. ఇవాళ పదవి వున్నంత కాలం దానిని పట్టుకుని వేళ్లాడడం కాదు. ఆ పదవికే వన్నె తెచ్చే పద్ధతిలో వుండాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మొట్టమొదటి నుంచీ ఏ పదవి ఇచ్చినా ఎంతో చక్కగా నిర్వహించి ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం సేవ చేసిన కీర్తి ప్రతిష్ఠలు తమరి కుటుంబానికి, అదే రకంగా తమరికి వున్నాయి. ఇకపోతే ఇంతకుముందు మా నాయకుడు రాజశేఖరరెడ్డిగారు చక్కటి మాట చెప్పారు. ఇవాళ 91 మందిమి కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులము వున్నాము. అదే రకంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు అందరు కలిపితే సుమారు వందకు పైచిలుకు వున్నాము. ఒక నూతన వరవడి, ఒక సత్సాంప్రదాయం ఈ సభలో నెలకొల్పడం, అది కూడా మహిళా స్పీకర్ వున్నప్పుడు ఇది జరిగిందని ఒక చరిత్ర సృష్టించబడితే చాలా మంచిదనే అభిప్రాయంగా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇండిపెండెంట్‌గా వుండగల్గి ఏది న్యాయమో అది చేయగలిగే స్థాయిలో తమరిని చూడగలిగే అదృష్టం వస్తుందేమో అని నేను ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా స్పందించి పోటీ పెట్టకుండా వుండగలిగితే మేము ముందుకు వస్తామని చెప్పారు. మా నాయకుడు, రాజశేఖరరెడ్డిగారు కూడా క్లియర్‌గా చెప్పారు. ఎలాంటి కండిషన్స్ లేకుండా వారు

క్యాండిడేట్‌ను పెట్టము అని చెప్పారు. మాటల మీద విలువ వుండాలి. చట్టానికి విలువ కాదు. చట్టాలు చాలా వున్నాయి. ఎవరు ఫాలో అవుతున్నారు ? ఎవరు ఏ రకంగా చేస్తున్నారు ? ఆ సమస్య కాదు ఇక్కడ. మాటకు విలువ వుండాలి. మనిషి యొక్క వ్యక్తిత్వం తెలియాలి. మాటకు గౌరవం ఇచ్చే పద్ధతిలో వున్నప్పుడే ఆ వ్యక్తి యొక్క విలువ తెలుస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రాజకీయాలలో ఎలా వున్నా ఆయనను ఒక విషయంలో నేను అభినందిస్తున్నాను. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిగారు యిక్కడ దళిత మహిళ స్పీకర్‌గా కావడం, అభినందించదగ్గది. కేంద్రంలో నారాయణ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాగా వున్నారు. ఏది ఏమయినా ఒక వరవడి, చక్కటి సాంప్రదాయం, దళిత వర్గాలలో కూడా అత్యున్నత స్థానాన్ని అలంకించడమే గాక దానిని నిర్వహించిన తీరులో కూడా ఎంతో చక్కగా వుండే పద్ధతిలో ఈనాడు దేశంలో మార్పులు వస్తున్నాయి. ఈ మార్పులు అన్నిటికి కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చరిత్రపుటలు తీస్తే ఏ ఒక్క పార్టీయో, ఎవరో చేసేది కాదు. ఎన్నో రోజులుగా వస్తున్న దానిలో భాగంగా మనం ఎదుగుతూ వస్తున్నాము. వారికి తెలుసు. ఈ శాసన సభలో ఒక దళిత శాసన సభ్యురాలిగా తమరికి అవమానం జరిగిన రోజున గొంతు ఎత్తి మాట్లాడిన ఈ సోదరునిపై తమ దయ వుండాలని ఈ సందర్భంగా నేను చేతులెత్తి తమరికి నమస్కారం చేస్తున్నాను. ఈ తమ్ముడిని ఒక కంట చూడాలి. ఇక్కడ సమస్యల విషయంలో మాట్లాడినప్పుడు అల్లరి చేశారనే పదం క్రింద అవమానపరిచే పద్ధతి మంచిది కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతే కాదు సభలో చర్చకు వచ్చే సమస్యను పక్కదారి పట్టించే పద్ధతికి వస్తే నిలదీయవలసిన బాధ్యత ఒక దళిత శాసన సభ్యుడిగా, ఒక ప్రతిపక్ష సభ్యుడిగా మా ధర్మంగా నేను భావిస్తున్నాను. తప్పు అల్లరి చేసే అవసరం ఎవరికి? ఇక్కడ అల్లరి చేయడానికి మేము ఏమయినా పిల్లలమా? అయిదు సార్లు గెలిచాను. ఇండిపెండెంట్‌గా కూడా గెలిచాను. ఇవాళ అయిదవ సారి సభలోకి వచ్చాను. దళిత, పేద, అట్టడుగు వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు ఈ ప్రభుత్వాన్ని నిలదీయడం అనేది ప్రతిపక్ష సభ్యుడిగా నా ధర్మము. కన్‌స్ట్రక్టివ్‌గా ఏదయితే సహకరించాలని అనుకుంటామో దానికి సహకరిస్తామనే పద్ధతిలో మా నాయకుడు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇకపోతే ప్రతిభా భారతిగారు మంచి పేరు తెచ్చుకోవాలని ఒక దళిత శాసన సభ్యురాలిగా అత్యున్నతమైన స్థాయికి ఎదిగి, ముఖ్యంగా 8 కోట్ల ప్రజానీకంలో రెండు కోట్ల మంది హరిజన, గిరిజనలు వున్న ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో అందరు కూడా తమరిని మెచ్చుకోవడమే కాకుండా ఇలాంటి స్పీకర్ గతంలో లేరు, ఇక ముందు వుండబోరనే పద్ధతిలో తమరు వుండాలని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే తమరి

గురించి ఎవరు ఏమి అనుకున్నా నాకు బాధ కలుగుతుంది. మా కుటుంబాలకు సంబంధించిన ఒక తల్లి ఆ కుర్చీలో కూర్చోవడం జరిగింది అని గర్వించే వాళ్లలో నేను మొదటి వాడిని కాబట్టి తమరు ఇచ్చే అవకాశాన్ని దుర్వినియోగం చేసుకునే వాడిని కాదు. కానీ సమాజం కోసం అంకితమైన భావంతో పని చేయడానికి సభకు వచ్చిన మాలాంటి వాళ్లం నోరు మూసుకుని కూర్చునే పద్ధతి మాత్రం దయచేసి వుండకూడదని నేను మరొకసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నోరు మూసుకొని కూర్చోవడంలో తప్పులేదు కాని మేము నోరు మూసుకొని కూర్చోవడం వలన సమాజానికి అన్యాయం జరుగుతుంది. అలమటిస్తున్న పేద వాళ్లకు అన్యాయం జరుగుతుంది. వాళ్ల సమస్యలు చెప్పడం కోసం ఇక్కడ మాట్లాడటం తప్ప ఏదో ముచ్చట్ల కొరకు మాట్లాడవలసిన అవసరం నాకు లేదు. ఏది ఏమయినా ఈ సభలో తమ ఔన్నత్యాన్ని అందరికి పంచాలని కోరుతున్నాను. ఏ స్పీకర్ అయితే ప్రతిపక్ష సభ్యుల మెప్పుపొందగలరో ఆ స్పీకరే గౌరవింపబడతారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించి, ఆ గౌరవం ద్వారా గవర్నమెంట్‌లో పని
12.40 మ. చేయించగలిగే పద్ధతిలో వుంటేనే నిజంగా స్పీకర్‌గారికి వచ్చే గౌరవం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ మీరు సమర్థ వంతంగా నిర్వహిస్తారనే నమ్మకం నాకు వుంది, మీ గౌరవం యింకా పెరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే కాకుండా, భారతదేశంలో కూడా యిటువంటి చక్కటి సాంప్రదాయం ఏర్పడాలని కోరుకుంటున్నాను. ఓ ఆదర్శ మహిళగా, దళితవర్గాలకు స్ఫూర్తిగా వర్ధిల్లాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీమతి జి. కుతూహలమ్మ :-** అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా, తమరు అధ్యక్షస్థానం అలంకరించిన తరువాత మొదటి రూలింగ్ యిస్తూ సెల్ ఫోన్ మ్రోగినప్పుడు బయట డిపాజిట్ చేయాలని అన్నారు. గౌరవమంత్రిగారు అశోక గజపతిరాజుగారు - అది టీవీనో, టైప్‌రైటర్ నాకు తెలియదు - సభలోకి తెచ్చి తన దగ్గర పెట్టుకున్నారు. సభలో పేపర్ చదవకూడదని అంటారు. వారి దగ్గర అది వుండవచ్చా అధ్యక్షా ? పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ క్రింద అడుగుతున్నాను. అధ్యక్షా, తమరు రూలింగ్ యివ్వాలి.

**మేడం స్పీకర్ :-** అది లాప్ టాప్ కంప్యూటర్. మంత్రులు ఏదైనా సమాచారం కావాలన్నప్పుడు యూజ్ చేస్తారు. ప్లీజ్, రెజ్యూమ్ యువర్ సీట్.

**శ్రీమతి జె. కుతూహలమ్మ :-** ఆ విషయం మాకు తెలియాలి కదా.

**మేడం స్పీకర్ :-** అందుకొరకే క్లారిఫై చేశాను.

**Sri P. Ashok Gajapathi Raju :-** Madam, Speaker, not only the Ministers are using this tool. but other Members are also using it. It is a minor tool. We do not disturb anybody using this tool. We do legislative work on it. It is a tool. How it is used is left to Member. Even the Members are using this lap tap. Unfortunately, she is not a Member of the Tenth Assembly. That is why, she does not know it.

(Interruptions)

**Madam Speaker : -** Please resume your seat.

**శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల):-** అధ్యక్షా, ఈనాడు పదకొండవ శాసనసభకు సభాపతిగా తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా తమను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తమరు, నేను ఏడవ శాసనసభలో ఒకే పర్యాయం శాసనసభ్యులుగా ఎన్నికకావడం జరిగింది. తమరు అప్పటినుండి యిప్పటివరకు అనేక పదవీ బాధ్యతలను నిర్వహించారు. తమరు అతి చిన్న వయసులో ప్రజా జీవితంలోకి ప్రవేశించి గడచిన పదిహేడు సంవత్సరాల కాలంలో మంత్రిణిగా వివిధ రకాల పదవీ బాధ్యతలను నిర్వహించారు. తమరు సమర్ధవంతంగా పనిచేయడం తమ ప్రతిభకు అద్దంపడుతుంది. పదవ శాసనసభ చివరి సంవత్సరంలో తమరు కరీంనగర్ జిల్లా యిన్ చార్జ్ మంత్రిణిగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో భాగం పంచుకున్న విషయం మా జిల్లా వాస్తవ్యులు ఏనాటికి మరచిపోలేరు. తమరు ఈ శాసనసభ బాధ్యతా నిర్వహణలో తప్పకుండా సఫలీకృతులవుతారు అనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దళితులను, మహిళలను అన్ని రాజకీయ పార్టీలు ప్రోత్సహించాలనేది హర్షించదగ్గ విషయం. దీనికి నాంది పలికిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చెప్పక తప్పదు. ఎందుకంటే ఈ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ఒక దళితునికి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించే అవకాశం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. గౌరవనీయులు దామోదరం సంజీవయ్య గారు ఈ

రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వారు దళితులు. అంతే కాకుండా భారత రాజ్యాంగంలోనే అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి పదవికి ఒక దళితుడు ఎంపికయ్యే అవకాశం కల్పించడానికి చొరవ తీసుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చెప్పకతప్పదు.

(ఇంటరప్షన్)

**శ్రీ కడియం శ్రీహరి :-** అదెల్లా ?

**శ్రీ టి. జీవన్‌రెడ్డి :-** అధ్యక్షా, వారు మాట్లాడినప్పుడు మేము కామెంట్స్ చేయలేదు. పార్లమెంట్ వ్యవస్థలో అత్యున్నత సభ పార్లమెంట్. రాజ్యసభలో సభాపతిగా భారత ఉప రాష్ట్రపతి వ్యవహరిస్తే, ఆ సభలో ఉపసభాపతిగా వ్యవహరించే పదవికి ఒక అల్ప సంఖ్యాక వర్గ మహిళ అయిన శ్రీమతి నజ్మాహెప్తుల్లాను ఎన్నుకున్న ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దళితులకు, మహిళలకు ప్రోత్సాహం యిచ్చే అంశానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుంది. అధ్యక్షా, తమకు తెలియనిది కాదు. స్థానిక సంస్థలలో మహిళలకు ప్రత్యేకమైన హక్కులను కల్పించడం కోసం స్వర్గీయ రాజీవగాంధీ ప్రధాన మంత్రిగా వుండగా రాజ్యాంగ సవరణను సూచించడం, తదనుగుణంగా 73, 74 రాజ్యాంగ సవరణ అమల్లోకి రావడం, స్థానిక సంస్థలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడడం, వారు ఆ అవకాశం పొందుతున్న విషయం మనకు తెలిసిందే. గౌరవసభ్యులు ఇంద్రసేనరెడ్డిగారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ కల్పించడానికి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కట్టుబడి వుందని చెప్పారు, అది వాస్తవం. పన్నెండవ లోక్‌సభలో అప్పటి అధికార పార్టీ అయిన భారతీయ జనతాపార్టీ సభలోపల మహిళా రిజర్వేషన్ బిల్ ప్రవేశపెట్టడంలో అటంకాలను ఎదుర్కొంటున్న దశలో మా నాయకురాలు, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలయిన శ్రీమతి సోనియా గాంధీ సూచన మేరకు ప్రతిపక్ష స్థానంలో వున్న కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాన్ని కల్పించిందని చెప్పడానికి ఏమాత్రం సందేహించడంలేదు అధ్యక్షా, మహిళలను, దళితులను ప్రోత్సహించినప్పుడే వారికి తగురీతిలో ప్రాతినిధ్యం కల్పించగలిగినప్పుడే ప్రజాస్వామ్యం సంపూర్ణ రీతిలో పరిరక్షింపబడుతుందనే విశ్వాసం వ్యక్తం చేసే వారిలో నేనొకరినని

భావిస్తున్నాను. శాసనసభ నిర్వహణ విషయానికి వచ్చినప్పుడు కొందరు మిత్రులు ప్రతిపక్షాలను గురించి మనవి చేశారు. ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యునిగా శాసనసభా కార్యక్రమాలకు అటంకం కలిగించాలని గానీ, పోడియంలోకి చొరబడాలనిగాని ఎవరూ కోరుకోరు. హోంశాఖామంత్రి దేవేందర్ గౌడ్‌గారు ఒక విషయం మనవిచేశారు. వారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వుండగా ఒక గౌరవ జిల్లా పరిషత్ సభ్యుడు మైకు విరగగొడితే అదుపు చేయడానికి ప్రయత్నించగా సభ్యుడు శాసన సభలో మైకు విరగగొడితే ఏమీ లేదు గానీ మాకు తప్పు ఏమిటి అని అన్నాడట. మరొకసారి గుర్తు చేసుకుంటే ఆనాడు ప్రతిపక్ష పార్టీ స్థానంలో ఏ పార్టీ వుందో తెలుస్తుంది. ఆనాడు కాంగ్రెస్ అధికార పార్టీ స్థానంలో వుండగా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష పాత్ర నిర్వహించింది. ఆనాడు వారు నిర్వహించిన పాత్ర ఈనాడు కళ్లకు కట్టినట్లు కనబడుతోంది. ఏ రాజకీయ పార్టీ అయినా సభాకార్యక్రమాలకు భంగం కలిగించాలని కోరదు. దీనికి సంబంధించి ప్రభుత్వంపైన కూడా కొంత బాధ్యత వుంది. ఈ శాసనసభకు జవాబుదారీతనం వుంది. ప్రభుత్వం వివిధ ప్రజా సమస్యల పట్ల తగు స్పందన చూపించాలి. ప్రతిపక్షాల శాసనసభ్యులు ప్రజా సమస్యలను లేవనెత్తినప్పుడు ఆ సమస్యలకు సరియగు రీతిలో జవాబు చెప్పినట్లయితే ఏ ప్రతిపక్ష పార్టీల సభ్యులు కూడా పోడియంలోకి రావడం, అభ్యంతరకరంగా ప్రవర్తించే పరిస్థితి వస్తుందని నేను ఆశించడం లేదు. అధ్యక్షా, తమపై ఎక్కువ బాధ్యత వుంది. మా నాయకులు రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ అధ్యక్షుడు రాజకీయ పార్టీలకు అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా సభా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సభలో సభ్యుల హక్కులను తాము సంపూర్ణ స్థాయిలో కాపాడగలరనే అభిప్రాయం వ్యక్తం చేశారు. నా అభిప్రాయం ఏమంటే తమరు కొంచం పక్షపాతంతో వ్యవహరించాలి. ప్రతిపక్ష పార్టీ సభ్యుల పట్ల అనుకూలత వహించాలి. మాకు వుండే ప్రధానవేదిక యిదే. ప్రజా జీవితంలో వుండే సమస్యలను ప్రతిబింబించడానికి ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులకు ప్రధాన వేదిక శాసనసభ. ఈ శాసనసభ ద్వారా మా సమస్యలను, ప్రజా సమస్యలను శాసనసభా దృష్టికి తెచ్చినప్పుడు ప్రజా సమస్యల పరిష్కారంలో తమరు తప్పక మా హక్కులను కాపాడతారనే విశ్వాసం నేను వ్యక్తం చేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాల కాలం తమ పదవీ బాధ్యతల నిర్వహణలో సఫలీకృతులు అవుతారనే విశ్వాసం వ్యక్తం చేస్తూ, మీకు భగవంతుడు అయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

12.50 మ. శ్రీ జి. ముచ్చయ్య చౌదరి :- మేడమ్ స్పీకర్, ఈ 11వ శాసనసభకు అధ్యక్షత వహిస్తున్న తమరికి శుభాభివందనాలు తెలియచేస్తున్నాను. మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన అన్ని పార్టీల వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. "ముదితల్ నేర్వగరాని విద్య కలదే" అనే ఒక సూక్తి ఉంది. అదే విధంగా "పువ్వు పుట్టగానే పరిమళించును" అనే మరో నానుడి ఉంది. వాటిని నిజం చేస్తూ తమరు 1983 లో ఈ శాసనసభకు మొట్టమొదటిసారిగా ఎన్నికైన వెంటనే మంత్రిణి అయ్యారు. మంత్రి అయిన తరువాత 8 శాఖలను అవలీలగా నడుపుకొంటూ వచ్చారు. ఆనాడే మీరు మంచి పేరు ప్రఖ్యాతులు పొందారు. ఈ రోజు ఈ అత్యున్నత స్థానానికి ఎదిగారు. రాబోయే రోజుల్లో ఇంకా మీరు సమున్నత స్థానాలకు వెళ్లగలరనే విశ్వాసం నాకు ఉంది. తమరి యొక్క వాగ్ధాటి గాని, నిర్భీతితో, స్వేచ్ఛగా మీరు వెలిబుచ్చే అభిప్రాయాలు గతంలో ఈ శాసనసభ అనేక సార్లు చూసింది. ఒక మంచి సాంప్రదాయక కుటుంబం నుండి వచ్చిన మీరు ఈ స్థానం నుండి ఈ రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి మీ సారధ్యంలో విశేష కృషి జరగగలదనే భావన నాకు ఉంది. ముఖ్యంగా ఇక్కడ తమరు ఒక విషయం గమనించాలి. ప్రతిపక్షనాయకులు ఒక సదాభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాబోయే రోజుల్లో శాసన సభను ఏ విధంగా ముందుకు తీసుకొని వెళ్లాలో సూచించారు. వారు చెప్పిన విషయాలన్నింటితో నేను ఏకీభవిస్తాను కాని, ఒక దానితో మాత్రం ఏకీభవించలేను. ప్రతిపక్షాలే ప్రజల సమస్యల గురించి మాట్లాడాలని, అధికార పక్షం కేవలం చేతులు ఎత్తడానికే అనే భావన సరైనది కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ చట్టసభ ద్వారా మనం తీసుకొనే నిర్ణయాల్లో కాని, లేదా పాలనాపరమైనటువంటి అవకతవకలు గాని జరిగిన సందర్భాలలో, ప్రతిపక్షంతోబాటు మేము కూడ సమర్థంగా ఈ సభ ద్వారా చర్చించి, తద్వారా అధికార యంత్రాంగం యొక్క పనితీరును మెరుగుపరచవలసిన ఆవశ్యకత, బాధ్యత మాపై కూడ ఉందని తెలియచేస్తున్నాను. అధికార పక్షానికి కూడ సరైన సమయం, అవకాశం కల్పించవలసిన అవసరం ఉందని సూచిస్తున్నాను. ఎందుకంటే విలువైన సభా సమయం ఏ విధంగా వృథా అవుతున్నదో మనం చూస్తునే ఉన్నాం. చిన్న చిన్న విషయాలకు కూడ గంటలు, గంటలు సమయం వృధా అయి, మనం కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నాం. అసలైన సమస్యల దగ్గరకు వచ్చేటప్పటికి సరైన చర్చలు జరగకపోవడం, వాని మీద ప్రభుత్వపరంగా సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం చాల దురదృష్టకరమైన విషయం. కాబట్టి, మీరు నూతన సాంప్రదాయాలతో కాలం యొక్క విలువను గమనిస్తూ, ఈ శాసనసభను ముందుకు తీసుకొనివెళ్లగలరనే విశ్వాసం ఉంది.

ఎందుకంటే, ఈ రోజు మేము అధికార పక్షంలో ఉన్నాం కాబట్టి, ప్రతిపక్షం చెప్పేది మేము వినాలనే మొండిపట్టుదల మంచిది కాదు. ఎందుకంటే ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఏదైన సమస్య వచ్చినప్పుడు వెంటనే రీయాక్ట్ అయి చర్యలు తీసుకోవడానికి ముందుకు వస్తున్న పరిస్థితుల్లో అటువంటి భావన ఉండటం మంచిది కాదు. ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు మంచి పార్లమెంటేరియన్, మంత్రిగా, శాసనసభ్యుడిగా సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉంది. కాబట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి దయచేసి చక్కని వాగ్ధాటితో, చక్కని వాక్పటిమతో సమస్యలు చర్చించుకొని, వాటిని సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి, ఆ విధంగా కృషి చేయవచ్చునని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ 11వ శాసనసభ చక్కటి సాంప్రదాయాలతో ముందుకు పోగలదని ఆశిస్తున్నాను. ఈ రోజున ఇక్కడ యువతరం, నవతరం ఉంది. వారికి చక్కని అవకాశాలు కల్పిస్తూనే, ఈ శాసనసభలో అనేక మంది సీనియర్ శాసన

సభ్యులు ఉన్నారు. కాబట్టి వారి యొక్క మేధా సంపత్తిని, వారి యొక్క అవగాహనను, వారి అనుభవాన్ని కూడ ఉపయోగించుకోండి. వారికి కూడ సరైన అవకాశాలు ఇచ్చి, చర్చల్లో పాల్గొనే అవకాశం కల్పించవలసిందిగా ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సందర్భంగా సోదరిగా మీరు నాకు చేసిన సహాయాన్ని కూడ నేను చెప్పదలచుకున్నాను. ఆనాడు 1983 లో మీరు మంత్రిణి అయిన దగ్గర నుండి 1989 వరకు ప్రభుత్వ పరంగా నా నియోజకవర్గంలో అనేక పథకాలు ప్రారంభించడానికి మీరు ఇచ్చినటువంటి సహాయ సహకారాలను నేను మరచిపోలేను. నా నియోజకవర్గంలో ఎస్.సి. బాయిస్ పాలిటెక్నిక్, బాల మహిళా ప్రాంగణం, '' డైట్ '' ప్రారంభించడానికి మీరు చొరవ చూపించి, నా నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఆ తరువాత 1995 లో కూడ ఎస్.సి. గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శాంక్షన్ ఇచ్చారు. కాబట్టి మీరు ఇచ్చిన సహాయ సహకారాలను మరచిపోలేను. ఇక్కడ మీరు స్వేచ్ఛగా తిరిగి, మాట్లాడే అవకాశం మీకు ఉండదు. కాని ఈ రోజున ఈ ఆంధ్రప్రదేశ్ అక్షరక్రమంలో ఏ విధంగా ముందున ఉందో, అదే విధంగా రాబోయే రోజుల్లో ఈ శాసనసభను భారతదేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి కృషి చేయగలరని ఆశిస్తూ మిమ్మల్ని కన్న తల్లిదండ్రులు ధన్యజీవులు అని తెలుపుతూ, ఈ రోజున మీరు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఏన్నికయినందుకు శుభాభివందనాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ జి. ఆర్. పుష్పరాజ్ (తాడికొండ)** :- 11వ శాసనసభకు స్పీకర్‌గా మీరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. అందుకు సహకరించిన గౌరవ ముఖ్యమంత్రికి, అదే మాదిరిగా ప్రతిపక్ష నాయకులందరికీ నా యొక్క అభినందనలు తెలియచేస్తున్నాను. ఈనాడు ఉన్న పరిస్థితులు అదే మాదిరిగా గతంలోని పరిస్థితులు చూస్తే, మన దేశంలో గాని, మన రాష్ట్రంలో గాని అనేకమైనటువంటి సంఘ సంస్కరణల ఉద్యమాల్లో మహిళా అభ్యున్నతి కోసం పాటుపడిన సంగతి మన అందరికీ తెలుసు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగానే కాకుండా, రాజకీయ రంగంలో కూడ ఎంతో వెనుకబడి, పురుషులతో సమాన అవకాశాలు లేని పరిస్థితుల్లో, మహిళల్లో చైతన్యం తీసుకొని వచ్చి, ఆర్థిక, సామాజిక రంగాల్లోనే కాకుండా, రాజ్యాధికారంలో కూడ వారికి భాగస్వామ్యం కల్పించాలని చెప్పి, ఆనాడు స్వర్గీయ ఎన్. టి. రామారావుగారు తీసుకొన్న చర్యల గురించి మీకందరికీ తెలుసు. అదే నేపథ్యంలో మహిళలకు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్. టి. రామారావుగారికే దక్కుతుంది. ఈ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వాటిని కొనసాగించడంతో బాటు, చట్ట సభల్లో కూడ వారికి ఖచ్చితంగా రిజర్వేషన్ కల్పించాలని చెప్పి గత శాసనసభ తీర్మానం పాస్ చేసి, కేంద్రానికి పంపించిన సంగతి ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

ఒకప్పుడు ఆడపిల్ల పుడితే అది ఏదో దురదృష్టంగాను, విచారించదగిన విషయంగానో భావించేవారు.అయితే ఈనాడు ఈ ప్రభుత్వం ఆడ పిల్లల సంక్షేమానికి ఎన్నో రకాల పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నది. ఆడ పిల్లలకు ఆర్థిక పరిపుష్టత ఇవ్వాలనో ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నటువంటి నేపథ్యంలో, మహిళల్లో ఎంతో చైతన్యం తీసుకొని వచ్చినటువంటి ఈ నేపథ్యంలో 11వ శాసనసభకు తమరు స్పీకరుగా ఎన్నిక కావడం చాల హర్షణీయమని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒక దళిత వర్గానికి చెందిన మహిళను స్పీకర్‌గా చేయడమే కాకుండా, అక్కడ లోక్‌సభలో కూడ ఒక అత్యున్నత పదవిలో దళిత వర్గాలకు చెందిన వ్యక్తిని నియమింపచేయడం, అదే విధంగా రాష్ట్రపతి నియామకంలో తెలుగుదేశం పార్టీ నిర్వర్తించిన కీలక పాత్ర గురించి ఈ దేశం మరచిపోదని చెప్పి ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. నాకు ఎంతో సంతోషంగా ఉంది ఎందుకంటే, తమరితో బాటు నేను కూడ రెండుసార్లు శాసనసభకు ఎన్నికయ్యాను. అదే విధంగా తమరితో బాటు కొంత కాలం మంత్రిగా నేను పనిచేయడం జరిగింది. ఏ పదవిని మీకు ఇచ్చినా, ఆ పదవికే వన్నె తేవడం జరిగింది. మీ యొక్క ప్రతిభాపాటవాలతో ఆ పదవులను నిర్వర్తించడం జరిగింది. అదే విధంగా ఈరోజున మీరు

అలంకరించిన స్పీకర్ పదవికి కూడ వన్నె తెస్తారని, ఉన్నత సాంప్రదాయాలను ఈ శాసనసభలో నెలకొల్పుతారని, సభయొక్క విశ్వసనీయతను పెంచే దానికి మీరు కృషి చేస్తారని, అందుకు మీకు భగవంతుడు ఆయురారోగ్యాంతో బాటు మంచి శక్తి, యుక్తులు ఇవ్వాలని చెప్పి ముగిస్తున్నాను.

జైహింద్.

**శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్)** :- మీ పేరు ఎప్పుడయితే స్పీకర్ పదవికి ప్రతిపాదనకు వచ్చిందో, అప్పుడే ఆనందించిన వారిలో నేను ఒకడిని. చాల పదవులకు చాల మంది ఏకగ్రీవంగా ఎన్నికవుతూ ఉంటారు. యునానిమస్‌గా ఎన్నిక కావడానికి సంబంధించినంతవరకు సంఖ్యాబలం చూస్తే, ప్రతిపక్షం అభ్యర్థిని నిలబెట్టినా, పాలకపక్షం గెలిచే అవకాశాలు చాల క్లియర్‌గా కనపడుతున్నాయి.

1.00 మ. మా నాయకుడు మాత్రం 'ఎట్లాగూ ఓడిపోతాము రే ప్రతిభా భారతికే వదిలేద్దాం' అని వదిలింది కాదు. భవిష్యత్తులో మా సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ డివిజన్సు కోరే అవకాశాలు వస్తాయి. అయినప్పటికీ ప్రతిభాభారతి పేరు రాగానే ఈ హౌసు మొత్తం మీద యాక్సప్టబిలిటీ వచ్చింది. దానికి కారణాలు చాలా ఉన్నాయి.కేవలం మీరు మహిళ అయినందువల్లనే అంటే ఒప్పుకోవడానికి నేను సిద్ధంగా లేను. మీరు మహిళ కావడంతో బాటు దళిత వర్గానికి చెందినవారు. దానితో బాటు మీకు చాలా గొప్ప ఎక్స్‌పీరియన్సు ఉంది. మిమ్మల్ని ప్యానల్ స్పీకరుగా గతంలో మేము చూసే అవకాశం కలిగింది. దానితో బాటు మీకు మధురమైన కంఠం ఉంది. దానిని చాలా తక్కువమంది గుర్తించారు. దానిని కేవలం దండు శివరామరాజు గారు మాత్రమే గుర్తించారు. ప్రస్తావించారు. 1989 లో 9వ శాసనసభలో ఉన్నప్పుడు మనం యిద్దరం ఒక కామన్ ఫ్రెండు యింటికి భోజనానికి వెళ్లాం. అక్కడ చాలా మంది ఉన్నారు. అక్కడ మధురమైన కంఠం వినబడేసరికి నేనడిగేను, ప్రతిభాభారతిగారున్నారా యిక్కడ అని. మీకు జ్ఞాపకం ఉండవచ్చు. ఈరోజు యునానిమస్‌గా రావడానికి యాక్సప్టబిలిటీ కారణం. ఇది ఒక మంచి సంప్రదాయాన్ని సృష్టించడమే కాకుండా మీలో ఉన్న గొప్పతనం వల్ల అన్ని పార్టీల వారు యాక్సెప్టు చేశారు. ఆ విధంగా ఎన్నికైనందుకు నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. అంతే కాకుండా మా నాయకుడు పదే పదే ఒక మాట

చెప్పారు. మేము కనస్ట్రక్టివ్ సహకారం ప్రభుత్వానికి అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని మనసా వాచా చెబుతున్నాం. ఇదేదో ఫార్మలిటీగా చెప్పడం కాదు. పాలకపక్షం వారు మా సహకారాన్ని తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారో లేదో అన్నది వారి వ్యవహారశైలి పైన ఆధారపడి ఉంటుంది. ఈ రోజు యిక్కడ మాట్లాడుతున్నప్పుడు, పేర్లు చెప్పను గానీ, కొంతమంది పాలకపక్ష సభ్యులు కొంచెం ప్రొవొకేటివ్‌గా మాట్లాడినట్లు అనిపించింది. అది మంచి సంప్రదాయం మాత్రం కాదు. ముఖ్యమంత్రిగారు ఒక సంప్రదాయాన్ని ముందు పెట్టినపుడు మా నాయకుడు ఒప్పుకున్నాడు. ఆదే రకంగా మా నాయకుడు ఒక ప్రతిపాదన చేశారు. ఫైనాన్సు, రెవెన్యూ మినిస్టర్లతో మాట్లాడినపుడు మేము చక్కని సహకారం యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. హౌసులో ఎటువంటి గొడవ లేకుండా చక్కగా వ్యవహరించి ఈ 11వ శాసనసభ గౌరవాన్ని పెంచుదామని చెబితే, యిదివరకు లోక్‌సభలో ఉన్నట్లు డెప్యూటీ స్పీకరు పదవి ప్రధాన ప్రతిపక్షానికి యివ్వాలని చెబుతూ, ప్రభుత్వానికి సహకరిస్తూ, అసెంబ్లీలో చక్కని కార్యక్రమాలు చేపడ్తే, రాష్ట్ర అభివృద్ధికి, బలహీన వర్గాల అభివృద్ధికి కార్యక్రమాలు చేపడితే సహకరిస్తామని చెప్పాం. అదే రకంగా ప్రభుత్వం పొరబాట్లు చేస్తే, రాష్ట్రానికి నష్టం కలిగే కార్యక్రమాలు చేపడితే ఆ అంశాలను లేవనెత్తక తప్పదని మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో మీ పేరుకు యాక్సెప్టబిలిటీ వచ్చి, అందరూ మీ పైన విశ్వాసం పెట్టారు. అందువల్ల మీరు మాత్రం దయచేసి రాష్ట్రం యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారనే విశ్వాసం ఉన్నప్పటికీ మనవి చేస్తున్నాను, ప్రతిపక్షం పైన ఒక చల్లని చూపు ఉంచాలని. ఆ అవసరం ఉంది. ఎందుకంటే రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర ప్రజలందరి శ్రేయస్సు ఈ హౌసులో ఇమిడి ఉంది. వారి సమస్యలను హైలైట్ చేయడానికి కేవలం అసెంబ్లీ ద్వారానే అవకాశాలున్నందున దీనిని దృష్టిలో ఉంచుకోవాలని మనవి చేస్తున్నాను. బలహీన వర్గాలకు చెందిన చాలా అంశాలు ఈ ఆగస్టు హౌసులో వస్తాయి. వచ్చినప్పుడు మీరు ప్రభుత్వ పరంగా వచ్చినవే కాకుండా ప్రతిపక్ష సభ్యుల పరంగా వచ్చినవి, ఇండిపెండెంటుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా సమర్థిస్తూ ఈ వర్గాలకు మేలు జరిగేలా చూస్తారనే విశ్వాసం ఉంది. మరోసారి మనవి చేసేది సభలో ముఖ్యమంత్రి గారితో బాటు మా నాయకుడు, యితర అన్ని పార్టీల నాయకులతో ఒక చక్కని సంప్రదాయాన్ని నెలకొల్పి, కేవలం మీ మంచితనం, గొప్పదనం వల్ల ఈ యాక్సెప్టబిలిటీ వచ్చిందని మనవి చేస్తూ, మా నాయకుడు పెట్టిన ప్రపోజల్‌ను యాక్సెప్ట్ చేసి మా సహకారాన్ని తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కనస్ట్రక్టివ్ కోఆపరేషను యిస్తామని, మేము కూడా సిద్ధంగా ఉన్నామని, మేము కూడా

స్పందిస్తున్నప్పుడు ప్రజలలో ఆ విశ్వాసాన్ని కల్పించడానికి డెప్యూటీ స్పీకరు పదవిని ప్రధాన ప్రతిపక్షానికి యిస్తే బాగుంటుందని కోరుతూ తమను హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పి. జగన్మోహనరావు (బొబ్బిలి)** :- అధ్యక్షా, ఈ 11వ శాసనసభలో తొలి మహిళా స్పీకరుగా దళితవర్గాల నుంచి వచ్చిన తమరు ఎన్నిక కాబడినందుకు ముందుగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. గతంలో పార్వతీపురం రెవెన్యూ డివిజను శ్రీకాకుళం జిల్లాలో ఉండేది. ఆ సందర్భంలో మీ తండ్రిగారు, మా తండ్రిగారు శాసనసభలో ఆ రోజుల్లో వుండేవారు. ఆ విధంగా మేము మీ కుటుంబంతో మంచి పరిచయం కలిగి ఉన్నాం. అదే విధంగా మా బావగారు జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తమ తండ్రి గారు వైస్ ఛైర్మన్‌గా పదవి నిర్వహించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి వచ్చిన మహిళగా అపారమైన అనుభవంతో **1983** సం. నుంచి నేటి వరకూ మంచి పేరు తెచ్చుకొని ఈనాడు ఈ శాసనసభలో అత్యున్నత స్థానం మీరు స్వీకరించినందుకు, భవిష్యత్తులో మీ పేరులో ఉన్న ప్రతిభను చూపి మంచి పేరు తెచ్చుకుంటారని మీ ప్రక్క జిల్లా వాస్తవ్యుడుగా భగవంతుడిని ప్రార్థిస్తూ మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అలాగే ఒక సందర్భంలో, అప్పుడు నేను శాసనసభ్యుడినిగాను, క్రియాశీలక రాజకీయాలలోనూ లేను. పేదరికంలో ఉన్నకూరాకుల కులస్థులను వెనుకబడిన వర్గాల జాబితాలో చేర్చాలని కోరుతూ తీసుకువచ్చినపుడు మీరు ఎంతో దయతో, బాధ్యతతో, ఉదారంగా వ్యవహరించి మీ ఆశీస్సులు అందజేస్తే, ఆ కూరాకుల వారిని యిప్పుడు బి.సి.లలో చేర్చడం జరిగింది. వాస్తవం చెప్పాలంటే పేదరికంలో మగ్గుతున్నవారికి ఆనాడు రిజర్వేషను సదుపాయం లేదు. స్వర్గీయ కృష్ణమూర్తినాయుడు గారి నుంచి ఈ ప్రపోజలు వస్తూ వుండేది. అది ఈనాటికి కార్యరూపం దాల్చింది. తమరు సాంఘిక సంక్షేమ మంత్రిగా చాలా సహకారం అందించారు. అందుకు వారి తరపున కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన సభ్యులు చాలా మంది చాలా విషయాలు ప్రస్తావించారు. అందులో ఒక సభ్యుడు అశోకగజపతి రాజుగారు మీ అనుమతితో వయబుల్ డెమోక్రసీ గురించి చాలా చక్కగా సెలవిచ్చారు.

1.10 మ | శౌర్ అండ్ షక్టర్ 3వ ఎడిషన్‌కు మొరార్జీ దేశాయ్‌గారు ఇంట్రడక్షన్ రాశారు. ఇందులో చెప్పబడిన అపోజిషన్ పార్టీ గురించి కొన్ని విషయాలు మనవి చేస్తాను.

"Opposition, which is the very essence of representative Government is now a part of legal apparatus of the governing machinery. Government and opposition, both being important partners in the national progress and integral parts of the democracy, both must respect one another. In parliamentary polity the opposition has to build itself as an alternative Government. It has to be given due honour and respect. Both have to join hands in carrying the country forward. Neither should be weakened."

మా నాయకుడు మీకు ముందుగానే తెలియజేశారు. మేము తప్పకుండా మా పాత్ర నిర్వహిస్తాము. నిర్మాణాత్మకమయిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు తప్పకుండా చేయూత ఇస్తామని ముందుగానే మా నాయకుడు మనవి చేశారు. దానికి సపోర్ట్‌గా ఈ మాట మనవి చేస్తున్నాను. సభ్యుల విషయంలో మీకున్న విస్తృతమయిన అధికారాల విషయంలో Whenever the Speaker calls a member to speak he has the right to address the House and he must be heard. తప్పకుండా మీరు అమలుపరుస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక విషయం మనవి చేస్తున్నాను. It is to be hoped, therefore, the development in the years ahead would be directed towards simplying the legislative processes and bringinig the Parliament and procedures nearer to the people and making them more effective instruments of service to the Janata Janardhan or the Daridranarayans as Gandhiji used to say. ఈ విషయంలో కొంత ఆలోచన చేసి అట్టడుగు వర్గాల వారికి చట్టసభల ద్వారా అందించగలిగిన సేవ వుంటే తప్పకుండా అందిస్తారని, దానికి మీకు భగవంతుడు ఆయురారోగ్యాలు, శక్తి ప్రసాదించాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి)**:- 11వ శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మా సోదరీమణి ఉన్నతస్థానం అధిష్ఠించినందుకు సంతోషపడుతూ ఈ రోజు రాష్ట్రంలో, దేశంలో మహిళల భాగస్వామ్యం కోసం అన్ని ప్రభుత్వాలు, పార్టీలు ముందుకు వస్తున్న తరుణంలో ఒక మహిళ ఆంధ్రరాష్ట్ర శాసన సభాపతిగా ఎన్నిక కావడం హర్షించదగిన విషయం. మనం ఈ శాసనసభను కోట్ల

యూపాయల ప్రజాధనాన్ని వినియోగించి నిర్వహిస్తున్నాము. ప్రజలకు ఉపయోగపడే మంచి శాసనాలు చేసేందుకు మనం అందరం ఇక్కడకు వచ్చాము. ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వహించి ప్రజల ఆశలమేరకు నడుచుకొంటారని ప్రజలు ఎన్నో ఆశలు మనమీద పెట్టుకొన్నారు. దానికనుగుణంగానే 10వ శాసనసభలో ఎథిక్స్ కమిటీ తీసుకొన్న నిర్ణయాలు ఆమోదించాము. వాటిని తు.చ. తప్పకుండా సభ్యులు ఆ విధంగా నడుచుకొనేదాని కోసం మీరు ప్రతిపక్షం, పాలకపక్షం తేడా లేకుండా కఠినంగా, పక్షపాతం లేకుండా వ్యవహరించుతారనే నమ్మకం ఉంది. మీ మీద అన్ని పార్టీలకు పూర్తి విశ్వాసం ఉన్నది. మా సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఈ రోజు మీకు స్పీకర్‌గా ఎన్నికయినందుకు నాకు కొంచెం మరో విధంగా బాధగా వుంది. ఒక 7,8 మంది సభ్యులం బాధపడుతున్నాము. కారణం ఏమిటందే 10వ శాసనసభలో మీరు రాగానే హ్యాండ్‌బ్యాగ్ తెరిస్తే చాక్‌లెట్ ఉండేది. ఒక 7,8 మంది సభ్యులం ఆ చాక్‌లెట్ శాసన సభాపతి చూడకుండా దొంగతనంగా తినేవాళ్లం. ఇప్పుడు ఆ ఛాన్స్ లేకుండా పోయిందని బాధపడుతున్నాను. కనీసం మీ పేషీకి వచ్చినప్పుడయినా ఆ అవకాశం పోగొట్టకుండా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరుతూ, ఈ అయిదు సంవత్సరాలలో సభాపతిగా మంచి పేరు తెచ్చుకొనే దానికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు మనోబలం చేకూర్చాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ పి. బాబుమోహన్ (ఆందోల్)** :- ఈ 11 వ శాసనసభకు ఏకగ్రీవంగా అన్ని పార్టీల నాయకుల ఆమోదంతో మీరు స్పీకరుగా ఎన్నికయినందుకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. జనరల్‌గా మహిళామణులు ఏ వృత్తి చేపట్టినా, ఏ ఉద్యోగం చేసినా ఏ పనిలో అయినా బ్రహ్మాండంగా కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకొంటారు. మీరు ఉన్నత కుటుంబం నుండి, ఉన్నత భావాలతో ఉన్నతమయిన ఎక్స్‌పీరియన్స్ సంతరించుకొని వచ్చినవారు. మీరు ఇచ్చే ప్రతితీర్పు యావత్ మహిళలు, దళితులు ఆనందించేలా ఉండాలనీ, మీకు భగవంతుడు సమయస్ఫూర్తి ఇవ్వాలని కోరుతున్నాను. దళితజాతికి ఇంత ఉన్నతస్థానం, ఆంధ్రరాష్ట్రంలో మీకు, కేంద్రంలో స్పీకర్‌గారికి ఇంత చక్కని ఉన్నతమయిన స్థానం, కల్పించినందుకు దళితజాతి తరపున ప్రియతమ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, మీకు అభినందనలు తెలుపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నమస్కారం.

**శ్రీ పి. రఘునాథరెడ్డి ( నల్లమడ) :-** ఈ 11వ శాసనసభలో అత్యున్నతమయిన స్పీకర్ పదవికి తొలి మహిళగా మీరు ఎన్నిక అయినందుకు మీకు హృదయపూర్వక నమస్సులు తెలియజేస్తున్నాను. ఈ ఏకగ్రీవ ఎన్నిక జరిపి సభ ప్రతిష్టను, గౌరవాన్ని ఇనుమడింప జేసిన ప్రతిపక్ష పార్టీ సభ్యులకు, మా పార్టీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నాను. 11వ శాసనసభ చారిత్రాత్మకమయినది. ప్రజా సంక్షేమమే పరమావధిగా వృత్తే ఊపిరిగా, జీవిత సర్వస్వంగా భావించి రోజుకు 18 గంటలు అపర భగీరథునిగా కృషిచేసి రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, కృషి, పట్టుదల, కర్తవ్య పరాయణత్వం, దీక్షాదక్షతలు, చిత్తశుద్ధితో ఈ స్థానానికి ఎదిగి మహిళలకే ఆదర్శమయిన, మానవతావాదిగా పేరు గడించిన మహిళ స్పీకర్ స్థానంలో వుండడం, రాష్ట్ర రాజకీయాలలో సంచలనం రేపుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలదృష్టిని ఆకర్షిస్తూ రాజకీయాలలో రాటుదేలి రాణిస్తున్న వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ సభలో వుండడం, ఈ ముగ్గురు విశిష్ట వ్యక్తులు సభలో వుండడంతో రాబోయే 5 సంవత్సరాలు ఈ సభ రసకందాయంగా వుంటుందని భావిస్తూ, ఈ సభలో మేము సభ్యులుగా వుండడం చాలా అపూర్వమయిన అవకాశమని భావిస్తున్నాము. పురాణాలలో అన్నట్లు 'భోజ్యేషు మాత, శయనేషు రంభ, క్షమయా ధరిత్రి కరణేషు మంత్రి' అని మహిళను పదే పదే పొగిడారు గాని వారికి తగిన ప్రతిపత్తి ఇవ్వలేదు. ఈ తెలుగుదేశం పార్టీలో నారా చంద్ర బాబునాయుడు గారి నాయకత్వంలో మహిళల ఆత్మగౌరవం, అభిమానం పెరిగేట్లుగా వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం విశేషం. ఒక సామెత ఉంది ' ఆడదై పుట్టే బదులు అడవిలో మానై పుట్టడం మేలు' అని. దీనిని తిరగ రాయవలసి ఉంది. ఈ సభలో 25 మంది మహిళా శాసనసభ్యులు, 5 మంది మంత్రులను చూచిన తరువాత ఈ సామెతను మార్చవలసిన అవసరం ఎంతయినా వుంది. మీరు యావత్

1.20 మ భారతదేశానికి ఆదర్శంగా మంచి గుర్తింపు పొందాలని ఆశిస్తున్నాను. 5 సార్లు శాసన సభ్యురాలిగా ఎన్నిక కావడం గొప్ప విశేషం. ఒకసారి ఎన్నిక అయితేనే రెండవసారి ఓడించే ఈ రోజులలో మిమ్మల్ని వరుసగా ఎన్నుకోవడం గొప్ప విషయం. మీలో మంత్రిని అన్న దర్పం కాని, అహంభావం కాని ఏమీ లేవు. అందరితో కలిసిపోవడమే దీనికి కారణం. మాట కటువుగా కనపడినా, మనసు వెన్న మాదిరిగా వుండడం, అందరికీ అందుబాటులో వుండడం, కలిసి నిర్ణయం తీసుకోవడం అనేవి గొప్ప విషయాలు. అందరికీ తెలియని అంశం ఏమిటంటే ఈ స్పీకరుగారికి గుర్తింపు, జ్ఞాపకశక్తి చాలా అపురూపం. ఈ సభలో ఎంతో అప్యాయతతో, ఆదరణతో, ఉత్సాహంతో వుంటారు కాబట్టి మిమ్మల్ని

ఎంపిక చేసారు. మనసా, వాచా, కర్మణా ప్రజలయొక్క సంక్షేమానికి, సౌభాగ్యానికి, శ్రేయస్సుకు సభా కాలాన్ని ఉపయోగించాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**మేడమ్ స్పీకర్ :-** గౌరవనీయులైన సభా నాయకులైన నారా చంద్రబాబు నాయుడుగారు, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి గారు, గౌరవనీయులైన శాసన సభ్యులారా,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 11వ శాసన సభకు సభాపతిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు, మహిళాభ్యుదయంలో రాష్ట్రాభ్యుదయం సాధించాలనే పవిత్ర భావంతో ఒక మహిళను శాసన సభ స్పీకర్‌గా నియమించి శాసనసభ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించి, రాష్ట్ర చరిత్రలో గౌరవ ప్రతిష్ఠలు సంపాదించిన సభా నాయకులు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి నా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను అంగీకరిస్తూ, ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడిన ప్రతిపక్ష నాయకులు, గౌరవనీయ పెద్దలు వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారితో పాటు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన బి.జె.పి. నాయకులు, గౌరవనీయులైన ఇంద్రసేనారెడ్డి గారికి, అదే విధంగా ఎం.ఐ. ఎం.నాయకులు, గౌరవనీయులైన అసదుద్దీన్ ఒవైసీగారికి, గౌరవ శాసన సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎందరో విజ్ఞులు, అనుభవజ్ఞులు వున్న ఈ శాసన సభ ఇంతటి మహోన్నత కర్తవ్య నిర్వహణా బాధ్యతను నాకు అప్పగించడం, నా పట్ల మీకున్న గౌరవాభిమానాలను, నమ్మకాన్ని ప్రస్ఫుటంగా చాటి చెబుతోంది. సభాపతిగా నా విధుల నిర్వహణలో నియమబద్ధంగా, న్యాయ సమ్మతంగా వ్యవహరిస్తానని, తన, పర, భేదాలను విస్మరించి, అధికార ప్రతిపక్ష సభ్యులను సమ దృష్టితో పరిగణించి, ప్రజాహితమే ధ్యేయంగా, సభా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా మీ అందరి సహాయ సహకారాలతో నిష్పక్షపాతంగా నా బాధ్యతలను నిర్వహిస్తానని నేను మీకు వాగ్దానం చేస్తున్నాను.

సభా నిర్వహణలో మహనీయులుగా కీర్తిగాంచిన శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు గారు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి గారు, పూర్వ సభాపతులు నెలకొల్పిన సత్సంప్రదాయాల బాటలో పయనిస్తూ, సభ్యుల యొక్క హక్కులను పరిరక్షిస్తూ, సభా మర్యాదలను కాపాడుతూ, సభా కార్యక్రమాలు హుందాగా, ఆదర్శనీయంగా జరిగేలా నా శాయశక్తులా నేను కృషి చేస్తాను.

సభాపతులకు గురుతుల్యులైన భారత పార్లమెంట్ పితామహులు, బహుజన మన్ననలు పొందిన భారత లోక్‌సభ ప్రప్రథమ సభాపతి శ్రీ జీ.వి. మావలంకర్ పేర్కొన్నట్లుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సభాపతి స్థానం అత్యంత కీలకమైనదే కాదు, అత్యంత సంక్లిష్టమైనది కూడా. ప్రజాభిమతానికి అనుగుణంగా, ప్రజలకు అవసరమైన శాసనాలను రూపొందించేలా, సభ్యులను కార్యోన్ముఖులను చేసి, సభకు సమాజానికి [illegible] రధిగా వ్యవహరించవలసిన గురుతర బాధ్యత సభాపతిపై వుంటుంది. ఇంత [illegible] మైన విధి నిర్వహణను విజయవంతంగా నిర్వహించడానికి మీ అందరి సహాయ సహకారాలూ ఎంతైనా అవసరం. గత సభాపతి శ్రీ యనమల రామకృష్ణుడు సభా కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం, నైతిక విలువల కమిటీ ఏర్పాటు, సభ్యులకు మార్గదర్శక సూత్రాలు, ప్రవర్తనా నియమావళి వంటి సంస్కరణలను ప్రవేశపెట్టారు. వారికి నేను అభినందనలు తెలియ జేస్తున్నాను. నైతిక విలువల కమిటీ నిర్ణయించిన ధార్మిక సూత్రాలు, నియమాలు, విధులు అందరూ పాటించినపుడు శాసనసభా గౌరవం పెంపొందించగలము. ఈ కృషిలో నా వంతు కర్తవ్యాన్ని నేను నిర్వహిస్తానని హామీ ఇస్తున్నాను.

మీ అందరూ కూడా ఈ బాధ్యతలను పాటించి ఆదర్శ శాసనసభ సభ్యులుగా గౌరవ ప్రతిష్ఠలు సంపాదించగలరని నేను ఆశిస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే గురుతరమైన బాధ్యతను ప్రజలు మనకు సమిష్టిగా అప్పగించారు. జవాబుదారీతనంతో అధికార పక్షం, బాధ్యతాయుత ప్రవర్తనతో ప్రతిపక్షం సంయమనం పాటిస్తూ సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి తోడ్పడినపుడే సంక్షేమ రాజ్యావిష్కరణ సులభ సాధ్యమవుతుంది. ఈ కృషిలో సభాపతిగా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి గౌరవ సభ్యులందరి మధ్య సమన్వయాన్ని సాధించడానికి త్రికరణ శుద్ధిగా పాటు పడతానని నేను హామీ ఇస్తున్నాను. మీరు కూడా సభా గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి సర్వదా కృషి చేస్తారని, శాసన సభ గౌరవ మర్యాదలు కాపాడతారని నేను ఆశిస్తున్నాను.

గౌరవ శాసన సభ్యులందరూ రాజకీయ, రాగద్వేషాలకు అతీతంగా సభ గౌరవ మర్యాదలను పెంపొందించడంలోనూ, సమయ పాలనలోనూ నియమబద్ధ నిర్వహణలోనూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ నాకు చేదోడు వాదోడుగా నిలుస్తారని నేను మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నాను. భారత సభాపతులలో వాచస్పతిగా వాసికెక్కిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఈ విధంగా అన్నారు.

"I will not let down the House, not the prestige of the House or that of any Member. I will stand by all the privileges that are legitimately given to the Members. I will try to maintain the dignity of the House and I hope and trust that I will be able to do so with your co-operations."

Thank you very much.

Jai Hindu.

## అధికార తీర్మానము

**సభాపతి ఏకగ్రీవ ఎన్నికకై భారత రాజ్యాంగము మరియు ప్రజాప్రాతినిధ్య చట్టమునకు సవరణలను చేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ.**

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-** ఇంతకు ముందు గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు నేను ఒక తీర్మానం మూవ్ చేస్తున్నాను. అందరు సభ్యులు దీనిని యునానిమస్ యాక్సెప్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. "This House unanimously resolves to recommend to the Government of India that the Constitution of India and Representation of people's Act, 1951, be amended suitably to prevent political parties or individuals from contesting in the constituencies of the Speakers of Legislative Bodies." ఇది నేను ప్రతిపాదిస్తున్నాను. మనమందరం యునానిమస్‌గా దీనిని పాస్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించి స్పీకర్ యునానిమస్‌గా ఎలక్ట్ అయ్యే పరిస్థితి తేగలిగితే ఇంకా బాగా ఎఫెక్టివ్‌గా పనిచేయడానికి అవకాశం వుంటుంది. ఇందులో వుండే లీగల్ ఇంప్లికేషన్లను

గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు స్టడీ చేస్తారు. ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తారో ఆ విధంగా వారు చేస్తారు.

**Madam Speaker** : Motion Moved. Now, the Question is :

"This House unanimously resolves to recommend to the Government of India that the Constitution of India and the Representation of People's Act, 1951, be amended suitably to prevent political parties or individuals from contesting in the constituencies of the Speakers of the Legislative Bodies".

(PAUSE)

The Resolution was adopted.

**Dr. Y.S. Rajasekhar Reddy** :- Madam, Speaker, while we are one in adopting this resolution.

నేను మిమ్మల్ని అడిగిన విషయాన్ని కూడ కన్సిడర్ చేయమని కోరుచున్నాను.

**Madam Speaker** :- What is that Issue ?

**Dr. Y.S. Rajasekhar Reddy** :- Resigning from the party.

మేడమ్ స్పీకర్ :- రిజల్యూషన్‌ను ముఖ్యమంత్రిగారు మూవ్ చేసారు. మీరు అప్రూవ్ చేసారు. రెజిగ్నేషన్ అనేది that is my personal view.నేను న్యాయమూర్తి పదవినుంచి వచ్చాను కాబట్టి నిష్పక్షపాతంగానే సభా కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తానని, సభ్యులందరికి హామీ ఇస్తున్నాను.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు** :- ప్రతిపక్ష నాయకులు అడిగిన దానికి మీకు ఒక సూచన. మనం ఈ తీర్మానం పంపిస్తున్నాము. తరువాత కాన్స్టిట్యూషనల్ అమెండ్మెంట్ కాని, అదే విధంగా రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 కాని అమెండ్

చేస్తే అప్పుడు నిర్ణయం తీసుకొని దాని ప్రకారం ఈ హౌస్‌లో చెప్పవచ్చు. ఇది కూడా నేను ప్రతిపక్ష నాయకులకు సలహా ఇస్తున్నాను.

## ప్రకటన
## సభావ్యవహారముల సలహాకమిటీ సభ్యుల నియామకము గురించి.

**Madam Speaker :-** Under Rule 209 of the Rules of Procedure and Conduct of Business in theAndhra Pradesh Legislative Assembly, I nominate the following Members to be on the Business Advisory Committee.

1. Speaker, Chairman.
2. Sri N. Chandrababu Naidu, Chief Minister.
3. Sri Y. Ramakrishnudu, Minister for Finance and Legislative Affairs.
4. Dr. Y.S. Rajasekhar Reddy, Leader of the Opposition.
5. Sri N. Indrasena Reddy.

The following Members are nominated as Special Invitees.

1. Sri Asaduddin Owaisi
2. Sri N. Narsimhaiah

The Business Advisory Committee will meet in my Chambers immediately after adjournment of the House today.

Now, the House is adjourned to meet again at 4.00 p.m. today.

(The House then adjourned at 1-32 p.m. to meet again on 4.00 p.m. on the same day.)

****